ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
భద్రాద్రి
కొత్తగూడెం
16
మంగళవారం 22 ఆగస్టు 2017



సింగరేణిలో మోగిన నగారా



- అక్టోబర్ ఐదున ఎన్నికలు
- షెడ్యూల్‌ను ప్రకటించిన డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ శ్యాంసుందర్
- హైదరాబాద్‌లో అధికారులతో సమావేశం
- బొగ్గు గనుల్లో సందడి వాతావరణం

7



సింగరేణి అధికారులు, నేతలతో హైదరాబాద్‌లో డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ శ్యాంసుందర్ చర్చలు

ఎన్నికలకు సై!

- సింగరేణిలో 51 వేలకుపైగా కార్మిక ఓటర్లు
- సంఘాల మధ్య పొత్తులు కుదిరేనా?

11

కంపెనీలకే ధీమా!

- రైతులకు భరోసా ఇవ్వని బీమా
- తీసుకోవడమే తప్ప తిరిగివ్వని సంస్థలు
- ప్రభుత్వ అజమాయిషీ అంతంతమాత్రమే
- కంపెనీలపై అన్నదాతల ఆగ్రహం
- ఇదీ ఇరు జిల్లాల్లో 'ఫసల్ బీమా యోజన' తీరు



అన్నదాత కష్టాలు తీరేది ఎన్నడో?

గత ఏడాది రబీలో జిల్లావ్యాప్తంగా 2,594 మంది రైతులు వివిధ బ్యాంకుల్లో వ్యవసాయ రుణాలు పొందారు. పంటలకు సంబంధించి బీమా ప్రీమియం రూ.54,55,973 చెల్లించారు. వీరిలో కొంత మంది పంట నష్టపోయారు. పరిహారం కోసం కాళ్లు అరిగేలా తిరిగినా బ్యాంకులు పట్టించుకోవడం లేదు. కంపెనీలు కనికరించడం లేదు. ఫలితంగా అన్నదాతలు పరిహారంపై ఆశలు వదిలేసుకున్నారు. ఇదీ ఇరు జిల్లాల్లో కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫసల్‌బీమా యోజన అమలవుతున్న తీరూ తెన్ను.

9

– ఆంధ్రజ్యోతి, కొత్తగూడెం

మత్స్యకారులకు

సర్కారు చేయూత

- జిల్లాకు రూ.29 కోట్లు మంజూరు
- త్వరలో చేప పిల్లల పంపిణీ
- కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు

16



మాట్లాడుతున్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ



16

రోగికి చికిత్స అందజేస్తున్న దృశ్యం

భద్రాద్రి ఏరియా ఆసుపత్రిలో

ఐసీయూ సేవలు ప్రారంభం

కేటీపీఎస్‌లో వరుస మరణాలు!

- అధికంగా ఏడోదశ నిర్మాణంలో..
- కార్మికుల్లో కలకలం.. పనులు చేసేందుకు వెనుకంజ
- కాంట్రాక్టర్ల తీరుపై ఆగ్రహం

11

ఆదివారం మృతిచెందిన రాహుల్



నేడు బ్యాంకు

ఉద్యోగుల సమ్మె

బ్యాంకుల ప్రైవేటీకరణ, మూసివేతకు నిరసనగా..

స్తంభించనున్న సేవలు

11



సేవే లక్ష్యం

8

శిక్షణే మార్గం!

ప్రభుత్వ శాఖల్లో పని చేసే అధికారులకు సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం నడుం బిగించింది. ఈక్రమంలో నేషనల్ ట్రైనింగ్ పాలసీ(జాతీయ శిక్షణ విధానం) కింద మంగళవారం నుంచి పాల్వంచ అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాల వేదికగా మూడు రోజుల పాటు 15 అంశాల్లో 70 ప్రభుత్వ శాఖలకు చెందిన 355 మందికి శిక్షణ ఇస్తోంది.

- వినూత్న విధానానికి కేంద్రం రూపకల్పన
- ఈ-లెర్నింగ్‌పై శిక్షణ ఇచ్చేందుకు యోచన
- జిల్లావ్యాప్తంగా 355 మంది అధికారుల ఎంపిక
- నేటినుంచి మూడురోజుల పాటు నిర్వహణ
- వేదిక పాల్వంచ అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాల


వాణిజ్యపన్నుల శాఖలో హోదా పేర్లు మార్పు

ఖమ్మం గాంధీచౌక్: వాణిజ్య పన్నుల శాఖలో 2005 నుంచి వ్యాట్ చట్టం వచ్చిన తరువాత శాఖ అధికారులకు వివిధ హోదాల్లో పేర్లు ఇచ్చారు. ప్రస్తుతం జీఎస్టీ అమలు నేపథ్యంలో వాణిజ్య పన్నుల శాఖలోని అధికారుల హోదాలో పేర్లను మారుస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఉమ్మడి జిల్లాలోని వాణిజ్య పన్నుల శాఖ అధికారుల హోదాల పేర్లు మారనున్నాయి. మారిన కొత్త పేర్లతో అధికారులను అధికారికంగా పిలవాలని ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి.

వ్యాట్-05 ప్రకారం పాత హోదా పేరు	జీఎస్టీ-17 ప్రకారం మార్చిన హోదా పేరు
అడిషనల్ కమిషనర్ ఆఫ్ కమర్షియల్ ట్యాక్స్ (ఐఏఎస్, ఐఆర్ఎస్ క్యాడర్)	స్పెషల్ కమిషనర్ ఆఫ్ స్టేట్ ట్యాక్స్
అడిషనల్ కమిషనర్ ఆఫ్ కమర్షియల్ ట్యాక్స్	అడిషనల్ కమిషనర్ గ్రేడ్ 1
జాయింట్ కమిషనర్ ఆఫ్ కమర్షియల్ ట్యాక్స్	అడిషనల్ కమిషనర్ ఆఫ్ స్టేట్‌ట్యాక్స్
డిప్యూటీ కమిషనర్ ఆఫ్ కమర్షియల్ ట్యాక్స్	జాయింట్ కమిషనర్ ఆఫ్ స్టేట్ ట్యాక్స్
అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ కమర్షియల్ ట్యాక్స్	డిప్యూటీ కమిషనర్ ఆఫ్ స్టేట్ ట్యాక్స్
కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్	అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ స్టేట్ ట్యాక్స్
డిప్యూటీ కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్	స్టేట్ ట్యాక్స్ ఆఫీసర్
అసిస్టెంట్ కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్	డిప్యూటీ స్టేట్ ట్యాక్స్ ఆఫీసర్

మంచిపని చేయడం ఎప్పటికీ మంచే..

కొత్తగూడెం అర్బన్: ఇతరులకు మనం మంచి చేస్తే మంచి ఫలితాన్ని, చెడు చేస్తే చెడు ఫలితాన్ని పొందుతామన్న సూక్తిని హిందుమతం, ఇస్లాం, క్రైస్తవం, సిక్కుమతం, జైనమతం వంటి అన్ని మతాలు బోధించాయి. దీని మీద మనకి నమ్మకం కానీ, గౌరవం కానీ, భయం కానీ లేకపోవడంతో ఈ దైవ నియమాన్ని అర్థం చేసుకుని మన బాగు కోసం ప్రవర్తించడం మనం పూర్తిగా విస్మరించాం. నేను ఇతరులను బాధించి లబ్ధి పొందితే తిరిగి దానిని నేను ఎక్కువ రేట్లు బాధ అనుభవించి నేను లబ్ధి పొందిన దాని కంటే ఎక్కువ రేట్లు కొల్పోతాను అనే నమ్మకంతో కూడిన భయం స్పష్టమైన ఉదాహరణలతో మనకి అందకపోవడం వల్లే మనషులు అన్యాయాలు చేయడానికి నెరవేరడం లేదు. కారణం లేకుండ కార్యం జరగదు అన్నది కర్మ సిద్ధాంతానికి పునాది కాబట్టి బిల్‌గేట్స్ లేదా వారెన్‌బఫెట్ ఉత్తినే ప్రపంచ కుబేరులు కాలేదు. గత జన్మనలో ఈ ఫలితం వచ్చే పుణ్య కార్యాలు వారు చేసి ఉండబట్టే ఈ జన్మలో వారు కుబేరులయ్యారు. ఏ ప్రకారం వ్యాపారం నడక సాగిస్తే వారు ఆ స్థితికి చేరుకోగలరో ఆ నడకని వారికి స్ఫూర్తింపచేసేది వారి గత జన్మకర్మలే. దీనినే అమెరికన్లు సరైన మనిషి, సరైన ప్రదేశంలో సరైన సమయంలో అని చెబుతారు.



బాల శాస్త్రవేత్తలుగా మార్చేందుకే ప్రేరణ

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో పలు సైన్స్ కార్యక్రమాలు

ఆఖరు తేదీ ఈ నెల 31కి పొడగింపు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సైన్స్ అధికారి ఎస్. చలపతిరాజు



అటల్ టింకరింగ్

\- కొత్తగూడెం సాంస్కృతికం

విద్యార్థుల్లో సృజనాత్మకత, శాస్త్రీయ దృక్పథాన్ని పెంచేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో పలు సైన్స్ కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇవి పాఠశాల స్థాయి విద్యార్థులకు ప్రేరణ కల్పించడానికేనని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సైన్స్ అధికారి ఎస్. చలపతిరాజు తెలిపారు. సైన్స్ కేవలం పాఠశాలకే పరిమితం కారాదని, పర్యావరణ పరిరక్షణ, అడవుల సంరక్షణ, జీవ సమతుల్యత, స్వచ్ఛ భారత్ తదితర కార్యక్రమాల్లో భాగస్వామ్యాలు చేసి వారిని భావి శాస్త్రవేత్తలుగా తీర్చి దిద్దడం కోసం పలు కార్యక్రమాలు గురించి వివరించారు.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సైన్స్ అధికారి ఎస్. చలపతిరాజు

ఆంధ్రజ్యోతి: అటల్ టింకరింగ్ పథకాలపై జిల్లాలో సరైన స్పందన లేదనే సమాచారం..?

సైన్స్ అధికారి: పాఠశాల విద్యా స్థాయిలో విద్యార్థులు పరిశోధన రంగంవైపు అడుగులు వేయడానికి అనువుగా కేంద్ర ప్రభుత్వం అటల్ టింకరింగ్ ప్రయోగశాల పథకాన్ని పరిచయం చేసింది. ఈ పథకం కింద పాఠశాలలో ప్రయోగశాల, దానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు ఉచితంగా సమకూర్చుతారు. దీని కోసం ఒక్కో పాఠశాలకు రూ.10లక్షలు కేటాయిస్తారు. ఈ పథకం కింద దరఖాస్తు చేసుకోవాలంటే ఈ పాఠశాలలో 400 మంది విద్యార్థులతోపాటు 1,500 అడుగుల నిడివి కలిగి ఉండా లి. దీని కోసం దరఖాస్తు చేసుకోవడానికి ఆఖరి తేదీ ఆగస్టు 15నుంచి 31తేదీ వరకు పొడిగించారు. ఇప్పటికైనా పాఠశాలలు దరఖాస్తు చేసుకోవాలని, దీని కంటే ముందు నిబంధనలు చదివి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. జిల్లాలో కొన్ని పాఠశాలలు మాత్రమే దరఖాస్తు చేసుకున్నాయి.

ఆంధ్రజ్యోతి: పాఠశాలల్లో ఎన్‌జీసీ కార్యక్రమాల అమలుతీరు తెన్నులు ఎలా ఉన్నాయి...?

సైన్స్ అధికారి: 2016-17 సంవత్సరానికి నేషనల్ గ్రీన్ కోర్ (ఎన్‌జీసీ) పథకానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 73 పాఠశాలలు ఎంపిక చేశారు. ఒక్కో పాఠశాలకు రూ.2,500లు మంజూరు చేశారు. పాఠశాలలో ఏకో క్లబ్‌లు, గ్రీన్ బ్రిగేడియర్స్ ఏర్పాటు చేశారు. గాలి, నీరు, భూమి, శక్తి, వ్యర్థ పదార్థాల నిర్వహణ వంటి కార్యక్రమాలు నిర్వహించాలి. ఈ క్లబ్‌లు జనవరి నుంచి డిసెంబర్ వరకు వివిధ కార్యక్రమాలు చేపడతారు. ఈ క్లబ్‌ల ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు.



ఆంధ్రజ్యోతి: ఇన్‌స్పైర్ పై విద్యార్థులు, ఉపాధ్యాయుల్లో స్పందన ఎలా ఉంది..?



సైన్స్ అధికారి: విద్యార్థుల్లో దాగి ఉన్న మేథో సంపత్తిని పెంచేందుకు సృజనాత్మకతను, పరిశోధనా శక్తిని ప్రోత్సహించే లక్ష్యంతో నిర్వహించిన ఇన్‌స్పైర్ అవార్డును గడువును సెప్టెంబర్ 15తేదీ వరకు పొడిగించింది. గతంలో ఇన్‌స్పైర్ నుంచి అంతగా స్పందన లేదు. అయితే ప్రస్తుతం ఉపాధ్యాయుల్లో అవగాహన పెరిగింది. నామినేషన్స్ సంఖ్య పెరిగింది. ఇన్‌స్పైర్ వల్ల పరిశోధనా శక్తిని పెంపొందించడానికి వీలు కలుగుతుంది. ఈ ఏడాది మేడిన్ ఇండియా, డిజిటల్ ఇండియా, స్వచ్ఛ భారత్, స్వస్త్ భారత్, ఆరోగ్య పరిరక్షణ, సంప్రదాయ వైద్య విధానం, మిషన్ కాకతీయ, భగీరథ, హరితహారం తదితర వాటిపై విద్యార్థులు ప్రయోగాలు, పరిశోధనలు చేస్తారు. ఎంపికైన ఒక్కో ప్రాజెక్ట్‌కు రూ. ఐదు వేలు మంజూరు చేస్తారు. భావి బాల పరిశోధకులుగా తీర్చి దిద్దడానికి వీలుంటుంది.

ఆంధ్రజ్యోతి : బాలల జాతీయ సైన్స్ కాంగ్రెస్, టీచర్స్ సైన్స్ కాంగ్రెస్ ఎలా ఉన్నాయి...?

సైన్స్ అధికారి: ఇన్‌స్పైర్‌కి ముందు దేశంలో జాతీయ బాలల సైన్స్, కాంగ్రెస్ (ఎన్‌సీఎస్‌సీ) ఉంది. ఇప్పటికీ ఈ పథకానికి మంచి ఆదరణ ఉంది. జిల్లాలోని సైన్స్ ఉపాధ్యాయులకు గత నెలలో శిక్షణ ఇచ్చాం. జిల్లాకు చెందిన పలువురు విద్యార్థులు జాతీయ స్థాయి పోటీలకు వెళ్లారు. అక్కడ ఎన్నో అవార్డులు అందుకున్నారు. ఈ ఏడాది సెప్టెంబర్ చివరి వారంలో జిల్లాలో పోటీలు ఏర్పాటు చేస్తున్నాం. ఆన్‌లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవలసి ఉంటుంది.

ఆంధ్రజ్యోతి: సైన్స్ విభాగం ద్వారా ఇతర కార్యక్రమాలేమైనా నిర్వహిస్తున్నారా..?

సైన్స్ అధికారి: విద్యార్థులకు పర్యావరణంపై అవగాహన కలిగించేందుకు ఇప్పటికే మట్టి వినాయక విగ్రహాలపై శిక్షణ ఇచ్చాం. వీటిపై ఈ నెల 24న పాల్వంచలో విద్యార్థులకు జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహిస్తున్నాం. ప్రకృతి సిద్ధమైన రంగం వాడకం, 21 పత్రాలపై వైద్యపరంగా అవగాహన కలిగించడానికి కరపత్రాల ద్వారా ప్రచారం నిర్వహిస్తున్నాం. పాఠశాల స్థాయి విద్యార్థులకు సైన్స్ డ్రామా పోటీలు సెప్టెంబర్ నెలలో నిర్వహిస్తున్నాం. ఒక్కో పాఠశాల నుంచి 68 మందితో కూడిన బృందానికి అవకాశం ఉంటుంది. విజేతలకు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు తీసుకెళతాం. ప్రభుత్వమే ఈ ఖర్చులను భరిస్తోంది. నవంబర్ నెలలో జిల్లా స్థాయి విద్య, వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహిస్తున్నాం. ప్రతీ పాఠశాల నుంచి తప్పనిసరిగా విద్యార్థులు పాల్గొంటారు. హరితహారంలో భాగంగా ప్రతి పాఠశాలలో గ్రీన్ బ్రిగేడియర్స్ ఏర్పాటు చేశాం. మొక్కల పెంపకం, సంరక్షణలో ఏకో క్లబ్ సభ్యులకు భాగస్వాములను చేశాం.

ఆంధ్రజ్యోతి : విద్యార్థులకు మీరిచ్చే సూచనలు, సలహాలేమిటి...?

సైన్స్ అధికారి: విద్యార్థులకు శాస్త్రీయ, విజ్ఞాన అంశాలపై ఆసక్తి అవగాహన పెంచడానికి పలు కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. ఉపాధ్యాయులు తమ పిల్లలకు సైన్స్ పట్ల ఆసక్తి పెంచే విధంగా బోధన చేయాలి. చిన్నతనం నుంచే పరిశోధన విధానం తెలుసుకోవాలి. శాస్త్రవేత్తలు జీవిత గాథల గురించి తెలుసుకోవాలి. పరిశోధనకు వయో పరిమితి లేదు. దేశ అవసరాల కోసం బాల్యం నుంచే శాస్త్రవేత్తలుగా మారాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థుల్లో పరిశోధన పెంపొందించుకోవడానికి అనేక విధాలుగా నిధులు సమకూర్చుతున్నాయి. వీటిని సద్వినియోగం



డాక్టర్ కావాలనుకున్నా..

వెటర్నరీ డాక్టర్ అయ్యా..

డాక్టర్ అనంత్ హరీష్, పశువైద్యాధికారి,ముదిగొండ





\-ముదిగొండ

దేవుడి తర్వాత ప్రాణం పోసేది వైద్యుడు కనుక స్టెతస్కోప్ పట్టుకోవాలనుకున్నాడు డాక్టర్ అనంత్ హరీష్. చిన్నప్పటి నుంచి వ్యవసాయమన్నా, పశువులన్నా ఆయనకు చాలా ఇష్టం. డాక్టర్ కావాలని ఎంతో శ్రమించారు. లక్ష్య సాధన కొద్దిలో తప్పింది.. అయినా పశువైద్యాధికారిగా రాణిస్తున్నారు. 'ఆంధ్రజ్యోతి' పలుకరింపుతో ఆత్మీయంగా మాట్లాడారు. ఆ ముచ్చట ఆయన మాటల్లోనే..

కుటుంబ నేపథ్యం

మాది వ్యవసాయం కుటుంబం. నేలకొండపల్లి మండలం బోదులబండ గ్రామం. తల్లిదండ్రులు అనంత్‌రామదాసు, జయమ్మ. మా నాన్నగారు వ్యవసాయం చేసి మా తోబుట్టువులు నలుగురిని విద్యావంతుల్ని చేశారు. నా సతీమణి భావన ఎంఏ పొలిటికల్ సైన్స్ చేశారు. ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. అక్క, ఇద్దరు అన్నయ్యలు ఉన్నారు. ఓ అన్నయ్య సాఫ్ట్‌వేర్ జాబ్ చేస్తుండగా మరో అన్నయ్య ఎంఎస్ డాక్టర్‌గా చేస్తున్నారు. అక్క అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు.

చదువు సాగిందిలా..

ఒకటి నుంచి ఐదోతరగతి వరకు బోదులబండ రవి కాన్వెంట్‌లో, ఆరేడు తరగతులు సింగారెడ్డిపాలెం పాఠశాలలో, 8,9తరగతులు బోదులబండ జడ్పీ ఉన్నత పాఠశాల, పదోతరగతి ఖమ్మంలోని అభిలాష విద్యాలయంలో పూర్తి చేశాను. గుంటూరులో విజ్ఞాన్ జూనియర్ కళాశాలలో ఇంటర్ పూర్తిచేశాను. ఎంసెట్ కోసం లాంగ్‌టర్మ్ కోచింగ్‌కువెళ్లా. జీవీఎస్‌సీబీఏహెచ్ కాలేజ్ ఆఫ్ వెటర్నరీ సైన్స్ హైదరాబాద్‌లో పూర్తిచేశాను.

ఉద్యోగనేపథ్యం..

2003 నవంబర్ 15వతేదీన కూనవరంలో పశువైద్యాధికారిగా ఉద్యోగంలో చేరా. 2003నుంచి 2006వరకు కూనవరంలో పనిచేశాను. 2006నుంచి2011లో కూసుమంచి పశు వైద్యాధికారిగా పనిచేశా. 2011 జూన్ నుంచి ముదిగొండ మండల పశువైద్యాధికారిగా ప్రస్తుతం పనిచేస్తున్నారు.

సాధించిన అవార్డులు..

2012లో అప్పటి రాష్ట్రమంత్రి రాంరెడ్డి వెంకటరెడ్డి చేతులమీదుగా జిల్లా ఉత్తమ పశువైద్యాధికారిగా అవార్డు లభించింది.

ప్రజా సమస్యలు పరిష్కరిస్తాం

ఆంధ్రజ్యోతి, కొత్తగూడెం: ప్రజా సమస్యలను పరిష్కరిస్తామని, గ్రీవెన్స్‌డేలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలిస్తామని జాయిం ట్‌కలెక్టర్ ఎం.రాంకిషన్ తెలిపా రు. సోమవారం గ్రీవెన్స్‌డే సందర్భంగా ప్రజ ల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈసం దర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ములకలపల్లి మండలం మాధారానికి చెంది న కురం రాంబాబు సర్వే నెంబరు 120లోని 4. 29 ఎకరాల భూమికి పట్టా ఇప్పించాలని, చుంచుపల్లి మండలం పెనుబల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రశాంతినగర్‌కు చెందిన కే. భాగ్యలక్ష్మి తనకు ఇల్లు మంజూరు చేయాలని, ఇల్లెందు మండలం రాఘబోయిన గూడెం పంచాయతీలోని నారాయణపురానికి చెందిన పూనెం మంగమ్మ తనకు రచ్చబం డలో ఇల్లు మంజూరైందని, ఆన్‌లైన్‌లో పేరు నమోదు చేయాలని కోరారు. కే. రేగుబల్లి ఆశ్రమ పాఠశాలలో దినసరి వేతనంపై పని చేస్తూ అనారోగ్యంతో మృతి చెందడంతో త నకు జీవనభృతి కల్పించాలని దుమ్ముగూడెం మండలం మంగవాయికి చెందిన బొర్రా నాగ రాజు దరఖాస్తు చేశాడు. జూలూరు పాడుకు చెందిన మోదుగు రాధ సర్వే నెం: 190లో గల 1.15 ఎకరాల భూమిలో తప్పు డు పేర్లు నమోదయ్యాయని, మణుగూరు మండలం భగత్‌సింగ్‌నగర్‌కు చెందిన వా గబోయిన రమేష్‌బాబు మీ సేవ మంజూరు చేయాలని, దమ్మపేటకు చెందిన నాగమో హన్‌రావు, రాంబాబు, ఆర్‌వి. రమణారావులు జీవో 59 ప్రకారం ఇళ్ల స్థలాలను క్రమ బద్ధీకరణ చేయాలని, ఇల్లెందులో కాళీమయి బస్తీలో మునిసిపల్ స్థలాన్ని కొందరు ఆక్రమించారని బొండపల్లి అంజలి దరఖాస్తు చేసుకొన్నారు.

గ్రీవెన్స్‌డేలో జాయింట్ కలెక్టర్ రాంకిషన్



ప్రజ ల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న జేసీ

బెండాలపాడు పాఠశాలను పరిశీలించిన డీఈవో

చంద్రుగొండ: బెండాలపాడు గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాల ను సోమవారం డీఈవో హయగ్రీవచారి పరిశీలించారు. పాఠశాలలో శిథిలావస్థలో ఉన్న తరగతి గదులను పరిశీలించి హెచ్ ఎం్‌ను పాఠశాలలో మౌలిక వసతులపై అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో శిథిలమైన తరగతి గదులను, కూలిపోయిన ప్రహ రీలను పరిశీలించారు. తరగతి గదుల మర మ్మతులకు నివేదిక తయారు చేయాలని ఆ యన తెలిపారు. అనంతరం అన్నపురెడ్డి పల్లిలో నూతనంగా నిర్మించనున్న కస్తూర్బా పాఠశాల భవన ప్రదేశాన్ని పరిశీలించారు.

కొనసాగుతున్న 'పోస్టల్' నిరసన

అశ్వాపురం: తమకు కనీస వేతనాలు అమలు చేయాలని కోరుతూ ఈనెల16 నుంచి నిరసనకు దిగిన పోస్టల్ ఉద్యోగుల నిరసన కార్యక్రమం సోమవారం కూడా కొనసాగింది. అశ్వాపురంలో పాటు నెల్లిపాక బంజర పోస్ట ల్ కార్యాలయ ఉద్యోగులు నిరసన లో పాల్గొంటున్నారు. ఆరో వేతన సంఘం సిఫార్సులను అమలుచేయాలని శాఖపరమైన సమస్యలు పరిష్కరిం చాలని కిందిస్థాయి ఉద్యోగులకు కూడా అన్ని అలవెన్సులు ఇవ్వాలని కోరారు.

సినిమాలు

మణుగూరు

- సత్యభాస్కర — జయజానకి నాయక
- సీతారామ — ఫిదా

సామూహిక దీక్షల పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

అశ్వాపురం: పాతపెన్షన్ సాధనలో భాగంగా మండలంలోని అన్ని ఉపాధ్యాయ సంఘాలు, రెవెన్యూ, ఫారెస్టు, పంచాయతీ రాజ్, మెడికల్ ఉద్యోగుల సోమవారం సమావేశమయ్యారు. ఈసందర్భంగా సెప్టెంబరు 1న సామూహిక దీక్షకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. సామూహిక సెలవు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో పీఆర్‌టీయు ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, యూటీఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు రాజీరావు, రాజులు, సత్యనారా యణ, ఏటీఏ అధ్యక్షుడు జె.వెంకటేశ్వర్లు, గ్రామ కార్యదర్శుల నాయకులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో ఎంఆర్ టీకాలు

పినపాక: ప్రాణాంతక వ్యాధుల నుంచి పిల్లలను రక్షించేందుకు మండలంలో ముమ్మరంగా మీజిల్స్ రూబెల్లా వ్యాక్సిన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. పినపాక వైద్యాధికారి సుదీర్ నాయక్, మొబైల్‌టీం అధికారి శ్రీధర్ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని ఏడూళ్లబయ్యారం శ్రీవిద్య స్కూలు, ఎస్టీమేరి స్కూలు పాఠశాలల్లో విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్‌లు వేశారు. ఎనిమిది నెలల నుంచి 15ఏళ్లలోపు వయస్సు కలిగినవారు తప్పక ఎంఆర్ వ్యాక్సిన్ వేయించుకోవాలన్నారను. ఈకార్యక్రమంలో సీహెచ్‌వో ధనలక్ష్మి, హెచ్‌ఈవో వీరస్వామి, హెచ్‌వీ సులోచన, హెచ్ఏ వెంకట్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



టీకాలు వేస్తున్న దృశ్యం

బూర్గంపాడు: మండల కేంద్రమైన బూర్గంపాడులో బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం రూబెల్లా మీజిల్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాలలోని 350 మంది విద్యార్థులకు ఈ వ్యాక్సిన్ వేశారు. ఈ కార్యక్రమంలో డీఎంపీవో సత్యనారాయణ, ఎంపీహెచ్‌డబ్ల్యువో శ్రీనివాసరెడ్డి, జి.రాజేశ్వరమ్మ, ఎ.స్వాతి, ఆశావర్కర్లు, తోకల రత్నకుమారి, ఎం.నాగమణి, ఎస్ఎంసీ చైర్మన్, వబాల మురళీకృష్ణ పాల్గొన్నారు.



విద్యార్థికి టీకా వేస్తున్న వైద్యసిబ్బంది

'సబ్సిడీ యంత్ర పరికరాల పంపిణీలో ప్రభుత్వం విఫలం'

అశ్వాపురం: రైతులకు సబ్సిడీపై యంత్ర పరికరాలు అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విపలమైందని మండల టీడీపీఈ అధ్యక్షుడు సూదిరెడ్డి గోపాలకృష్ణారెడ్డి పేర్కొన్నారు. సోమవారం అశ్వాపురంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గతంలో డబ్బులు చెల్లించిన రైతులకే నేటికి పరికరాలు మంజూరు కాక కార్యాలయాల చుట్టూ ప్రదక్షణలు చేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో తెలుగు యువ యూత్ మండల అధ్యక్షులు తుళ్లూరి ప్రకాష్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గణేష్, గొల్లగూడెం సర్పంచ్ పొడియం అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషిచేస్తాం

బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి



కార్మికులతో మాట్లాడుతున్న ప్రభాకర్‌రెడ్డి

మణుగూరు రూరల్: కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం మణుగూరు విచ్చేసిన ఆయన సింగరేణి కాంట్రాక్టు కార్మికులను కలిసి సమస్యలను అడిగితెలుసుకున్నారు. దేశప్రధాని నరేంద్రమోడి కార్మిక సంక్షేమం కోసం ఎన్నో సంస్కరణలు చేస్తున్నారన్నారు. అందులో భాగంగానే కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెరిగాయన్నారు. మిగిలిన సమస్యలను కూడా కేంద్ర కార్మికశాఖా మంత్రి బండారు దత్తాత్రేయ, సింగరేణి వేతన చైర్మన్ గోవర్ధన్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషిచేస్తామని హామీఇచ్చారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు పున్నం బిక్షపతి, నాయకులు పానకాలరావు, గడ్డం రాము, బ్రహ్మతేజ, మహంత్, ప్రసాద్, ఫణి పాల్గొన్నారు.

'కాంట్రాక్టు కార్మికులకు ఓటు హక్కు కల్పించాలి'

మణుగూరు: సింగరేణిలో జరగనున్న గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో కాంట్రాక్టు కార్మికులకు ఓటుహక్కు కల్పించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బండి రాజేష్ డిమాండ్ చేశారు. సోమవారం జరిగిన కాంట్రాక్టు కార్మికుల సంఘం సమావేశంలో ఆయన మాట్లాడా రు. గత 20సంవత్సరాలుగా పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు నేటికీ సమస్యలతో సతమతమవుతూనే ఉన్నారన్నారు. కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారానికి ఓటు హక్కు దోహ దం చేస్తుందన్నారు. ఉత్పత్తి సాధనలో పత్యక్ష్యంగా, పరోక్షంగా శ్రమిస్తున్న కాంట్రాక్టు కార్మికుల కు ఓటునుపొందే హక్కుందన్నారు. సమావేశంలో నాయకులు రాజు, మాధవరావు, కృష్ణ య్య, గోపి, లవకుమార్, నాగేశ్వరరావు, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

పెరిగిన వేతనాలు అమలు చేయాలని వినతి

మణుగూరు రూరల్: కేంద్ర ప్రభుత్వం ప్రకటించి గెజిట్ ప్రకారం సింగరేణిలో పని చేస్తున్న సెక్యూరిటీ గార్డులకు పెరిగిన వేతనాలను అమలుచేయాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం ఏరియా ఎస్వోటు జీఎంకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు రాజేష్ మాట్లాడుతూ.. 2017 జనవరి 19 నుంచి కేంద్రం పెంచిన వేతనాలను చెల్లించాల్సి ఉందన్నారు. పెరిగిన వేతనాలను వెంటనే అమలుచేయడంతో పాటు జనవరి నుంచి ఏరియర్స్ చెల్లించాలని కోరారు. సింగరేణి యాజమాన్యం అందుకు అవసమైన చర్యలను తీసుకోవాలని కోరారు.

అత్యవసర వైద్యశిబిరాలు ఏర్పాటుచేయాలి: సీపీఎం

మణుగూరు: మండలంలోని సమితిసింగారం, రామంజారం, పగిడేరు గ్రామపంచాయతీల పరిధిలోని గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపట్టి.. అత్యవసర వైద్య శిబిరాలను ఏర్పాటుచేయాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం జరిగిన గ్రీవెన్స్‌డేలో ఎంపీడీవో పురుషోత్తంకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి నైనారపు నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఇటీవల కురిసిన వర్షాలకు గ్రామాల్లో అంతర్గత రహదారులు మకుగునీటిమయంగా మారాయన్నారు. దీంతో దోమలు విపరీతంగా వృద్ధిచెంది.. ప్రజలు విషజ్వరాల భారిన పడి అల్లాడుతున్నారన్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి అవసరమై న గ్రామాల్లో అత్యవసర వైద్య శిబిరాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగమణి, నర్సింహారావు, అప్పారావు, కమలమ్మ, రాజు, ఐలమ్మ, నాగభూషణం, బసవయ్య,, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

విధులను బహిష్కరించిన వీఆర్వోలు



సమ్మెలో పాల్గొన్న వీఆర్‌వోలు

బూర్గంపాడు: బూర్గంపాడులోని తహసీలాద్రు కార్యాలయం ఎదుట గ్రామరెవెన్యూ అధికారులు సోమవారం విధుల బహిష్కరించి సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం మండల కార్యదర్శి శ్రీను మాట్లాడుతూ వీఆర్‌వోలపై జరుగుతున్న భౌతిక దాడులను ఖండించాలన్నారు. మహిళ వీఆర్‌వోల చేత సాయంత్రం 5 గంటల్లోపే పనులు చేయిచుకోవాలన్నారు. మోరంపల్లి బంజర వీఆర్‌వో పష్పావతికి ఇచ్చిన సరెండర్ పత్రాన్ని వెంటనే వెనక్కితీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యకమ్రాన్ని మండలంలోని బూర్గంపాడు, రెడ్డిపాలెం సర్పంచ్‌లు పుట్టి కుమారి, బానోతు సరోజలు మద్దతు తెలిపారు. వీరితో పాటు బూర్గంపాడు మాజీ సర్పంచ్ జక్కం సుబ్రహ్మణ్యం, సారపాక ఉప సర్పంచ్ పేరాల శ్రీనివాసరావులు మద్దతు తెలిపారు.

'చవితి' ఉత్సవాలకు ఏర్పాట్లు ముమ్మరం

- వీధుల్లో సిద్ధమవుతున్న గణేష్ మండపాలు
- ఏర్పాట్లలో కమిటీలు నిమగ్నం



వర్తక సంఘం ఆధ్వర్యంలో మండపం ఏర్పాటు పనులు

మణుగూరు: వినాయక నవరాత్రి ఉత్సవాలకు మణుగూరులో ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. వినాయక చవితి నవరాత్రి వేడుకల ను వైభవంగా నిర్వహించేందుకు ఆయా ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో మండపాల ఏర్పాటు పనులు చురుకుగా సాగుతున్నాయి. మణుగూరులో ప్రధానలో వర్తక సంఘం, బులియన్ మర్చంట్స్ అసోసియేషన్, లారీఓనర్స్ అసోసియేషన్, కోల్‌ట్రాన్స్‌పోర్టు అసోసియేషన్, సుందరయ్యనగర్ అసోసియేషన్లు, పీవీకాలనీ కమిటీల ఆధ్వర్యంలో వినాయక ఉత్సవాలను ప్రతీ ఏడాది ఘనంగా నిర్వహిస్తారు. ఈ ఏడాది కూడా అదే తరహాలో వేడుకల నిర్వాహణకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. అంతే కాకుండా వాడవాడల వినాయక ఉత్సవాల నిర్వాహణకు ఆయా యూత్ కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేసుకుంటున్నారు. దీంతో పట్టణ వీధుల్లో పండుగ వాతావరణం కనిపిస్తోంది.

మండపాలకు అనుమతి తప్పనిసరి

బూర్గంపాడు ఎస్ఐ ఉదయ్‌కిరణ్

బూర్గంపాడు: వినాయక మండపాలకు పోలీసు, విద్యుత్తు శాఖ అనుమతులు తప్పనిసరిగా పొందాలని బూర్గంపాడు ఎస్సై ఉదయ్‌కిరణ్ తెలిపారు. స్థానిక పోలీసు స్టేషన్‌లో సోమవారం మండల పరిధిలోని వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మండపం వద్ద కూడా ఒక సభ్యుడు ఎల్లవేళలా అందుబాటులో ఉండాల న్నారు. రోజుకు రూ.100 చొప్పున నవరాత్రులకు మీ సేవా చలాన ద్వారా చెల్లించి రసీదు పొందాలన్నారు. రాత్రి 10 గంటల వరకు మాత్రమే పం దిళ్ల వద్ద పూజలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని ఆతర్వాత పక్క వారికి ఇబ్బంది కలిగించినట్లయితే సదరు కమిటీపై చర్యలు తప్పవని సూచించారు. నిమజ్జనం రోజున ప్రభుత్వం ఏర్పాటుచేసిన అధికారిక ప్రదేశాలలో మాత్రమే కార్యక్రమం జరిపించాలన్నారు. మండల విద్యుత్తు శాఖ అధికారి నరసింహారావు మాట్లాడుతూ నాణ్య మైన విద్యుత్తు తీగలను యంసీబీలను వాడాలని తెలిపారు. కిలోవాట్‌కు రూ.1406, 1.5కిలోవాట్‌కు రూ.2,085, రెండు కిలోవాట్‌కు రూ.2,745 చెల్లించాలన్నారు. విద్యుత్తుశాఖ అనుమ తులు లేకుండా విద్యుత్తు వినియోగిస్తే కేసులు నమోదుచేసి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కైపు రోశిరెడ్డి, జడ్పీటీసీ విజయగాంధీ, సర్పంచ్‌లు పుట్టి కుమారి, బానోతు సరోజ, పోతిరెడ్డి సత్యవతి పాల్గొన్నారు.

పట్టణ అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి: ఎమ్మెల్యే రాజయ్య

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణాభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా కృషిచేస్తున్నామని ఎమ్మెల్యే సున్నం రాజయ్య అన్నారు. గ్రామపంచాయతీ పరిధిలో నాలుగోవార్డులో రూణాలు లక్షల టీఎఫ్‌సీ నిధులతో సీసీ రోడ్డుకు ఆయన శంకుస్థాపన చేశారు. పట్టణంలో అన్ని కాలనీల్లో మౌలిక అవసరాలు తీర్చడానికి నిధులు వెచ్చిస్తున్నట్లు చెప్పారు.

రామయ్యకు ఘనంగా నిత్య కల్యాణం



నిత్య కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

భద్రాచలం: స్వామి వారికి నిత్యకల్యాణ మండపంలో నిత్యకల్యాణం సంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. అంతకు ముందు స్వామి వారిని నిత్యకల్యాణ మండప వేదిక వద్దకు తీసుకురాగా సహస్రనామార్చన తొలుత నిర్వహించారు. అనంతరం నిత్యకల్యాణ ప్రక్రియలో భాగంగా విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, కంకణధారణ, యజ్ఞోప వీత ధారణ, యోక్త్రబంధనం, కన్యాదానం, తదితర పూజాకార్యక్రమాలు నిర్వహించారు.

పాఠశాల కోసం స్థల సేకరణ

బూర్గంపాడు: బూర్గంపాడు మండల పరిధిలోని కృష్ణసాగర్ గ్రామంలో మైనార్టీ పాఠశాల నిర్మాణం కోసం సోమవారం ఆర్డీవో శివనారాయణరెడ్డి స్థలాన్ని పరిశీలించారు. ప్రభుత్వ భూమికి చెందిన మూడు ఎకరాల స్థలాన్ని కేటాయించినట్లు తహసీల్దారు కేవీ శ్రీనివాసరావు తెలిపారు. ఆయన వెంట ఎంఆర్ఐ రాంబాబు, సర్వేయరు రాజేశ్వరి, వీఆర్‌వో ప్రసాద్ పాల్గొన్నారు. అనంతరం కృష్ణసాగర్‌లో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న సీతారామ ప్రాజెక్టు కాలువ నిర్మాణంకోసం కోల్పోయిన స్థలాన్ని తహసీల్దారు పరిశీలించారు.

కస్తూర్బా భవనాన్ని పరిశీలించిన డీఈవో

కరకగూడెం: కరకగూడెంలోని కస్తూర్బా భవనాన్ని సోమవారం డీఈవో హయగ్రీవాచారి పరిశీలించారు. 28వ తేదీవరకు కస్తూర్బా తరగతులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ఎంత మంది విద్యార్థులను చేర్పించారని ఎంఈవో వీరస్వామిని అడిగి తెలుసుకున్నారు.

ముగ్గురు ఫొటోగ్రాఫర్లకు రుణాల అందజేత

భద్రాచలంటౌన్: భద్రాచలం మండల ఫొటో, వీడియోగ్రాఫర్ల వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫొటోగ్రాఫర్స్‌డే రోజున డ్రాలో గెలుపొందిన ముగ్గురు సభ్యులకు రూ.10వేల చొప్పున రుణాలను పంపిణీ చేశారు. సీపీఎం నాయకుడు జి.శివశంకర్ రావు, జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎస్కే షరీఫ్, అధ్యక్షుడు ఎం.రామ కృష్ణ, ప్రధాన కార్యదర్శి ఎస్.వెంకటపతిరాజు, మండల అధ్యక్షుడు ఎస్కేజానీ, మోహన్ పాల్గొన్నారు.

సినిమాలు

భద్రాచలం

- ఉదయభాస్కర్ ఫిదా
- విజయభాస్కర్ మాయామాల్
- గోపాలకృష్ణ గౌతమ్ నంద
- శివం (సారపాక) ఫిదా

నిరుద్యోగులకు ట్రైకార్ యూనిట్లు

ఐటీడీఏ ఏపీవో జనరల్ భీమ్‌రావు

భద్రాచలం: 2017-18 సంవత్సరానికి గాను భద్రాచలం ఐటీడీఏ పరిధిలో ట్రైకార్ పథకానికి సంబంధించిన యూనిట్లు మంజూరీ కోసం గిరిజన నిరుద్యోగ యువత దరఖాస్తు చేసుకోవాలని ఐటీడీఏ ఏపీవో జనరల్ కె.భీమ్‌రావు తెలిపారు. సోమవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన ప్రజావాణి గిరిజన దర్బారులో డీడీ సీహెచ్ రామ్మూర్తి, ఎస్‌డీసీ బి.వెంకటేశ్వర్లతో కలిసి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2017-18 సంవత్సరానికి గాను ట్రైకార్ పథకానికి సంబంధించి యూనిట్ల మంజూరు కోసం దరఖాస్తు చేసుకొన్న గిరిజన అభ్యర్థులు ఆన్‌లైన్‌లో మీసేవా సెంట ర్, ఇంటర్నెట్ ద్వారా సెప్టెంబర్ 15వ తేదీలోగా దరఖాస్తులు అంద జేయాలని అన్నారు. పూర్తివివరాల కోసం మండలంలోని ఎంపీడీవో, మునిసిపల్ కమిషనర్‌ను సంప్రదించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఆర్సీవో బురాన్, ఏడీ అగ్రికల్చర్ సుజాత, ఏపీవో పవర్ అనురాధ, ఏపీడీ ఐకేపీ జయశ్రీ, ఏటీవో రమణయ్య, సీఎంవో బావ్‌సింగ్, ఇంజనీ నాగభూషణం, ఏపీఎం జాబ్స్ వెంకయ్య పాల్గొన్నారు.



రుణాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

'వారసత్వ పట్టాలు తప్పనిసరి'



వినతిపత్రాలు స్వీకరిస్తున్న దృశ్యం

కరకగూడెం: వారసత్వ భూమి పట్టాలు తప్పనిసరిగా చేయించుకోవాలని కరకగూడెం తహసీల్దారు ఖాదర్‌బాబా తెలిపారు. సోమవారం గ్రీవెన్స్‌డే సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో ఉన్న పట్టేదారులు తమ పట్టాలను వారసత్వ పట్టాలుగా మార్చుకోవాలని తెలిపారు. గ్రీవెన్స్‌డేకు హాజరుకాని ఆ శాఖ అధికారలుపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమయంపాలన పాటించని అధికారులపై కఠినచర్యలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రామారావు, వీఆర్‌వోలు శ్రీను, పాల్గొన్నారు.

హరితహారంలో మొక్కలు నాటిన సీఐ



మొక్క నాటుతున్న సీఐ శ్రీనివాసులు

భద్రాచలం: హరితహారం కార్యక్రమంలో భాగంగా సోమవారం గ్రీన్ భద్రాద్రి ఆధ్వర్యంలో పట్టణ సీఐ శ్రీనివాసులు మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటే బాధ్యతను ప్రతి ఒక్కరు తీసుకోవాలని కోరారు. మొక్కలు నాటడంతోనే సరిపెట్టకుండా వాటిని సంరక్షించే బాధ్యతను చేపట్టాలని దీని ద్వారా పర్యావరణ కాలుష్యం నుంచి విముక్తి లభిస్తుందని పేర్కొన్నారు. అలాగే సకాలంలో వర్షాలు కురిసేందుకు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు.

'గిరిజన హక్కుల సాధనకు పోరాటాలు'



సమావేశంలో మాట్లాడుతున్న వీరస్వామి

భద్రాచలంటౌన్: ఏన్నోఏళ్లుగా గిరిజనులు ప్రభుత్వాల పాలకుల విధానాల కారణంగా ఆర్థికంగా విద్య, ఉపాధిరంగాల్లో వెనుక బడి ఉన్నారని తెలంగాణ గిరిజన సమాఖ్య డివిజన్ నాయకులు కణితి వీరస్వామి అన్నారు. సోమవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో టీజీఎస్ పట్టణ సమావేశంలో ఆయన మాట్లాడారు. అభివృద్ధికి పోరాటాలే శరణ్యమని సూచించారు. భద్రాచలం కేంద్రంగా బీడీ పరిశ్రమ ఏర్పాటుచేసి గిరిజన నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. అనంతరం గిరిజన సమాఖ్య టీజీఎస్ పట్టణ నూతన కమిటీని ఎన్నుకున్నారు.

సరోజ వృద్ధాశ్రమంలో అన్నదానం

భద్రాచలంటౌన్: భద్రాచలంలోని సరోజిని వృద్ధాశ్రమంలో సోమవారం మోడెం కృష్ణ జ్ఞాపకార్థం అన్నదానం నిర్వహించారు. తదుపరి పట్టణంలోని వీధుల్లో బిక్షాక్షటన చేసుకునే వృద్ధులకు పలుప్రాంతాల్లో అన్నం ప్యాకెట్లను పంచారు. ఈ కార్యక్రమంలో దేసు సుబ్బారావు, పి.చిన్నారావు, బాలాజీ, హేమంత్, సాయి, బి.పవన్ పాల్గొన్నారు.

'సెప్టెంబరు ఒకటిన విద్రోహదినం పాటించాలి'

దుమ్ముగూడెం: సెప్టెంబరు ఒకటో తేదీన పింఛను విద్రోహదినంగా పాటించాలని మండల ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. మండలంలోని కేరేగుబల్లి ఉన్నతపాఠశాలలో సోమవారం గోడపత్రికలను ఆవిష్కరించారు. కాంట్రిబ్యూటరీ పింఛను విధానాన్ని రద్దుచేసి పాతవిధానం అమలుకోసం నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలపాలని కోరారు. కార్యక్రమంలో వివిద సంఘాల నాయకులు జపాన్‌రావు, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, బిరాజు, రవి, సీత, శ్రీను, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి దాతల సాయం

అశ్వాపురం: అశ్వాపురం శివారు చవిటిగూడెం ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి సోమవారం పలువురు దాతలు తమవంతు చేయూతనందించారు. వ్యాపారులు, స్థానికులు పాఠశాల మరమ్మతులు ఆర్థిక సహాయం అందజేశారు. శివకామేశ్వరి గ్రూపు, అశ్విత ఫౌండేషన్, ప్లాంట్ ఉద్యోగి నాగభూషణం, మద్యం వ్యాపారులు సాయం అందించారు. సర్పంచ్ బానోతు శారద, కార్యదర్శి సమ్మయ్య స్థానికులు సైతం విరాళాలు అందజేశారు. ప్లాంటు ఉద్యోగి చక్రధర్ పాఠశాలకు నాలుగు సీలింగ్ ఫ్యాన్లను విరా ళంగా ఇచ్చారు. హెచ్‌ఎం జె.వెంకటేశ్వర్లు, ఎస్ఎంసీ చైర్మన్ గోపాలరావు పాల్గొన్నారు.

దుమ్ముగూడెం: మండలంలోని కేరేగుబల్లి గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో కొత్తగా ప్రవేశం పొందిన 170 మంది విద్యార్థులకు ఎంపీపీ తెల్లం సీతమ్మ భోజనప్లేట్లు, గ్లాసులను పంపిణీ చేశారు. ప్రభుత్వసదుపాయం వినియోగించుకొని అభివృద్ధి చెందాలని కోరారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సీహెచ్‌చంద్రకళ, ఉపాధ్యాయినులు, సిబ్బంది పాల్గొన్నారు.



ప్లేట్లు, గ్లాసులు అందజేస్తున్న ఎంపీపీ

విశ్వ బ్రాహ్మణ సంఘం నూతన కమిటీ ఎన్నిక

కరకగూడెం: మండలకేంద్రంలోని రాళ్లవాగు పెద్దమ్మ తల్లి ప్రాంగణంలో సోమవారం విశ్వబ్రాహ్మణ సంఘం సమావేశం జరిగింది. ఈసమా వేశంలో ముఖ్య అతిథిగా బొల్లోజు అయోధ్యచారి, జిల్లా కన్వీనరు కాపర్తి వెంకటాచారి, రాష్ట్ర కమిటీ పరిశీలకుడు నామోజు గోవిందాచారి హాజరయ్యారు. సమవేశం అనంతరం కరకగూడెం విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కమిటీని నియమించారు. మండల అధ్యక్షుడు ఉల్లి నరసింహాచారి, ఉపాధ్యక్షులు దెంచనాల రాజేంద్రప్రసాద్, ప్రధాన కార్యదర్శి నండూరి నర్సింహాచారి, కోశాధికారి బొల్లోపల్లి వీరభద్రా చారి, సహాయ కార్యదర్శి మహేశ్వరం, ప్రభాకారాచిరరి సమన్వయకర్త సజ్జనపు మధుబాబు, కార్యవర్గ సభ్యులు రామడుగు నగేష్, వెలిశాల రవి, నందిగామ ప్రసాద్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోకన్వీనరు జుజ్జరి ప్రభాకారాచారి, సొడగ పద్మ, కేవీ సత్యనారాయణ పాల్గొన్నారు.



నూతన కమిటీకి ధ్రువపత్రం అందజేస్తున్న దృశ్యం

54 జీవో రద్దు కోరుతూ దీక్షలు ప్రారంభం

భద్రాచలంటౌన్: ఆదివాసీల స్వయం పాలనను హరించే రాజ్యాంగ విరుద్ధంగా జీవో నెం.54ను రద్దుచేయాలని కోరుతూ సోమవారం భద్రాచలం ఐటీడీఏ ఎదుట జీవీఎస్పీ దీక్షలను జీఎస్పీ రాష్ట్ర కన్వీనరు సోందె వీరయ్య ప్రారంభించారు. పెసా 1996ను ఆదివాసీగూడేల్లో అమలయ్యే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

'స్వచ్ఛ' బిల్లు కోసం వృద్ధురాలి పాట్లు

దుమ్ముగూడెం: మండలంలోని సీతారాంపురానికి చెందిన శఠగోపం పాపాయమ్మ అనే వృద్ధురాలు స్వచ్ఛభారత్ కింద నిర్మించుకున్న మరుగుదొడ్డి బిల్లుల కోసం అవస్థలు పడుతోంది. బిల్లుకోసం ఎంపీడీవో కార్యాలయం ఎదుట సోమవారం పడిగాపులు పడింది. రెండేళ్ల క్రితం మరుగుదొడ్డి నిర్మించగా, ఆరునెలల క్రితం కేవలం రూ.6వేల బిల్లు చెల్లించారు. మరుగుదొడ్లు నిర్మించాలని జోరుగా ప్రచారం చేస్తున్నప్రభుత్వం.... బిల్లుల కోసం కాళ్లరిగేలా తిరుగుతున్న ఇటువంటి వారిని చూసి, ఇకనైనా చెల్లింపులు వేగిరం చేయాలని కోరుతున్నారు.



వృద్ధురాలు పాపాయమ్మ

కొమ్మనాపల్లి హెచ్‌ఎం సస్పెన్షన్

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

దుమ్ముగూడెం: మండలంలోని కొమ్మనాపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డిబస్సీలాల్‌పై సస్పెన్షన్ వేటు వేస్తూ జిల్లా విద్యాశాఖా. దికారి ఎన్‌సీహెచ్ హయగ్రీవాచార్యులు సోమవారం ఉత్తర్వులు జారీచేశారు. ఈనెల 15న పాఠశాలలో స్వాతంత్ర్య వేడుకలు జరపకుండా హెచ్‌ఎం గైర్హాజరైన విషయాన్ని ఆంధ్రజ్యోతి ఈనెల 16న వెలుగు లోకి తీసుకొచ్చింది. స్పందించిన మండల విద్యాశాఖాధికారి సున్నం సమ్మయ్య గ్రామస్థుల నుంచి రాతపూర్వక వాంగ్మూలాన్ని సేకరించి డీఈవోకు నివేదికసమర్పించారు. దీని ఆధారంగా సర్వీసు నుంచి సస్పెండ్ చేశారు. కొమ్మనాపల్లి ఏకోపాధ్యాయ పాఠశాల కావడంతో కొనబోయినగుంపు పాఠశాల నుంచి ఉపాధ్యాయుడిని నియమించే అవకాశముందని ఎంఈవో సమ్మయ్య తెలిపారు.

పండుగలను శాంతియుతంగా నిర్వహించాలి

● వీడియోకాన్ఫరెన్స్‌లో డీజీపీ

ఖమ్మం క్రైం: వినాయక చవితి, బక్రీద్ పండుగల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా ముందు జాగ్రత్తలు చేపట్టాలని రాష్ట్ర డీజీపీ అనురాగ్ శర్మ జిల్లా పోలీస్ అధికారులను ఆదేశించారు.. సోమవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. వినాయ చవితి, బక్రీద్ పండుగలు ఈ ఏడాది ఒకేసారి నిర్వహించనుండటంతో బందోబస్తు కట్టుదిట్టం చేయాలన్నారు. పండుగలను శాంతియుతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు పరస్పర మతాలను గౌరవించుకుంటూ పండుగలు జరిపేలా ప్రోత్సహించాలన్నారు. ఇందుకోసం ఉత్సవ కమిటీలతో ముందుగానే సమావేశాలు నిర్వహించాలన్నారు. ఈసందర్భంగా ఖమ్మం జిల్లాపోలీస్ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్ జిల్లాలో చేపట్టిన ఉత్సవ ఏర్పాట్లను డీజీపీకి తెలియ జేశారు.


వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఖమ్మం పోలీస్ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్


బత్తిని పల్లి రహదారి ఇదే


బాలింత మహిళను వాగు దాటిస్తున్న దృశ్యం(ఫైల్)


ఇబ్బందులు పడుతూ వెళ్తున్న 108వాహనం

అడవిలో అమ్మ వేదన

ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు ● రహదారులు లేక ఇక్కట్లు
గమ్యానికి చేరుకోలేకపోతున్న 108 ● గర్భిణుల నరకయాతన

చర్ల: మాతృత్వం అనేది స్ర్తీకి గొప్ప వరం. కానీ ఏజెన్సీ మహిళలకు అది శాపం. కాన్పు సమయం సమీపించిపినప్పుడు అత్యవసర వైద్యం అందక పోవడమే ఇందుకు కారణం. మండలంలోని గిరిజన గ్రామాల్లో సరైన ర హదారులు లేకపోవడం, వంతెనలు లేక రో డ్లు నీట మునగడం, 108 సేవలు ఉన్నా వి విధ కారణాలతో గమ్యానికి చేరుకోక పోవ డం ఇందుకు కారణాలుగా నిలస్తున్నాయి.

10 రోజుల వ్యవధిలో రెండు ఘటనలు

చర్ల మండలంలో గర్భిణులు పడరాని పాట్లు పడుతున్నారు. ఇటువంటి ఘటనలు పది రోజుల వ్యవధిలో రెండు జరిగాయి. ఎర్రంపాడుకు చెందిన బిందు అనే మహిళ అటవీ మా ర్గంలోనే ప్రసవించింది. ఈ ఘటనలో కూడా రహదారి అమెకు ప్రధాన అడ్డంకిగా మారింది. 108 వాహనం కూడా గ్రామం చేరుకోలేక ఎ యింది. దీంతో జెడ్డీపై తీసుకొస్తుండగా ఆమె కు ప్రసవం జరిగింది. ఈ ఘటన మరువక ముందే తాజాగా ఆదివారం కుర్నపల్లి గ్రామానికి చెందిన రమ్య అనే గిరిజన మహిళ ఆటో లో ప్రసవించింది. ఆపై వైద్యశాలకు తరలిస్తుండగా వంతెన లేని కారణంగా వాగు అడ్డు తగిలింది. ఈ ఘటన లు చర్ల మండలంలో నిత్యకృత్యంగా మారుతున్నాయి. ఇవన్నీ వెలుగులోకి వచ్చినవే. రానికి కోకొల్లలు.

వాగులు అడ్డంకి: అత్యవసర వైద్యానికి అధ్వానంగా ఉన్న రోడ్లు, చిన్న పాటి వర్షానికే కల్వర్టులను ముంచేస్తున్న వాగులు అడ్డ తుగులుతున్నాయి. వైద్యానికి వెళ్లలేక గర్భిణులు, జ్వరపీడితులు, ఇతర వ్యాధుల వారు నరక యాతన అనుభవిస్తున్నారు. మండలంలోని కుర్నపల్లి, ఎర్రంపాడు, కొర్కట్‌పాడు, బత్తిని పల్లి, బక్కచింతల పాడు, కొండెవాయ, కందిపాడులో ఇలాంటి పరిస్థితులు నిత్యకృత్యంగా ఉన్నాయి. అధ్వానంగా ఉన్న రోడ్లు, వాగులు కా రణంగా చర్ల మండలంలోని గిరిజన గ్రామాల్లో చాలామంది ప్రాణాలు కోల్పోయిన సంఘటనలున్నాయి.

వాగులపై వంతెనలు, నూతన ర హదారులు నిర్మిస్తే ఉపయుక్తంగా ఉంటుం దని గిరిజనులు అభిప్రాయపడుతున్నారు.

అధిక దిగుబడి పేరుతో మోసం

● పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితులు
●పెద్దమనుషుల సమక్షంలో రాజీ

అశ్వారావుపేట: నకిలీ మొక్కజొన్న విత్తనాలు సాగు చేసిన ఇద్దరు రైతులు మోసపోయారు. ఎకరానికి ఆరుటన్నులు దిగుబడి వస్తుందని సాగుచేస్తే టన్ను మాత్రమే దిగుబడిరావడంతో నష్టపోయామంటూ పట్టణానికి చెందిన కోనూరి నాగరా జు, అప్పలరాజు అనే రైతులు సోమవారం పోలీసులను ఆశ్రయించారు. విత్తనాలు సరఫరా చేసిన కంపెనీ ప్రతినిధులు ఎకరానికి ఆరు టన్నులు దిగుబడి వస్తుందని, టన్ను ఒక్కంటికి రూ.16 వేలు చొప్పున ధర ఇస్తామని, పండకపోతే రూ.50 వేలు చెల్లిస్తామని పేర్కొన్నారని వివరించారు. డిసెంబర్‌లో 11 ఎకరాలలో మొక్కజొన్న సాగు చేసినట్టు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఏపీలోని టీ నర్సాపురం మండలం, బొర్రంపాలేనికి చెందిన తోట గంగాధరరావు తమ వద్దకు వచ్చి పై ధరలకు సీడ్‌ను తిరిగి తామే తీసుకుంటామని విత్తనాలతో పాటు ఎకరానికి రూ.10వేలు పెట్టుబడి ఖర్చు ఇచ్చినట్టు ఫిర్యాదులో పేర్కొన్నారు.


రైతులతో మంతనాలు జరుపుతున్న వ్యాపారులు

కటకటాల్లోకి ఏటీఎం కేటుగాడు

ఖమ్మం క్రైం: ఏటీఎంల వద్ద నిరక్షరాస్యులను మోసం చేస్తున్న కేటుగాడిని త్రీటౌన్ పోలీసులు సోమవారం కటకటాల వెనక్కు పంపారు. తిరుమలాయపాలెం మండలం తిమ్మక్కపేటకు చెందిన ప్రవీణ్ ఖమ్మంలో పాలిటెక్నిక్ చివరి సంవత్సరం చదువుతున్నా డు. జల్సాలకు అలవాటు పడిన ఇతను కొంత కాలంగా ఏటీఎంలవద్ద మోసాలకు పాల్పడుతున్నాడు. ఏటీఎంల నుండి డబ్బు డ్రా చేసుకోలేని అసహాయులను బుట్టలో వేసుకొని వారి ఖాతాలనుండి డబ్బు కాజేస్తున్నాడు. బాధితుల ఫిర్యాదు మేరకు మాయగాడిని త్రీటౌన్ పోలీసులు సోమవారం అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించారు. ఇతను ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచ్ తదితర చోట్ల ఏ టీఎంల వద్ద కాపు కాసి ఉంటాడు. అక్కడికి డబ్బు డ్రాచేసేందుకు వచ్చేవారి దృష్టిలో పడే విధంగా తచ్చాడుతుండటంతో ఏటీఎంకు నగదు డ్రా చేసేందుకు వచ్చేవారిలో నిరక్ష రాస్యులు, వృద్ధులు, తదితర డబ్బు డ్రా చేసుకునే పరిజ్ఞానం లేని వాళ్లను ఆకర్షిస్తాడు. వారంతట వారే తమకు ఏటీఎం నుండి డబ్బుడ్రా చేసి పెట్టమని సాయం కోరే విధంగా నటిస్తాడు. ఖాతాదారుల పిన్ నెంబర్ తెలుసుకుని అందులో నగదు నిల్వను గమనిస్తాడు. అందులో నుండి తనకు నచ్చినంత విత్ డ్రా కొట్టి దానిని పాజ్‌లో ఉంచుతాడు. ఎంత సేపటికీ డబ్బు బయటకు రానివ్వకుండా చూస్తాడు. ఏటీఎం మిషన్ పనిచేయటం లేదని సమీపంలోని వేరే ఏటీ ఎంకు వెళ్లాలని సూచిస్తాడు. వారు ఏటీ ఎం కార్డు తీసుకొని అలా బయటకు వెళ్లగానే పాజ్ బటన్ ఆన్‌చేసి అంతక్రితం విత్‌డ్రా కొట్టిన నగదును తీసుకొని అక్కడి నుండి ఉడాయిస్తాడు. ఈ విధంగా ఇతను గత కొంత కాలంగా తన మోసాలను కొనసాగిస్తు న్నాడు. కొద్దిరోజుల క్రితం మునిసిపల్ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న ఒక ఉద్యోగి ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచ్ వద్ద గల ఏటీఎంకు డబ్బు డ్రాచేసేందుకు వెళ్లాడు. డబ్బు డ్రా చేసిపెట్టమని కోరగా అదే రీతిలో మోసం చేసి అతని ఖాతా నుండి రూ.15 వేలు కాజేసా డు. బాధితుడి ఫిర్యాదు మేరకు నిఘా పెట్టిన పోలీసులు సోమవారం ప్రవీణ్‌ను అరెస్ట్ చేశారు. విచారణలో అతను గతంలో జి.వీరస్వామి ఖాతా నుండి రూ. 44400, రామారావు అనే వ్యక్తి ఖాతా నుండి రూ. 21000, టి.నారాయణ ఖాతానుండి రూ.12000, ఇటీవల మహబూబ్‌అలీ ఖాతా నుండి రూ. 15000 కాజేసిన ట్లు అంగీకరించాడు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఏసీపీ

అప్రమత్తంగా ఉండాలి: ఏసీపీ

ఏటీఎంల వద్ద మోసాలకు పాల్పడే వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏసీ పీ గణేష్ కోరారు. ఏటీఎంల వద్ద మోసాల కు పాల్పడుతున్న ప్రవీణ్ అరెస్ట్ సందర్భం గా సోమవారం త్రీటౌన్ పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయ న మాటాడారు.. జల్సాలకు అలవాటు పడిన గణేష్ సులువుగా డబ్బు సంపాదించేందుకు ఏటీఎం మోసాలకు పాల్పడుతున్నాడని వివ రించారు. అపరిచితులను, గుర్తు తెలియని వారిని నమ్మి వారికి తమ ఏటీఎం పిన్ నెంబర్లను చెప్పి డబ్బు డ్రా చేయమని కోరితే మోస పోయే ప్రమాదం ఉందన్నారు.. ఏటీఎం పిన్ నెంబర్లను ఎప్పటికప్పుడు మార్చుకోవాలన్నారు. సమావేశంలో త్రీటౌన్ సీఐ నాగేంద్ర చారితదితరులు పాల్గొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 4, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): వృత్తి, వ్యాపారాల్లో సృజనాత్మంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. సహోద్యోగులతో విందు వినోదాల్లో పాల్గొంటారు. ప్రియతముల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): చిన్నారులు, ప్రియతముల కలయిక ఆనందం కలిగిస్తుంది. సంతానం విషయంలో శుభపరిణామాలు సంభవం. పొదుపు పథకాలు, చిట్‌ఫండ్‌లకు అనుకూలం. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.

మిథునరాశి: (మే21-జూన్21): రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారు కీలక సమాచారం అందుకుంటారు. బదిలీలు, మార్పులకు అనుకూలం. ఇంటికి అవసరమైన వస్తువులు రవాణా అవుతాయి. విద్యా సంస్థల్లో ప్రవేశం లభిస్తుంది.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సోదరీ సోదరుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. బోధన, రవాణా, స్టేషనరీ, కమ్యూనికేషన్ల రంగా వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. విలువైన పత్రాలు చేతికి అందుతాయి.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): పెట్టుబడులపై దృష్టి సారిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆర్థిక వ్యవహారాలకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకుంటారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సినీ, రాజకీయ రంగాల వారు కొత్త ప్రాజెక్టులు ప్రారంభిస్తారు. కొంతకాలంగా వెంటాడుతున్న స్తబ్దత తొలగిపోయి మనసు ప్రశాంతంగా ఉంటుంది. విరామ కాలక్షేపాలు ఉల్లాసం కలిగిస్తాయి.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): దీర్ఘకాలికి పెట్టుబడులకు అనుకూలం. సినీ రాజకీయ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకంగా ఉంటుంది. ఆడిటింగ్, బ్యాంకింగ్ రంగాల వారికి ప్రోత్సాహకరం. విరాళాలు, చందాలకు వెచ్చిస్తారు.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): బృందకార్యక్రమాల్లో ప్రముఖులను కలుసుకుంటారు. ఆర్థిక విషయాల్లో లక్ష్య సాధనకు పెద్దల సహకారం లభిస్తుంది. సమావేశాల్లో గౌరవ, మన్ననలు అందుకుంటారు. సంకల్పం నెరవేరుతుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): వృత్తి, వ్యాపారాల్లో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. రక్షణ, న్యాయ, బోధన రంగాల వారికి వృత్తిపరంగా ప్రోత్సాహకరం. గౌరవ పదవులు అందుకుంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆర్థికపరమైన వ్యూహాలు ఫలిస్తాయి. రక్షణ, న్యాయ, బోధన రంగాల వారికి నిధులు సర్దుబాటవుతాయి. ప్రయాణాలకు ఏర్పాట్లు చేసుకుంటారు. పెట్టుబడులకు సంబంధించిన పత్రాలు అందుకుంటారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): క్రయవిక్రయాలకు అనుకూలం. బీమా, గ్రాట్యుటీ, పన్నుల వ్యవహారాలు పూర్తి చేస్తారు. భాగస్వామి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. శ్రీవారు, శ్రీమతి ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): భాగస్వామి సహకారంతో వృత్తిపరమైన లక్ష్యాలు సాధిస్తారు. విందులు, వేడుకల్లో పాల్గొంటారు. జనసంబంధాలు విస్తరిస్తాయి. స్నేహానుబంధాలు బలపడతాయి. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఆలయ సమాచారం..

జమలాపురం వెంకన్న



కాటేజీ/సదనం	మొత్తం	ఖాళీలు
టీటీడీ సత్రం	12	00
సీహెచ్ఎన్ఎన్	10	07

సంప్రదించాల్సిన ఫోన్ నెం: 08749-279855
ఈవో రమణమూర్తి: 94910 00705
ప్రధాన అర్చకుడు ఉప్పల శ్రీనివాసశర్మ : 99895 07300

- తెల్లవారుజామున 4.30గంటలకు ఆలయాన్ని తెరుస్తారు.
- 5గంటలకు తీర్థబిందెలు తెచ్చే కార్యక్రమం.
- 6.30కి మంగళహారతి, మంత్రపుష్పం సమర్పణ.
- ఉదయం 7.00గంటలకు బాలభోగ నివేదన.
- 7.10 నుంచి 12గంటల వరకు సర్వదర్శనం, ఆర్జిత సేవలు.
- 10.30 గంటలకు స్వామివారి నిత్య కల్యాణం.
- సాయంత్రం 3గంటల నుంచి తిరిగి ఆర్జిత సేవలు.

భద్రాచలం రామయ్య

కాటేజీ/సదనం	మొత్తం	ఖాళీలు
కాటేజీలు	26	12
వందగదుల సదనం	62	29
శ్రీరామ సదనం	18	12
టీటీడీ సదనం	26	19
సౌమిత్రి సదనం	30	21

సంప్రదించండి..
దేవస్థానం కేంద్రీయ విచారణ కార్యాలయం : 08743-232467, 7660007671



తెల్లవారుజామున 4.30 నుంచి 5.30 వరకు, ఉదయం 7 గంటల నుంచి 1గంట వరకు, మధ్యాహ్నం 3 నుంచి 8.30 వరకు సర్వదర్శనం.

ప్రత్యేక దర్శనం టిక్కెట్టు ధర ఒకరికి : రూ.20

సింగరేణిలో మోగిన ఎన్నికల నగారా..

అక్టోబర్ 5న ఎన్నికలు

సింగరేణి కార్మికసంఘాల నేతలు, అధికారులతో సమావేశం

షెడ్యూల్‌ను ప్రకటించిన డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ శ్యాంసుందర్

ఆంధ్రజ్యోతి, కొత్తగూడెం/ ఇల్లెందు: సింగరేణి కాలరీస్ సంస్థలో గుర్తింపు కార్మికసంఘం ఎన్నికల షెడ్యూల్‌ను సోమవారం ప్రకటించారు. హైదరాబాద్ లోని సింగరేణి భవన్‌లో కార్మికసంఘాల తో నిర్వహించిన సమావేశంలో డిప్యూటి చీఫ్ లేబర్ కమిషనర్ (సెంట్రల్), రిటర్నింగ్ ఆఫీసర్ డాక్టర్ కేకే హెచ్ఎం. శ్యాంసుందర్ ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించారు. అక్టోబర్ ఐదున ఉదయం ఏడుగంటల నుంచి సాయంత్రం ఐదుగంటల వరకు ఎన్నికలు నిర్వహిస్తారు.

ఆగస్టు ఒకటి వరకు ఆన్‌రోల్‌లో ఉన్న ఉద్యోగులను తాత్కాలిక ఓటర్ల జాబితాగా పరిగణిస్తారు.

కార్మికసంఘాలతో హైదరాబాద్‌లో నిర్వహించిన సమావేశంలో రీజనల్ లేబర్ కమిషనర్ ఎస్. రామన్, సింగరేణి సంస్థ డైరెక్టర్ (ఫైనాన్స్ అండ్ పా) జె. పవిత్రన్‌కుమార్, జనరల్ మేనేజరు (పర్సనల్) ఎ. ఆనందరావు, ఎస్‌వోటు డైరెక్టర్ మురళీసాగర్ కుమార్, డిప్యూటి జనరల్ మేనేజరు అనిల్‌కుమార్, కవితానాయుడు, సింగరేణిలోని 16 కార్మికసంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



షెడ్యూల్..

- ఈ నెల 30న కార్మిక సంఘాలకు సింగరేణి యాజమాన్యం ఓటర్ల జాబితా అందజేత.
- ఓటర్ల జాబితాపై ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే సెప్టెంబర్ 6వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోగా కార్మిక సంఘాలు, రిటర్నింగ్ అధికారికి రాతపూర్వకంగా తెలపాలి.
- ఓటర్ల జాబితా అభ్యంతరాలపై సెప్టెంబర్ 9వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోగా రిటర్నింగ్ అధికారి నిర్ణయాన్ని ప్రకటిస్తారు.
- సెప్టెంబర్ 13న ఓటర్ల తుది జాబితాను ప్రదర్శిస్తారు.
- సెప్టెంబర్ 14వ తేదీన ఉదయం 10 గంటల నుంచి 16వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరిస్తారు.
- సెప్టెంబర్ 19వ తేదీ సాయంత్రం రెండు గంటల వరకు నామినేషన్ల ఉపసంహారణ.
- 20వ తేదీన మధ్యాహ్నం ఒంటిగంట వరకు నామినేషన్ల స్క్రూటీ.
- 20వ తేదీ మధ్యాహ్నం 5 గంటల వరకు ఎన్నికల గుర్తు కేటాయిస్తారు.
- **అక్టోబర్ 5న పోలింగ్ (ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతుంది.)** అనంతరం ఓట్ల లెక్కింపు.

రైతుల నడ్డి విరుస్తున్న జీఎస్టీ

పురుగుల మందులపై 18శాతం పన్ను విధింపుతో మరింత భారం



వైరా: దేశంలో జూలై ఒకటి నుంచి అమలులోకి వచ్చిన వస్తుసేవాపన్ను(జీఎస్టీ) విధానం రైతులకు భారంగా మారింది. కాంప్లెక్స్ ఎరువుల విషయంలో జీ ఎస్టీ స్వల్ప ఊరటనివ్వగా... పురుగుమందుల విషయంలో మాత్రం భారం పెరిగిం దన్న అభిప్రాయాలు వ్యక్తమ వుతున్నాయి. 18శాతం జీఎస్టీతో రైతుల వీపు మోతమోగుతోంది. కాంప్లెక్స్ ఎరువుల విషయంలో మాత్రం జీఎస్టీ 8శాతానికి పరిమితమవగా పురుగులమందుల కొనుగోళ్లపై 18శాతం పన్నును విధించారు. ఫలితంగా అన్నదాతల జేబులు గుల్లవుతున్నాయి. ఈ ఏడాది ఖరీఫ్ వ్యవసాయ సీజన్ అంతంతమాత్రంగానే ఉండటంతో పురుగులమందులపై కేంద్రం విధించిన జీఎస్టీ పన్నుభారం అంతగా తెలియటం లేదు. ఖరీఫ్ వ్యవసాయ సీజన్ పూర్తిస్థాయిలో రైతులకు అనుకూలించి ఉన్నట్లయితే జీఎస్టీ భారం రైతులకు స్పష్టంగా తెలిసేది. సెంట్రల్ జీఎస్టీ 9శాతం, స్టేట్ జీఎస్టీ 9శాతం మొత్తంగా ఎరువులు, పురుగులమందులపై 18శాతం జీఎస్టీ పన్నును రైతుల నుంచి వసూలు చేస్తున్నారు. వేలాదికోట్ల పురుగులమందులను రైతులు వినియోగించనున్నారు. దీనికిగాను రైతులు అదేస్థాయిలో జీఎస్టీ కింద పన్ను చెల్లించాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇటీవల వైరాలో ఓ రైతు వివిధ కంపెనీలకు చెందిన పురుగుమందులను రూ.3067.78పైసలకు కొనుగోలు చేశాడు. దానికిగానూ సీజీఎస్టీ కింద రూ.276.10పైసలు, ఎస్‌జీఎస్టీ కింద రూ.276.10పైసలు పన్ను చెల్లించారు. మొత్తంగా రూ.మూడువేల పురుగులమందులకుగాను రూ.572.20పైసలను చెల్లించాల్సిన దుస్థితి ఏర్పడింది. ప్రతీ ఏటా ఉమ్మడి ఖమ్మంజిల్లాలోనే దాదాపు వందలకోట్లరూపాయల పురుగులమందులను రైతులు వివిధ పంటలకు వినియోగిస్తున్నారు. ఫలితంగా రైతులపై రూ.కోట్ల జీఎస్టీ భారం పడుతోంది.

సేవే లక్ష్యం.. శిక్షణే మార్గం!



(ఆంధ్రజ్యోతి-కొత్తగూడెం/ఖమ్మం కలెక్టరేట్)

ప్రజలే సర్కారుకు చోదక శక్తి. వారికి సత్వర సేవలు అందించడం ప్రభుత్వ ఉద్యోగుల విధి. ఇందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వం వినూత్న విధానానికి రూపకల్పన చేసింది. అధికారులకు సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించాలని నిర్ణయించింది. విధి నిర్వహణలో ఒత్తిడిని జయించేలా..సానుకూల దృక్పథం పెంపొందేలా.. సమస్యల పరిష్కారం వంటి తదితరల విషయాలపై అవగాహన ఇవ్వాలని సంకల్పించింది. వీటిపై శిక్షణ ఇవ్వాలని యోచిస్తోంది. నేషనల్ ట్రైనింగ్ పాలసీ(జాతీయ శిక్షణ విధానం) కింద కేంద్రం తెలంగాణను ఎంపిక చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మంగళవారం నుంచి ఇరు జిల్లాల్లో మూడు రోజుల పాటు శిక్షణ నిర్వహించనున్నారు. 15 అంశాల్లో 70 ప్రభుత్వ శాఖలకు చెందిన 355 మందికి శిక్షణ ఇవ్వనున్నట్టు అధికారులు పేర్కొంటున్నారు.

- వినూత్న విధానానికి కేంద్రం రూపకల్పన
- ఈ-లెర్నింగ్‌లో శిక్షణ ఇచ్చేందుకు యోచన
- ఇరు జిల్లాల్లో 355 మంది అధికారుల చొప్పున ఎంపిక
- నేటినుంచి మూడురోజుల పాటు నిర్వహణ
- పాల్వంచ అనుబోస్ కళాశాల వేదిక

ఈ-లెర్నింగ్‌తో దిశానిర్దేశం

సాంకేతిక పెరుగుతున్న నేపథ్యంలో ఈ-లెర్నింగ్ విధానం సత్ఫలితాలు ఇస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. గతంలో అన్ని పనులు మాన్యువల్‌గానే జరిగేవి. కాలం మారింది. పరిజ్ఞానమూ మారింది. ప్రజల అవసరాలు మారాయి. ఇలాంటి తరుణంలో ప్రజల సమస్యలు ఎలా పరిష్కరించాలి? వారికి సత్వరంగా సేవలు ఎలా అందించాలి. ఎలా చేస్తే వారి అభిమానాన్ని చూరగొంటాం ఇలాంటి అంశాలపై ఈ-లెర్నింగ్ విధానంపై అధికారులకు అవగాహన కల్పించనున్నారు. మూడు రోజుల్లో 28 గంటల పాటు శిక్షణ ఇవ్వనున్నారు. రోజుకు సుమారు 100 మందికిపైగా శిక్షణ ఇస్తారు. ఉదయం పది గంటల నుంచి శిక్షణను ప్రారంభిస్తారు.

అమెరికా స్ఫూర్తితో..

పాశ్చాత్య దేశాలు ముఖ్యంగా అమెరికాలో ఈ-లెర్నింగ్ విధానం అమల్లో ఉంది. అక్కడి పౌరులకు ప్రభుత్వ సంస్థల నుంచి సత్వరంగా సేవలు అందుతాయి. అది కూడా గంటల వ్యవధిలోనే. ఈ నేప థ్యంలో ప్రధానమంత్రి ఇటీవలి అమెరికా పర్యటనలో ఈ విషయాన్ని గమనించి.. దేశంలో కూడా ఇలాంటి విధానాన్నే ప్రవేశపెట్టాలని సూచించడంతో అధికారులు ఈ పద్ధతిని ప్రవేశపెట్టారు. కేంద్రం పైలట్ ప్రాజెక్టు కింద హర్యానా, అసోం, మహారాష్ట్ర, తమిళనాడు, పశ్చిమబెంగాల్, తెలంగాణ రాష్ట్రాలను ఎంపిక చేసింది. ఇప్పటికే తమిళనాడు, అసోంలో శిక్షణ కార్యక్రమాలు పూర్తయ్యాయి.

ఖమ్మంలో ఎస్‌బీఐటీలో...

ఖమ్మం జిల్లాలో ఎస్‌బీఐటీ కళాశాలలో ఈ-లెర్నింగ్‌పై మంగళవారం మూడు రోజులపాటు అధికారులకు శిక్షణ శిబిరం నిర్వహించనున్నారు. శాఖాధిపతుల నుంచి కీలక అదికారుల వరకు వృత్తినైపుణ్యాలు, సమస్యలు అధిగమించేందుకు తీసుకోవాల్సిన నిర్ణయాలు తదితర అంశాలపై నిపుణులు శిక్షణ తరగతుల్లో వివరించనున్నారు. తొలిరోజున ఉపాధ్యాయులు, విద్యాశాఖకు అనుబంధ రంగాల అధికారులకు, ఉద్యోగులకు శిక్షణ నిర్వహిస్తారు. 22న డివిజనల్ స్థాయి అధికారులకు, 23న ఎంపీడీవోలు, తహసీల్దార్లు, మండల స్థాయి అధికారులు ఈ శిక్షణ తరగతులకు హాజరుకావాల్సి ఉంటుంది. ఢిల్లీలోని డీవోపీటీ సివిల్‌సర్వీసెస్ ఆధ్వర్యంలో ఆన్‌లైన్‌లో ఉద్యోగులకు తరగతులను బోధించనున్నారు.

ఎందుకంటే..

రోజురోజుకూ పరిస్థితులు మారుతున్నాయి. ప్రజల ఆలోచన విధానాలూ మారుతున్నాయి. ఇలాంటి తరుణంలో అధికారులు కూడా ప్రజల ఆలోచన సరళికి అనుగుణంగా మారాలని, వారికి సత్వరంగా సేవలు అందించాలని ప్రభుత్వం యోచిస్తోంది. అందులో భాగంగానే శిక్షణ ఇస్తోంది. సమస్యల పరిష్కారంలో, పథకాలకు సంబంధించి లబ్ధిదారుల ఎంపికలో ఒత్తిడిని ఎలా జయించాలి, శాఖకు సంబంధించిన పనుల నిర్వహణ ఎలా చేపట్టాలో శిక్షణలో ప్రముఖంగా వివరిస్తారు. విధి నిర్వహణలో పని ఒత్తిడి పెరిగి ఉద్యోగులు దీర్ఘకాలిక రోగాల బారిన పడుతున్నారు. సెలవులు పెడుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఈ-లెర్నింగ్ శిక్షణ ఉద్యోగులకు ఉపయుక్తంగా ఉంటుందని ప్రభుత్వం భావిస్తోంది. కాగా శిక్షణలో ప్రతి శిక్షకుడికి యూజర్ ఐడీ పాస్‌వర్డ్ ఇస్తామని అధికారులు చెబుతున్నారు.

అధికారులువీరే..

ఆర్డీవోలు ముగ్గురు, రెండో శ్రేణి అధికారులు 80 మంది, తహసీల్దార్లు 20 మంది, ఎంపీడీవోలు 12 మంది, ఎంఈవోలు 20 మంది, ఎంఈవోలు 20 మంది, ప్రధానోపాధ్యాయులు 200 మంది పాల్గొంటారు. శిక్షణ పూర్తయ్యాక వచ్చే ఫలితాల ఆధారంగా మిగతా కార్యక్రమాలు నిర్వహించే అవకాశముందని ఉన్నతాధికారులు చెబుతున్నారు.

ఎంపిక చేసిన కమిటీ ఇదే..

ఈ-లెర్నింగ్ కమిటీకి చైర్మన్‌గా కలెక్టర్ రాజీవ్‌గాంధీహన్మంతు, కన్వీనర్‌గా ముఖ్య ప్రణాళికాధికారి బాలశౌరి, సభ్యులుగా డీఈవో హయగ్రీవాచారి, శిక్షణ కో-ఆర్డినేటర్‌గా లైజన్ అధికారి అశోక్, టెక్నికల్ అధికారిగా ఈ-జిల్లా మేనేజర్ లక్ష్మణ్‌రావు వ్యవహరించనున్నారు.

శిక్షణ ఇలా సాగుతుంది..

శిక్షణ అంశాలు 15, లక్ష్యనిర్దేశం 45 నిమిషాలు, వ్యక్తిగత విలువలు 70 నిమిషాలు, సమయ పాలన 60 నిమిషాలు, బృంద నిర్మాణం 60నిమిషాలు, నాయకత్వం 75 నిమిషాలు, ఒత్తిడి జయించడం 60 నిమిషాలు, భావవ్యక్తీకరణ 120 నిమిషాలు, కాన్‌ఫ్లిక్ట్ మేనేజ్‌మెంట్ 60 నిమిషాలు, ఇనిస్పిరేషన్ 75 నిమిషాలు, పర్సనల్ ప్రొఫెషనల్ ఎఫెక్టివ్‌నెస్ 60 నిమిషాలు, రైట్‌టూ ఇన్ఫర్మేషన్ 75 నిమిషాలు, కార్యాలయ నిర్వహణ 90 నిమిషాలు, లావాదేవీల నిర్వహణ 75 నిమిషాలు కేటాయిస్తారు.

కొత్తగూడెం జిల్లాలో శిక్షణ తరగతులు నిర్వహించే పాల్వంచలోని అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాల



మూడు రోజుల పాటు శిక్షణ

ఇ-లెర్నింగ్ కో-ఆర్డినేటర్, జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి బాలశౌరి

మూడు రోజుల్లో ఎంపిక చేసిన అధికారులకు 50 కంప్యూటర్లతో ఆన్‌లైన్‌తో వారి వారి పాస్‌వర్డ్, యూజర్ నేమ్‌లు ఏర్పాటు చేసి శిక్షణ ఇస్తున్నాం. ప్రతి రోజూ 107 మందికి ఉదయం పది నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు సుమారు ఎనిమిది గంటలపాటు ఈ శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నాం.. ఒక రోజు శిక్షణ తరగతులకు హాజరైన వారు మరుసటి రోజు రావాల్సిన అవసరం లేదు. రెండో రోజు ద్వితీయ స్థాయి అధికారులు, మూడో రోజు వివిధ ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలకు చెందిన ఉపాధ్యాయులు, అధ్యాపకులకు శిక్షణ ఇస్తాం.. మొదటి రోజు మాత్రం జిల్లాకు చెందిన అన్ని శాఖల ఉన్నతాధికారులతోపాటు ఆర్డీవో తహసీల్దార్, ఎంపీడీవోకు శిక్షణ తరగతులు ఉంటాయి. శిక్షణ తరగతులకు ఇ-డిస్ట్రిక్ట్ మేనేజర్‌తోపాటు డీఈఓ, ట్రైనింగ్ ఇన్‌చార్జ్ తదితరులు ఆయా అంశాలపై శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తాం.. శిక్షణ తరగతులను జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు మంగళవారం ఉదయం పాల్వంచలోని అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రారంభిస్తారు. ఈ శిక్షణ తరగతులను కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నిర్వహిస్తాం.



పర్యావరణ పరిరక్షణలో.. సత్యానందం

- బుజ్జిగణపయ్యల మట్టి ప్రతిమల తయారీలో దిట్ట
- ఏటా రెండు వేల విగ్రహాల రూపకల్పన.. ఈ ఏడాది కానరాని ఆదరణ



సరఫరాకు సిద్ధంగా మట్టి వినాయక విగ్రహాలు

వైరా: పర్యావరణ పరిరక్షణకు నడుంబిగించారు బాడిశ సత్యానందం. ప్రతీఏటా మట్టి గణపయ్య విగ్రహాల తయారీలో తన వంతు పాత్ర పోషిస్తున్న ఆయన.. ఈ ఏడాది కూడా మట్టి విగ్రహాల రూపకల్పనపై దృష్టి సారించారు. వైరా సత్రం బజారుకు చెందిన సత్యానందం.. తాపీ మేస్త్రీగా జీవనం వెళ్లదీస్తున్నాడు. ప్రతీ ఏటా వినాయకచవితికి వారం రోజుల ముందు తన ఇంట్లో రెండువేలపైచిలుకు మట్టి వినాయక విగ్రహాలను తయారుచేసి వాటిని తక్కువ ధరకు విక్రయించడం ఆనవాయితీగా వస్తోంది. దాదాపు పది సంవత్సరాలుగా పండుగకు వారంరోజుల ముందే వివిధ సంస్థలు, వ్యాపార వర్గాలు మట్టి వినాయక విగ్రహాల కోసం ఆర్డర్లు ఇచ్చేవారు. దీంతో ఆయన హైదరాబాద్, ఖమ్మం, వైరాలోని పలు స్వచ్ఛంద సేవా సంస్థలు, ఇతర వర్గాల వారికి ఒక్కో ప్రతిమను రూ.10 చొప్పున విక్రయించేవారు. అయితే ఈ సంవత్సరం ఏసంస్థ వారు కానీ, వ్యాపారవర్గాల వారు కానీ ఇంతవరకు మట్టి వినాయక విగ్రహాల కోసం తనను సంప్రదించలేదని సత్యానందం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 25న వినాయక చవితి పర్వదినం. ఇంకా కేవలం మూడురోజుల వ్యవధి మాత్రమే ఉండటంతో... తాను ఈ సారి కేవలం వెయ్యి విగ్రహాలను మాత్రమే తయారుచేసి భద్రపరిచాడు. వీటిని ఎవరూ తీసుకువెళ్లకపోతే.. తన కుటుంబసభ్యులతో కలిసి వినాయక చవితిరోజున వైరాలో తక్కువ ధరకు పంపిణీ చేస్తామని సత్యానందం తెలిపాడు.



తయారుచేసిన మట్టి విగ్రహంతో సత్యానందం

కంపెనీలకే ధీమా!

- రైతులకు భరోసా ఇవ్వని బీమా
- తీసుకోవడమే తప్ప తిరిగివ్వని సంస్థలు
- ఇదీ ఇరు జిల్లాల్లో 'ఫసల్ బీమా యోజన' తీరు



(ఆంధ్రజ్యోతి-కొత్తగూడెం)

గత ఏడాది రబీలో జిల్లావ్యాప్తంగా 2,594 మంది రైతులు వివిధ బ్యాంకుల్లో వ్యవసాయ రుణాలు పొందారు. పంటలకు సంబంధించి బీమా ప్రీమియం రూ.54,55,973 చెల్లించారు. బ్యాంకుల్లో ఎటువంటి రుణాలు పొందని 102 మంది రైతులు కూడా వరి పంటకు రూ.1.20 లక్షలు బీమా ప్రీమియంగా చెల్లించారు. నీటి వనరులు వట్టిపోవడంతో ఇందులో కొంత మంది పంట నష్టపోయారు. అయినప్పటికీ వారికి సొమ్ము రాలేదు. కాళ్ల అరిగేలా తిరిగినా బ్యాంకులు పట్టించుకోవడం లేదు. కంపెనీలు కనికరించడం లేదు. ఇదీ ఫసల్‌బీమా యోజన అమలవుతున్న తీరూ తెన్ను.

ఫసల్‌బీమా యోజన పథకం నిర్వహణ ఇరు జిల్లాల్లో అధ్వానంగా మారింది. కంపెనీలు, బ్యాంకులు ప్రీమియాలు తీసుకుని ముఖం చాటేస్తున్నాయి. ప్రకృతి విపత్తులు సంభవించి పంట నష్టపోయినా ఖాతరు చేయడం లేదని రైతులు వాపోతున్నారు.

వెంటపడుతున్నాయి

ఖరీఫ్, రబీ సీజన్ ఏదైనా సరే కంపెనీలు రైతుల ఇళ్ల ముందు వాలతాయి. బీమా చెల్లించడంటూ వెంటపడతాయి. పంట నష్టపోతే రూ.లక్షలు వస్తాయంటూ ఊదరగొడతాయి. రైతుల దగ్గర్నుంచి ప్రీమియాలు వసూలు చేస్తాయి. బ్యాంకుల సంగతైతే సరేసరి. రుణాలు ఇస్తున్నప్పుడు ముక్కుపిండి ప్రీమియాన్ని వసూలు చేస్తాయి. ప్రకృతి విపత్తులు, అనుకోని సంఘటనల వల్ల పంట నష్టపోతే తూచ్ అంటాయి.

మరో పదేళ్లు పడుతుందా?

గతేడాది ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రైతులు రూ. కోట్లు ప్రీమియం చెల్లించారు. బీమా కంపెనీలు ఒక్క క్లెయిమ్ కూడా పరిష్కరించలేదు. ఈ ఏడాది కూడా రైతుల నుంచి భారీగా కంపెనీలు ప్రీమియాలు వసూలు చేశాయి. ఇప్పటికే కొన్ని పంటలకు గడువు పూర్తి కాగా.. మరికొన్ని పంటలకు ప్రీమియం చెల్లించేందుకు సమయం ఉంది. గతేడాది ఎంత మంది రైతులకు బీమా సొమ్ము మంజూరైందో కంపెనీల దగ్గర కనీస సమాచారం లేకపోవడం నివ్వెరపరుస్తోంది. ఇదేంటని అన్నదాతలు ప్రశ్నిస్తే నిబంధనల సాకు చూపి కంపెనీలు తప్పించుకోవడం గమనార్హం.

గతేడాది పత్తి పంట

వాతావరణ ఆధారిత బీమా పథకం ద్వారా గతేడాది పత్తి పంటను ఎంపిక చేశారు. స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా జనరల్ ఇన్స్యూరెన్స్ కంపెనీ 7,746 రైతుల దగ్గర్నుంచి రూ.2.64 కోట్లు వసూలు చేసింది. 8,453 హెక్టార్లలో పత్తి పంటకు రైతులు ప్రీమియం చెల్లించనట్టు సమాచారం. రైతులు తమ వాటాగా రూ.1200 చెల్లించగా... ప్రభుత్వం తన వాటాగా రూ.1200 ఇచ్చింది.

వచ్చింది శూన్యం

ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద అగ్రికల్చర్ ఇన్స్యూరెన్స్ కంపెనీ 8,060 మంది రైతుల నుంచి రూ. 1.069 కోట్లు వసూలు చేసింది. దాదా 12 వేల హెక్టార్ల మొత్తానికి ఈ ప్రీమియాన్ని వసూలు చేసినట్టు తెలుస్తోంది. ఇందులో పెసర, మినుము, మిగతా ఆరుతడి పంటలను చేర్చారు. వాణిజ్య పంటలైన వరికి రైతు తన వాటాగా రూ.540, మిరపకు రూ.1700, పెసరకు రూ.260, కందికి రూ.280 మొక్కజొన్న రూ.500 తన వాటాగా చెల్లించారు. ఈ మొత్తం రూ.3.85 కోట్లు ఉంటుందని అంచనా.

దగా పడుతున్న అన్నదాతలు

రుణాలు ఇచ్చేప్పుడు బ్యాంకులు, ప్రీమియాలు వసూలు చేయడంలో కంపెనీలు ఎడతెగని ఉత్సాహాన్ని ప్రదర్శిస్తున్నాయి. క్లెయిమ్‌లో విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయి. అతివృష్టి, అనావృష్టి పరిస్థితులు ఏర్పడినప్పుడు రైతులు తీవ్రంగా పంట నష్టపోతున్నారు. ఇలాంటి తరుణంలో తమను ఆదుకుంటుందని బీమాకు ప్రీమియం చెల్లిస్తున్నారు. కానీ తీరా క్లెయిమ్‌ల విషయంలో కంపెనీలు, బ్యాంకులు అంతగా పట్టించుకోవడం లేదు. దీంతో కొందరు రైతులు బీమా చెల్లించేందుకు అంతగా ఆసక్తి చూపడం లేదు. గత ప్రభుత్వాల మాదిరి కాకుండా కేంద్ర ంలోని బీజేపీ ప్రభుత్వం ఫసల్‌బీమా యోజనను తెరపైకి తెచ్చినా రైతులకు ఉపయోగం ఉండటం లేదు. ఇందుకు కారణం బీమా కంపెనీలు, బ్యాంకులు వ్యవహరిస్తున్న తీరే.

సొసైటీల్లో 'ఫసల్'ను నిలిపేశాం

మండె వీరహనుమంతరావు, కొత్తగూడెం పీఏసీఎస్ అధ్యక్షుడు



నాలుగేళ్ల నుంచి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఖమ్మం జిల్లా కానీ ఉమ్మడి రాష్ట్రంలో ఫసల్‌బీమా యోజన పథకం కింద ప్రీమియం చెల్లింపులు తీసుకోవడం లేదు. రైతులకు నేరుగా రుణాలు అందిస్తున్నాం. ఇరు జిల్లాలోని వివిధ సొసైటీలో 1.70 లక్షల మంది రైతులు సభ్యులుగా ఉన్నారు. కమర్షియల్ బ్యాంకులు మాత్రం రైతుల నుంచి ముక్కుపిండి లక్షకు రూ. ఐదువేల చొప్పున ప్రీమియం వసూలు చేస్తున్నాయి. పరిహారం చెల్లింపులో మాత్రం ముందుకు రావడం లేదు.

ప్రీమియం మాత్రం తీసుకుంటున్నారు

సాయిన్ని శ్రీనివాసరావు, రైతు కొత్తూరు



కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఫసల్ బీమాయోజన పథకం మంచిది. విపత్కర పరిస్థితులు వాటిల్లినప్పుడు రైతులకు వివిధ బ్యాంకులు నష్టపరిహారం చెల్లించడం లేదు. బ్యాంకులో రుణాలు ఇచ్చి నప్పుడు ఐదు శాతం చొప్పున ఈ పథకం కింద ప్రీమియం తీసుకుంటున్నారు. నష్టం జరిగిన సమయంలో పంటకు పరిహారం చెల్లించడం లేదు.


నష్టపరిహారం చెల్లించనప్పుడు ఎందుకు ప్రీమియం చెల్లించాలి

భూక్యా బాలు, రైతు, సీతంపేట



నష్టపరిహారం చెల్లించనప్పుడు రైతుల నుంచి బ్యాంకులు ప్రీమియం తీసుకోవడం ఎందుకు? రైతుకు పరిహారాన్ని అందించినప్పుడే పథకం లక్ష్యం నెరవేరుతుంది. క్లెయిమ్‌లు చెల్లించకపోవడంతో ప్రీమియం చెల్లించాలంటేనే విరక్తిగా ఉంది. ఖరీఫ్, రబీ సీజన్‌లో మాత్రం ప్రీమియాలు వసూలు చేసేందుకు కంపెనీలు, బ్యాంకులు క్యూ కడుతున్నాయి.

మహిళలకు అండ 181



ఖమ్మం కమాన్‌బజార్ : నిత్యం ఎక్కడో ఒక చోట మహిళలపై అకృత్యాలు జరుగుతూనే ఉన్నాయి. ఎన్ని చట్టాలున్నా.. కఠిన శిక్షలు అమలు చేస్తున్నా... వేధింపులు ఆగడం లేదు. నిర్భయ, పోక్సో లాంటి చట్టాలు తెచ్చినా మార్పు రావడం లేదు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యవసర సేవలందించేందుకు 181 టోల్ ఫ్రీ నెంబర్‌ను ఏర్పాటు చేసి.. పోలీస్ కంట్రోల్ రూంకు అనుసంధానం చేశారు. ఎక్కడైతే మహిళలు, బాలికలు ఇబ్బందులు పడుతున్నారో 181కు సమాచారం అందించిన వెంటనే పోలీసుల ఆధ్వర్యంలో రక్షణ చర్యలు జరుగుతాయి. స్త్రీ, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ టోల్ ఫ్రీ నెంబర్‌ను ఈ నెల 19న ఆ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విడుదల చేశారు. ఈ నెంబర్ ఏర్పాటైన తర్వాత... సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలో మొదటి కేసు నమోదైంది.

సలహా, సాంత్వన, రక్షణే ధ్యేయంగా...

గృహహింస, పనిచేసేచోట వేధింపులు, లైంగిక వేధింపులు, వరకట్న వేధింపులు, ఆడపిల్లల విక్రయం, రవాణాలను నియంత్రించేందుకు మహిళా హెల్ప్‌లైన్ 181 రూపొందించబడింది. వేధింపులకు గురైన మహిళలకు మహిళా, శిశు సంక్షేమశాఖ ద్వారా సలహాలు, సూచనలు రక్షణ కల్పించేందుకు బాధితులకు తగిన న్యాయం జరిగే వరకూ చట్టపరంగా అండగా ఉంటారు.

మైనర్లపై వేధింపులే అధికం :

లైంగిక వేధింపులు, అత్యాచారాలకు గురవుతున్న వారిలో మైనర్లే అధికంగా ఉంటున్నారు.

- అత్యాచారాలు 2015లో 45, 2016లో 57, 2017లో 22 మంది ఉన్నారు. మొత్తం 124 కేసుల్లో మైనర్లు 86 మంది, మేజర్లు 38 మంది బాధితులులుగా ఉన్నారు.
- గృహహింస 2015లో 72, 2016లో 65, 2017లో 40 కేసులు నమోదయ్యాయి.
- ఈవ్‌టీజింగ్‌లో 2016లో 55, 2017లో 15 కేసులు నమోదయ్యాయి. ఇలా మొత్తం 70 కేసుల్లో 15కేసులకు మాత్రమే ఎఫ్ఐఆర్ నమోదయ్యాయి. మిగితావి పిటీ కేసులుగా నమోదయినట్టుగా అధికారులు చెబుతున్నారు. అన్ని రకాల వాటిని నివారించేందుకు ప్రభుత్వం 181ను ప్రవేశపెట్టింది.

24గంటలు మహిళలకు అండగా '181'

రాయపూడి వరలక్ష్మి, డీడబ్ల్యూవో, ఖమ్మం



మహిళలపై జరుగుతున్న అన్యాయాలపై ప్రభుత్వం 181 హెల్ప్‌లైన్‌ను ప్రారంభించింది. ఈ హెల్ప్‌లైన్ 24గంటలు అందుబాటులో ఉండి మహిళల అన్యాయాలను నివారిస్తోంది. సమాజంలో ప్రతీ ఒక్కరూ మహిళలు, మైనర్ బాలికలపై జరుగుతున్న దాడులపై స్పందించి 181కు సమాచారం అందించాలి.

అతివలకు ఓ వరం

స్వరూపరాణి, సోషల్ కౌన్సిలర్, ఖమ్మం



ప్రభుత్వం ప్రవేశపెట్టిన హెల్ప్‌లైన్ 181 మహిళలకు ఓ వరం. నిత్యం ఏదో ఒకచోట మహిళలు, బాలికలపై అన్యాయానికి గురవుతున్నారు. 181 ద్వారా రాష్ట్రస్థాయిలో అన్యాయాలపై అధికారుల నిఘా ఉంటోంది. దీంతో అన్యాయానికి గురైన మహిళలకు చట్టపరంగా న్యాయం జరుగుతోంది.

• న్యూ అప్‌డేట్



'181' మొదటి కేసు బాధితురాలికి కౌన్సెలింగ్ ఇస్తున్న ఖమ్మం అధికారి

'181'లో మొదటి కేసు నమోదు

- మూడు సంవత్సరాలుగా ప్రేమించాడు
- వివాహమైన నాలుగు నెలలకే వదిలించుకున్నాడు
- అధికారులను ఆశ్రయించిన బాధితురాలు

మహిళా హెల్ప్‌లైన్ 181 కాల్‌కు మొదటి కేసు నమోదైంది. మహిళల సంక్షేమం కోసం రాష్ట్ర రోడ్లు, భవనాలు, స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ నెల 19న 181 హెల్ప్ లైన్‌ను ప్రారంభించిన విషయం తెలిసిందే. శారీరక, లైంగిక, ఆర్థిక హింసలకు గురైన మహిళలకు ఈ హెల్ప్‌లైన్ ద్వారా 24 గంటలు, 365 రోజులు సహాయ సహకారాలు అందించే విధంగా ఏర్పాట్లు చేశారు. ఈ 181 హెల్ప్‌లైన్ ద్వారా ఖమ్మంజిల్లా నుంచి మొదటి కేసు నమోదుచేసి కౌన్సెలింగ్ ఇచ్చారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలానికి చెందిన ఓ వివాహిత శనివారం 181కు ఫోన్‌చేసింది. దీంతో సోమవారం ఖమ్మంలోని మహిళా శిశు సంక్షేమశాఖలోని గృహహింస, యాక్ట్ సోషల్ కౌన్సిలర్ స్వరూపరాణి బాధితురాలిని పిలిపించి మొత్తం వివరాలు తీసుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలోని ఓ గిరిజన తండాకు చెందిన ఓ గిరిజన యువతితో అదే తండాకు చెందిన ఒక వ్యక్తి మూడు సంవత్సరాలుగా ప్రేమాయణం సాగించి పెద్దలను వ్యతిరేకించి ఈ ఏడాది మేలో హైదరాబాద్‌లో వివాహం చేసుకున్నాడు. అక్కడే ఒక గది అద్దెకు తీసుకుని ఉన్నారు. వైవాహిక జీవనం సజావుగానే సాగుతున్న దశలో ఒక్కసారిగా ఆ యువతి భర్త అదృశ్యమయ్యాడు. ఆమె ఇంటికి చేరుకుని జరిగిన విషయం పెద్దలకు తెలపగా వారు ఆరా తీశారు. ఆ వ్యక్తి మేనమామ ప్రొద్బలంతో వేరే ప్రాంతంలో ఉంటున్నట్టు తెలుసుకున్నారు. వివాహం జరిగిన నాలుగు నెలలకే ఆమెకు అన్యాయం చేయడంతో 181కు కాల్ చేసింది. స్పందించిన పోలీసులు డీవీ యాక్ట్ కింద ఐసీడీఎస్ కార్యాలయానికి పంపించారు. తనకు జరిగిన అన్యాయాన్ని ఐసీడీఎస్ కార్యాలయంలో సోషల్ కౌన్సిలర్ స్వరూపరాణికి రాతపూర్వకంగా వివరించింది. ఫిర్యాదు తీసుకున్న ఆమె తక్షణం న్యాయం చేస్తామని పేర్కొన్నారు.

టంగ్ ట్విస్టర్స్

1. Farrell's features fablous food 'n' fantastic fountain fantasies for frolicking, fun-filled festive families.
2. Thomas Tattamus took two T's to tie two tots to two tall trees.
3. The Final Fixing of the Foolish Fugitive

సూక్తి

మానవుడు ఎంత గొప్పవాడు అయితే.. అంత కఠినమైన పరీక్షలు దాటవలసి ఉంటుంది.

నవ్వుల్ నవ్వుల్

సాంబా : వాస్తు తెలిసిన డాక్టరు దగ్గరకు వెళ్లడం తప్పైపోయింది.

లింగం : ఏమన్నాడేంటి?

సాంబా : వాస్తు బాగాలేదు. గుండె వేరే ప్రదేశానికి మార్చమంటున్నాడు.

లింగం : !!!!!!!!

ముళ్లతో ఉండే గులాబీలు ఎవరికి ఏ హానీ చేయవు.. బురదలో పుట్టే కమలం సుగంధ పరిమళాల్నే వెదజల్లుతుంది. కానీ విషపూరితమైన పువ్వులను, చెట్లను చూశారా? ఆ చెట్లను ముట్టుకున్నా, వాటి గాలి పీల్చినా ప్రాణాలు పోవాల్సిందే. అలాంటి విష పూరిత చెట్లతో ఇంగ్లాండ్‌లో 'పాయిజన్' అనే ఓ పూదోట ఉంది. ఆ విశేషాలు..



పాయిజన్ ప్లాంట్స్

పాయిజన్ గార్డెన్‌లోని రకరకాల రంగు రంగుల పూలు ఇంగ్లాండ్ వాసుల్ని రారమ్మని స్వాగతం పలుకుతాయి. కానీ ఆ పూదోట గేటుపై 'ఈ చెట్లు మిమ్మల్ని చంపేస్తాయి' అని రాసుంటుంది. అంతేకాదు గేటు దాటి లోపలికి అడుగు పెట్టగానే 'ఈ పూలను తుంచకూడదు, ముట్టుకోకూడదు, ఇక్కడి గాలి కూడా పీల్చకూడదు. పిల్లలు ఈ చెట్లకు వీలైనంత దూరంగా ఉండాలి' అంటూ పుర్రె గుర్తుతో ఉన్న ఓ బోర్డు ' డేంజర్ ' అంటూ మిమ్మల్ని హెచ్చరిస్తుంది. ఈ పాయిజన్ గార్డెన్‌లో అనేక ఆకర్షణలున్నాయి. ట్రీ హౌస్,



అందమైన ఫౌంటెయిన్లు, గులాబీ, టొపీరియ పూల వనాలు అందరిని ఆకట్టుకుంటాయి. పూదోట మధ్యలో ఉండే వాటర్ కాస్కేడ్ మరో ప్రధాన ఆకర్షణ. ప్రతి సంవత్సరం వేలాది మంది సందర్శకులు ఈ పూదోటను చూడటానికి వస్తుంటారు.

మొక్కలయందు విషపు మొక్కలు వేరు..

దాదాపు 100 విషపూరిత మొక్కలు ఈ పూదోటలో ఉన్నాయి. ఈ మొక్కలున్న చోట ప్రమాద హెచ్చరిక బోర్డుతో పాటు వాటి చుట్టూ కంచె ఉంటుంది. వీటి గురించి వివరాలు తెలపడానికి గైడ్లు ఉంటారు. ఈ విషపూరిత మొక్కలపై పరిశోధనలు కూడా చేస్తుంటారు. వీటిని మెడిసిన్ తయారీలో ఉపయోగిస్తారు. ఈ విషపూరిత మొక్కల గురించి తెలియజేసే పుస్తకాలు ఈ పూదోటలోని బుక్ షాప్‌లో లభిస్తాయి.

ప్రకృతిలో నడక

పూదోటలో వుడ్‌ల్యాండ్ వాక్ బాగుంటుంది. అందమైన ప్రకృతి సాక్షిగా వేవేల వర్ణాల పువ్వుల మధ్యలో వెళ్లడం ఓ మధురానుభూతి. ఈ దారిలోనే ట్రీ హౌస్ ఉంటుంది. ఇది సందర్శకులను ప్రధానంగా ఆకర్షిస్తుంది. చెట్లపై ఉండే ఈ ట్రీహౌస్‌లో ఓ రెస్టారెంట్ ఉంటుంది. చవులూరించే స్థానిక ఆహార పదార్థాలెన్నో ఉంటాయి.





పువ్వుల్లో దాగున్న...

అక్విల్జియా : ఈ మొక్క వేర్లు, విత్తనాలు చాలా విషపూరితమైనవి.

అట్రోపా బెల్లడోన : ఈ మొక్క మరింత విషపూరితమైనది. ఇది చాలా ప్రమాదకరమైన మొక్క. దీని వాసన పీల్చడం వల్ల శ్వాసలో ఇబ్బందులు వస్తాయి. అంతేకాదు హృదయం వేగంగా కొట్టుకుంటుంది.

బ్రగ్స్‌మాన్సియా, డిజిటాలిస్, రిసినస్ కొమ్యునిస్, నక్స్ వొమిక, హెమ్‌లాక్ వంటి మొక్కలు కూడా ప్రమాదకరమైనవే.


పదాలు కనుక్కోండి

w	f	a	k	o	i	x	h	p	k
a	i	b	r	e	l	l	i	m	f
r	z	s	p	i	n	n	i	n	g
t	r	i	c	k	d	l	o	g	q
s	k	s	d	f	p	o	t	k	h

gold
straw
miller
trick
spinning



బొమ్మ గీయండి



జంతర్‌మంతర్

1. సఆక్తి ► ....
2. డిరాబ ► ....
3. వియంష ► ....
4. క్కుఎవ ► ....


జంబ్లింగ్ వర్డ్స్

1. HNTU ► ....
2. MBOB ► ....
3. WODO ► ....
4. DETI ► ....


రంగులు వేయండి



దారి కనుక్కోండి



ఔనా!



వాహనాలకు సరైన పార్కింగ్ దొరకాలని అమెరికాలో 7 శాతం మంది ప్రార్థన చేస్తారు.

చెప్పగలరా?

విరిలో ఉన్నా
కానీ పురిలో లేను
లుప్తంలో ఉన్నా
కానీ గుప్తంలో లేను
వరిలో ఉన్నా
కానీ గిరిలో లేను
అయితే ఇంతకీ
నేనెవర్నో చెప్పగలరా?

జవాబులు

చెప్పగలరా? : వాన

జంతర్‌మంతర్

1. ఆసక్తి 2. రాబడి
3. విషయం 4. ఎక్కువ

జంబ్లింగ్ వర్డ్స్ :

1.HUNT 2.BOMB
3.WOOD 4.TIDE

మీకు తెలుసా?



తేనె తిన్న తర్వాత కేవలం 20 నిమిషాల్లోనే రక్తంలో కలిసిపోతుంది.


కేశబోయిన నాగేశ్వరావు(ఫైల్)


ట్రాక్ఆఫర్‌పై మృతదేహం(ఫైల్)


ఖుర్షీద్ అన్సారీ(ఫైల్)


మోహన్(ఫైల్)

కేటీపీఎస్‌లో వరుస మరణాలు

అధికంగా ఏడోదశ నిర్మాణంలో ● కార్మికుల్లో కలకలం.. పనులు చేసేందుకు వెనుకంజ

కేటీపీఎస్(పాల్వంచ): విద్యుత్ ఉత్పత్తికి కేరాఫ్ అడ్రస్‌గా మారిన పాల్వంచలోని కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్‌లో వరుస మరణాలు కలకలం రేపుతున్నాయి. గడిచిన 15రోజుల్లో కేటీపీఎస్‌లోనే ముగ్గురు మృత్యువాత పడగా కార్మికుల్లో తీవ్రమైన ఆందోళన వ్యక్తమవుతోంది. స్థానిక నిర్మాణ కార్మికులైతే ప్రతిచిన్న విషయాన్ని రాద్ధాంతం చేస్తూ పనులను అడ్డుకుంటారనే ఉద్దేశ్యంతో ఇతర రాష్ట్రాలనుంచి కార్మికులను తీసుకువస్తున్నారు. వారిచేత పగులూరేయీ పనులు చేయించటంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

అధికంగా ఏడోదశలో.. కేటీపీఎస్ ఏడోదశ నిర్మాణంలో ఇప్పటికే ఏడుగురు మృతిచెందారు. వీటికి తోడు కేటీపీఎస్‌లో సాధారణ, బలవన్మరణాల సంఖ్యా పెరుగుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న 20,903 మంది కాంట్రాక్టు కార్మికులను వారు పనిచేసే విద్యుత్ సంస్థల్లో విలీనం చేసుకొన్నారు. కొంత మంది తమపేర్లు జాబితాలో లేవనే కారణంతో ఒత్తిడికి లోనవుతున్నారు. ఈనేపథ్యంలో బొల్లోరుగూడేనికి చెందిన కాంట్రాక్టు కార్మికుడు కేశబోయిన నాగేశ్వరావు తాను పనిచేసే డివిజనల్ ఇంజనీర్ కార్యాలయం ఆవరణలోనే పురుగులమందు తాగి ఆత్మహత్య చేసుకొన్నాడు. కేటీపీఎస్‌లో హైర్ వెహికిల్ డ్రైవర్లుగా పనిచేస్తున్న తమకు విలీన జాబితాలో స్థానం దక్కలేదనే కారణంతో వెంగళరావు కాలనీకి చెందిన సయ్యద్ రఫీ(45) గుండె పోటుతో శనివారం మృతిచెందాడు. గతంలోనే ఐదుగు రు కార్మికులు జాబితాలో పేర్ల కోసం టవర్లు ఎక్కి ఆత్మహత్యాయత్నం చేయగా ముగ్గురు కాంట్రాక్టు కార్మికులు కిరోసిన్, పెట్రోల్ పోసు కొని ఆత్మహత్యాయత్నం చేశారు. ఈఏడాది ఫిబ్రవరి 4వతేదీన కేటీపీఎస్ ఐదోదశ ట్రాక్ ఆఫర్‌పై గుర్తుతెలియని మృతదేహం లభించటం కలకలం రేపింది. విజయనగరం జిల్లాకు చెందిన మోహన్ అనే కాంట్రాక్టు కార్మికుడు బాయిలర్ సమీపంలో టీ తీసువచ్చి స్థానిక కార్మికులకు ఇస్తూ పైనుంచి రేకుపడి మృతిచెందాడు. బిహార్‌కు చెందిన సురేష్‌మాతో అనే కాంట్రాక్టు కార్మికుడు కేటీపీఎస్ ఏడోదశ స్విచ్‌యార్డుకోసం తీసిన గుంతలో పడి మృతిచెందాడు. ఈనెల ఎనిమిదిన బాయిలర్ సమీపంలో క్రేన్ కొక్కెం తగిలిస్తూ ఖుర్షీద్ అన్సారీ అనే కాంట్రాక్టు కార్మికుడు మృతిచెందాడు. ఒడిశాకు చెందిన రిటైర్డ్ కార్మికుడు సీనియర్ ఫిట్టర్ కూడా పైనుంచిపడి మృతిచెందాడు. కేటీపీఎస్ ఏడోదశ నిర్మాణంలో ఇప్పటికే ఏడుగురు మృత్యువాత పడ్డారు. ఈ పరిణామాలతో కేటీపీఎస్‌లో తరచూ ఉత్కంఠ నెలకొంటోంది.

జిల్లా డీసీఈబీ సెక్రటరీగా వెంకటరామయ్య



కొత్తగూడెం అర్బన్: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన డిస్ట్రిక్ట్ కామన్ ఎగ్జామినేషన్ బోర్డు కార్యదర్శిగా కొత్తగూడెం ఎంఈవో పి.వెంకటరామయ్యను నియమిస్తూ జిల్లా విద్యాశాఖాధికారి ఎన్‌సీహెచ్. హయగ్రీవచారి ఉత్తర్వులు జారీ చేశారు. ఆయనతోపాటు మరో 10 మంది ప్రధానోపాధ్యాయులను సభ్యులుగా నియమించారు. ఇక నుంచి జిల్లాలో జరిగే పరీక్షపత్రాల తయారీ తదితర కార్యక్రమాలు చేపడతారు. ఆయన ఎంపిక పట్ల జిల్లా యూటీఎఫ్ అధ్యక్షులు రాజు, కృష్ణ ఎంఈవోను అభినందించారు.

మినీ లోకం



కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్‌గా రాంబాబు

ఖమ్మం అర్బన్: జిల్లా కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్‌గా తుమ్మా రాంబాబు నియమితులయ్యారు.. సోమవారం ఖమ్మంలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు అయితం సత్యం రాంబాబుకు నియామక ఉత్తర్వులు అందించారు. కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నాయకుడు బండి మణి, మైనార్టీ సెల్ నాయకుడు తాజుద్దీన్ పాల్గొన్నారు.


నియామక ఉత్తర్వులు అందుకుంటున్న రాంబాబు

నేడు జిల్లాలో బ్యాంకు ఉద్యోగుల సమ్మె

ఖమ్మం వ్యవసాయం: ప్రభుత్వరంగ బ్యాంకులు, ప్రైవేటీకరణ, విలీనం, నష్టాల్లో ఉన్న బ్యాంకు మూసివేత, నిరర్థకఆస్తులు (ఎన్‌పీఏ) రైటాఫ్‌ను వ్యతిరేకిస్తూ మంగళవారం దేశవ్యాప్తంగా ప్రభుత్వరంగ బ్యాంకు ఉద్యోగులు సమ్మెకు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో జిల్లాలో అన్ని ప్రభుత్వరంగ బ్యాం కుల్లో ఉద్యోగులు ఆందోళనచేయనున్నా రు. వీరికి వివిధపార్టీలు మద్దతు తెలిపాయి. దీం తో బ్యాంకుల్లో సేవలునిలిచిపోనున్నట్లు స్పష్టమవుతోంది. ఉద్దేశ్యపూర్వకంగా ఎగవే తలను నేరంగా ప్రకటించడం, ఎన్‌పీఏల ద్వారా రికవరీ పార్లమెంటరీకమిటీ చేసిన సూచనలను అమలుచేయడం వంటి డిమాండ్లతో కార్పొరేట్ ఎన్‌పీఏల భారాన్ని చార్జీలు పెంచడంద్వారా సామాన్యబ్యాంకు బాధితులపై మోపకూడదని అఖిలభారత బ్యాంకుల ఉద్యోగులసంఘం ప్రకటించింది. బ్యాంకు బ్యూరోవిధానాన్ని రద్దుచేయాలని, మొండిబకాయిల వసూలుకు కఠిన చర్యలు తీసుకోవాలనే డిమాండ్ల నేపథ్యంలో బ్యాంకు ఉద్యోగుల ఆందోళనకొనసాగుతుందని ఉద్యోగసంఘాల నేతలు పేర్కొంటున్నారు. చెక్కు క్లియరెన్స్‌లు ఇతరబ్యాంకు పనులకు కొంత ఆటంకం కలిగే అవకాశాలున్నాయి.

డిమాండ్లన్నీ ఖాతాదారుల కోసమే

చంద్రశేఖర్‌రావు, అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ,

ప్రభుత్వ బ్యాంకుఉద్యోగుల సమ్మె ఖాతాదారుల కోసమే. ఏడుజిల్లాల (నల్లగొండ) రీజియన్ ఎస్‌బీఐ అధికారులసంఘం అసిస్టెంట్ జనరల్‌సెక్రటరీ చంద్రశేఖర్‌రావు అన్నారు. బ్యాంకులకు 12లక్షల కోట్ల ఖాతాదారుల సొమ్ముకట్టాలి. 90శాతం కార్పొరేట్ రంగాలకు చెందినవారే అప్పుతీసుకున్నారు. వారిపేర్లు బయటపెట్టకపోవటం శోచనీయం.

సుప్రీంకోర్టు సీల్డ్‌కవర్‌లోనే పేర్లు ఇచ్చింది. అప్పుతీసుకున్న సొమ్మంతా ఖాతాదారులదే. మొండిబకాయిల వసూలుకు చట్టసవరణచేయాలి. వారి ఆస్తులు జప్తు చేసేందుకు ఇతరచట్టాలు తేవాలి. విదేశీ బ్యాంకులకు లైసెన్స్‌లు ఇవ్వొద్దు.

ఎంఆర్ వ్యాక్సిన్‌ను వంద శాతం అందించాలి

● జిల్లా పరిశీలన అధికారి సునిల్‌సోధీ

జూలూరుపాడు: జిల్లాలో మిజిల్స్ రుబెల్లా వ్యాక్సిన్‌ను గడువులోగా వంద శాతం అందించే విధంగా వైద్య సిబ్బంది కృషి చేయాలని ఎంఆర్ వ్యాక్సిన్ జిల్లా పరిశీలన అధికారి సునిల్‌సోధీ తెలిపారు. సోమవారం మండలంలోని జడలచింత గ్రామాన్ని ఆయన సంద ర్శించారు. ఈ సందర్భంగా ఎంఆర్ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. అనం తరం ఆయన మాట్లాడుతూ.. నిబంధనల ప్రకారం విద్యార్థులకు వ్యాక్సిన్‌ను పంపిణీ చేయాలని జిల్లాలో ఇప్పటి వరకు ఎంఆర్ వ్యాక్సిన్ కార్యక్రమం చక్కగా సాగుతోందన్నా రు. 9 నెలల నుంచి 15 సంవత్సరాల లోపు చిన్నారులందరికీ ఈ వ్యాక్సిన్‌ను అందించా లని తెలిపారు. పాఠశాలు, కళాశాలతో పాటు, అంగన్‌వాడీలలో వ్యాక్సిన్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. వచ్చే నెల 25వ తేదీ నాటికి గుర్తించిన చిన్నారులందరి కీ వ్యాక్సిన్ పంపిణీ చేసే కార్యక్రమాన్ని పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన వైద్య సిబ్బందిని కోరారు. కార్యక్ర మంలో సీహెచ్‌వో పాపయ్య, వైద్యురాలు గీతా, ఫార్మసిస్ట్ శంకర్, ఏఎన్ఎం రాణి పాల్గొన్నారు.


వ్యాక్సిన్ వివరాలు తెలుసుకుంటున్న సునిల్‌సోధీ

ఎన్నికలకు సై!

● సింగరేణిలో 51వేలకుపైగా కార్మిక ఓటర్లు
● సంఘాల మధ్య పొత్తులు కుదిరేనా
● స్వతంత్రంగా పోటీ చేస్తే గెలిచేది ఎవరో

ఆంధ్రజ్యోతి, కొత్తగూడెం: సింగరేణిలో గుర్తింపు ఎన్నికలకు కార్మిక శాఖ పచ్చజెండా ఊపింది. అక్టోబర్ ఐదున ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈనేపథ్యంలో కార్మిక సంఘాలు విజయంపై కన్నేశాయి. సమావేశాలు నిర్వహిస్తూ ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకొంటున్నారు. సింగరేణిలో 51 వేలకు పైగా కార్మిక ఓటర్లున్నారు. ఈ దఫా సంఘాల మధ్య పొత్తు కుదురుతుందా? స్వతంత్రంగా పోటీ చేస్తే ఎవరు గెలుస్తారు? అనే ప్రశ్నలకు కాలమే సమాధానం చెబుతుందని కార్మికులు అంటున్నారు.

రెండు వేల మంది పదవీ విరమణ

సింగరేణి సంస్థలో ఈ నెలాఖరు నాటికి రెండు వేలమంది కార్మికులు పదవీ విరమణ చేయనున్నారు. ప్రస్తుతం 53 వేల మంది కార్మికులు సింగరేణి సంస్థలో పని చేస్తున్నారు. అక్టోబర్ 5వ తేదీ నాటికి విధుల్లో ఉన్న కార్మికులకే ఎన్నికల్లో ఓటు వేసే హక్కు ఉంటుందని ఎన్నికల నోటిఫికేషన్ షెడ్యూల్‌లో ప్రకటించారు. అక్టోబర్ 5వ తేదీన ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ఆగస్టు నెలాఖరునాటికి రెండు వేలమంది కార్మికులు పదవీ విరమణ పొందుతారు. సెప్టెంబర్ నెలలో మరికొంతమంది కార్మికులు పదవీ విరమణ చేయనున్నారు. ఆ కార్మికులకే సింగరేణి గుర్తింపు కార్మికసంఘం ఎన్నికల్లో ఓటు వేసే హక్కును యాజమాన్యం కల్పించనుంది.

ప్రధాన పోటీ వాటి మధ్యే..

సింగరేణిలో 16 కార్మిక సంఘాలున్నాయి. ప్రధానపోటీ మాత్రం ఏఐటీయూసీ, సీఐటీయూ, హెచ్‌ఎంఎస్, బీఎంఎస్, ఐఎన్‌టీయూసీ మధ్యే ఉంటుందని సమాచారం.. ఇప్పటి వరకు ఐదుసార్లు గుర్తింపు కార్మికసంఘం ఎన్నికలు జరిగాయి. వాటిలో మూడుసార్లు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) విజయం సాధించింది. ఒకసారి కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘమైన ఐఎన్‌టీయూసి విజయం సాధించింది. 2012 జనవరి 28వ తేదీన జరిగిన గుర్తింపు కార్మికసంఘం ఎన్నికల్లో టీబీజీకేఎస్ విజయం సాధించి 2016 జూన్ 27 వరకు నాలుగేళ్లపాటు పదవిలో ఉంది. 14 నెలలపాటుగా ఎన్నికలను సింగరేణి సంస్థలో ప్రకటించలేదు. 2003నుంచి 2012 వరకు గుర్తింపు కార్మికసంఘం ఎన్నికల్లో విజయం సాధించిన యూనియన్లకు కేవలం రెండు సంవత్సరాల వరకే కాలపరిమితిని విధించారు. 2012 నుంచి గుర్తింపు కార్మికసంఘానికి నాలుగేళ్లుగా పనిచేసే అవకాశాన్ని కల్పించినట్లైంది.



టార్గెట్ టీబీజీకేఎస్

జాతీయ కార్మికసంఘాలు కొన్ని మిత్రపక్షంగా ఏర్పడిఅధికార పక్షమైన తెలంగాణ బొగ్గుగని కార్మికసంఘాన్ని ఓడించాలని ప్రయత్నాలు చేస్తున్నాయి. తెలంగాణ బొగ్గుగని కార్మికసంఘం కూడా సింగరేణి వ్యాప్తంగా ఉన్న 6 జిల్లాల్లో ఉన్న టీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కలుపుకుని మరోసారి విజయం సాధించాలని ప్రణాళికలను తయారు చేసుకుంటుంది. గత గుర్తింపు ఎన్నికల్లో ఏఐటీయూసీ రెండు ఏరియాల్లో విజయం సాధించగా మరో రెండు ఏరియాలు హెచ్‌ఎంఎస్ విజయం సాధించగా ఐఎన్‌టీయూసీ రెండు ఏరియాలో విజయం సాధించింది. మిగిలిన ఏరియాల్లో తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం గెలిచింది. ఈ ఎన్నికల్లో వారసత్వమే ప్రచారస్త్రం కానుందని సమాచారం.

భారత ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యానాయుడికి హైదరాబాద్‌లో రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో సోమవారం పౌర సన్మానం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఇల్లెందు, పినపాక ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.





భయం..భయంగా

- ఆగని బ్లాస్టింగ్‌లు.. హడలిపోతున్న ప్రజలు
- గాంధీనగర్ సమీంలోనే ఓసీ-4 పేలుళ్లు
- బీటలు వారుతున్న ఇళ్ల గోడలు
- మంచులా కురుస్తున్న దుమ్ము
- హామీని విస్మరించిన సింగరేణి అధికారులు

మణుగూరు: సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలో ఓసీ-4 గనిలో జరుగుతున్న బ్లాస్టింగ్‌లతో పట్టణ ప్రజలు, గాంధీనగర్ పలు కాలనీల వాసులు భయం..భయంగా గడుపుతున్నారు.ఎప్పుడేం జరుగుతుందోనని హడలిపోతున్నారు. బాంబులు పేల్చుతున్న సమయంలో భూప్రకంపణలతో బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నారు. ఎగసి పడుతున్న దుమ్ముధూళితో పరిసర ప్రాంతాలు కలుషితమవుతుండగా.. ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. బ్లాస్టింగ్‌లను ఆపాలని గాంధీనగర్ వాసులు అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో గతంలో భారీ ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. రెండు మాసాల్లో బ్లాస్టింగ్ ఆపేస్తామని సింగరేణి అధికారులు హామీ ఇచ్చారు. ఐదు నెలలు గడుస్తున్నా బ్లాస్టింగ్‌లు యథావిధిగా కొనసాగుతున్నాయి. ఎగసి పడుతున్న దుమ్ముధూళి... బ్లాస్టింగ్ ప్రకంపణలకు బీటలు వారుతున్న ఇళ్లు.. వెరసి మణుగూరు ప్రజలు, కార్మికులు అల్లాడుతున్నారు. సుమారు 40 ఏళ్ల క్రితం సింగరేణి ఆవిర్భావం నుంచి మణుగూరును కాలుష్యం కమ్ముతునే ఉంది. అప్పట్లో ఓసీ గని పట్టణానికి, గ్రామాలకు సుమారు నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉండటం వల్ల ప్రభావం తక్కువగా కనిపించేది. ఓసీ-1తో ప్రారంభమైన ప్రస్థానం... 2, 3, 4 వరకు విస్తరించిన గనులు పట్టణానికి చేరువయ్యాయి. దీంతో బ్లాస్టింగ్‌ల ప్రభావం ఇళ్లపై, ప్రజల ఆరోగ్యంపై చూపుతోంది.


కాలనీల్లో బీటలు వారిన ఇళ్ల గోడలు

ఇళ్లల్లో పరుచుకుంటున్న ధుమ్ము

మణుగూరు పట్టణం సహా గాంధీ, భగత్‌సింగ్, శేషగిరి, సుందరయ్య, శ్రీశ్రీ, అశోక్, ఆదర్శనగర్లు, సమితిసింగారం, కూనవరం, శివలింగాపురం, బాపనకుంట, పాత మణుగూరు, రాజుపేట తదితర గ్రామాలు బ్లాస్టింగ్ బాధిత ప్రాంతాలయ్యాయి. నానాటికీ బ్లాస్టింగ్ తీవ్రత పెరుగుతూ రావడంతో ప్రజల అవస్థలు అన్నీ.. ఇన్నీ కావు. బ్లాస్టింగ్‌ల దుమ్ము ధూళి ఇళ్లల్లో చొరబడుతుండటంతో ఇంటి గోడలు, గదులు సైతం బొగ్గు రంగుకు మారుతున్నాయి. మరోవైపు ఆయా గ్రామాల ప్రజలు శ్వాసకోశ వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నారు. గ్రామాలకు దగ్గరలో బ్లాస్టింగ్‌జోన్లను నిలిపివేయాలి, ప్రజల ఆరోగ్యాలను కాపాడాలంటూ ఉన్నత అధికారులకు సైతం ఎన్ని ఫిర్యాదులు చేసినా.. పట్టించుకోవడం లేదని ఆయా గ్రామాల ప్రజలువాపోతున్నారు. సింగరేణి, కాలుష్య నియంత్రణ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

బీటలు వారుతున్న గోడలు

ఈ బ్లాస్టింగ్‌లతో ప్రధానంగా గాంధీనగర్, పట్టణం, భగత్‌సింగ్‌నగర్, శేషగిరినగర్‌లో ఇళ్ల గోడలు గోడలు బీటలు వారుతున్నాయి. బ్లాస్టింగ్ సమయంలో చిన్నపాటి భూకంపం వచ్చినట్టుగా భూకంపనలు సాధారణమయ్యాయి. గ్రామాలకు ఎన్ని కిలోమీటర్ల దూరంలో గనులుండాలి.. బ్లాస్టింగ్ జోన్లు ఎంత దూరంలో ఉండాలన్న కనీస నిబంధనలను సైతం సింగరేణి అధికారులు తుంగలో తొక్కడమే కారణమని ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి.. తమ ఇబ్బందులను తొలగించే చర్యలు చేపట్టాలని ప్రజలు, ప్రజా సంఘాలు, రాజకీయ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. లేని పక్షంలో ప్రజా పోరాటం తప్పదని హెచ్చరిస్తున్నారు.


బ్లాస్టింగ్ సమయంలో ఎగసిపడుతున్న దుమ్ము

మట్టి వినాయక విగ్రహాలనే పూజించండి

- పంపిణీకి 2500 ప్రతిమల తయారీ: ఏరియా జీఎం నర్సింహారావు

మణుగూరు: గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో అందరూ మట్టి వినాయక విగ్రహాలనే పూజించి.. పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని ఏరియా జీఎం చిలుకూరి నర్సింహారావు అన్నారు. వినాయక చవితి సందర్భంగా సోమవారం అధికారులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పాస్టరాఫ్ ప్యారిస్, సిరామిల్ రంగులతో తయారు చేసిన వినాయక విగ్రహాలతో పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందన్నారు. పర్యావరణ పరిరక్షణపై అందరూ అవగాహన పెంపొందించుకుని.. మట్టి వినాయక విగ్రహాలనే పూజించాలని కోరారు. పర్యావరణ పరిరక్షణ చర్యల్లో భాగంగా సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియా ఆధ్వర్యంలో 2,500 మట్టి వినాయక ప్రతిమలను తయారు చేస్తున్నామని.. వాటిని ప్రజలకు ఉచితంగా పంపిణీ చేస్తామని జీఎం తెలిపారు. సింగరేణి పర్యావరణ విభాగం, సివిల్ విభాగం ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలను తయారు చేస్తున్నారని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు అందరూ సహకరించాలని కోరారు.

ఫ్రంట్‌లైన్ సూపర్‌వైజర్ల పాత్రకీలకం

- మణుగూరు జీఎం నర్సింహారావు

మణుగూరు: ఉత్పత్తి, ఉత్పాదకత, నాణ్యత, రక్షణ విషయాల్లో ఫ్రంట్‌లైన్ సూపర్‌వైజర్ల పాత్ర ఎంతో కీలకమని ఏరియా జనరల్ మేనేజర్ సీహెచ్ నర్సింహారావు అన్నారు. సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలో ఎంవీటీసీలో సోమవారం ఫ్రంట్‌లైన్ సూపర్‌వైజర్లకు శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఆయన మాట్లాడారు. శిక్షణ తరగతుల ద్వారా ఫ్రంట్‌లైన్ సూపర్‌వైజర్లు నైపుణ్యాలను ఇంకా పెంపొందించుకునే అవకాశం ఉందన్నారు. తద్వారా మెరుగైన సేవలందించేందుకు వీలుంటుందన్నారు. కార్మికులు రక్షణతో కూడిన ఉత్పత్తి సాధపైనే దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో ఎస్వోటు జిఎం నారాయణ,ఏరియా రక్షణ అధికారి కే వెంకటేశ్వర్లు, ఎంవీటీసీ మేనేజర్ రజాక్, శిక్షణాధికారి గోపాల్ రెడ్డిలతో పాటు పలువురు అధికారులు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నర్సింహారావు

అర్ధరాత్రి పోలీసుల దాడులను నిలిపివేయాలి: గుమ్మడి

- న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో జేసీకి వినతిపత్రం

కొత్తగూడెం అర్బన్: సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఇల్లెందు, గుండాల, ఆళ్లపల్లి మండలాల్లోని మల్లాపురం, కోటన్ననగర్, బాటన్ననగర్, రావిగూడెం, మైలారం, పోతిరెడ్డిగూడెం, కొమరారం గ్రామాలపై అర్ధరాత్రి ఆళ్లపల్లి, కొమరారం పోలీసులు దాడులు చేయడాన్ని తక్షణమే నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం సీపీఐ (ఎంఎల్) ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య జిల్లా జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందచేశారు. గ్రామాల్లో ఉన్న గిరిజనులపై అర్ధరాత్రి దాడులు నిర్వహించి అజ్ఞాత దళాల వివరాలు తెలపాలని ఆందోళనకు గురి చేస్తున్నారని ఆయన జేసీకి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. న్యూడెమోక్రసీపై టీఆర్ఎస్ ప్రభుత్వం నిర్బంధాన్ని ప్రయోగిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ పోరాటంలో కీలకపాత్ర వహించిన తమ వారిపై పోలీసులు అజ్ఞాత దళాల పేరుతో దాడులు చేస్తూ యుద్ధవాతావరణం సృష్టించడాన్ని ఖండించారు. తక్షణమే దాడులను నిలిపివేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ముద్దా భిక్షం, ఎం. సత్యం, తుపాకుల నాగేశ్వరరావు, ఎన్. రాజు, కే. సురేందర్ తదితరులు పాల్గొన్నారు.


జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

సుప్రీం తీర్పును గౌరవించాలి: ఇఫ్టూ

కొత్తగూడెం అర్బన్: బొగ్గు పరిశ్రమల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కార్మికులకు ఎన్‌సీడబ్ల్యూఏ ద్వార వేతనాలు వర్తింపచేయాలని కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవోలను తక్షణం అమలుచేయాలని సింగరేణి కాలరీస్‌కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి జే. సీతారామయ్య కోరారు. సోమవారం ఇఫ్టూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఎన్‌సీడబ్ల్యూఏ 10వ వేతన ఒప్పందాన్ని అమలు చేసి నిర్ణయించిన వేతనాలు, అలవెన్సులు చెల్లించి సమాన పనికి సమాన వేతనం చెల్లించాలనే సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం జనవరి 19న విడుదల చేసిన జీవోను కాంట్రాక్టు కార్మికులు అంగీకరించడం లేదన్నారు. దేశ వ్యాప్తంగా కాంట్రాక్టు కార్మికులకు సమాన వేతనం, 10వ వేతన ఒప్పంద అమలు కోసం నేషనల్ ప్లాట్‌ఫారం ఆఫ్ కోల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ డి. ప్రసాద్, కోశాధికారి కొండపల్లి శ్రీను, ఆర్. మధుసూధన్‌రెడ్డి, ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు పి. సతీష్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రాష్ట్ర ఇఫ్టూ ప్రధాన కార్యదర్శి సీతారామయ్య

జోనల్ క్రీడలకు సన్నద్ధం కావాలి: ఎంఈవో

అశ్వారావుపేట: పాఠశాలజోనల్ క్రీడలు నిర్వహించేందుకు పీడీలు, పీఈటీలు సన్నద్ధం కావాలని ఎంఈవో కృష్ణయ్య కోరారు. సోమవారం మండల వనరుల కేంద్రంలో పాఠశాలల జోనల్ క్రీడలు నిర్వహణకు అశ్వారావుపేట, దమ్మపేట మండలాలకు చెందిన పీడీలు, పీఈటీలతో సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. 31, సెప్టెంబర్ 1వ తేదీన మండల స్థాయి, 6,7 తేదీల్లో జోనల్‌స్థాయి ఎంపికలు జరుగుతాయన్నారు.

అస్తవ్యస్తంగా భగీరథ పనులు

- ధ్వంసమైన పైపులైన్లు
- గ్రామాలకు నెలలుగా.. నీటి సరఫరా బంద్
- పట్టించుకోని అధికారులు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు

మండల వ్యాప్తంగా జరుగుతున్న పలు రకాల అభివృద్ధి పనుల నిర్మాణాలు అస్తవ్యస్తంగా సాగుతున్నాయి. పలు శాఖల అధికారుల మధ్య సమన్వయం, పర్యవేక్షణ లేక పోవడంతో పనులన్నీ అధ్వానంగా జరుగుతున్నాయని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో పలు గ్రామాలకు నెలలుగా తాగునీటి సరఫరా నిలిచిపోయింది. భగీరథ గుంతలు పూడ్చకపోవడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి.

అశ్వారావుపేట: మండలంలో జరుగుతున్న మిషన్ భగీరథ పనులు అస్తవ్యస్తంగా జరుగుతున్నాయి. ఈ పనుల్లో గ్రామాల్లో గతంలో వేసిన తాగునీటి పథకాల పైపులైన్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. మరమ్మతులు చేపట్టకుండానే భగీరథ పైపులు గుంతల్లో వేసి మట్టితో నింపేశారు. దీంతో మండలంలోని తోగ్గూడెం, రెడ్డిగూడెం, బండారిగుంపు గ్రామాలకు గత ఆరు నెలలుగా తాగునీటి సరఫరా నిలిచిపోవడంతో నానా అవస్థలు పడుతున్నారు.

రోగాల బారిన ప్రజలు

ప్రజలు నెలలుగా చేతిపంపులు, వాగుల్లోని నీటినే వినియోగిస్తూ జబ్బులకు గురవుతున్నారు. ఈ విషయమై గ్రామస్తులు, సర్పంచ్ అనేక మార్లు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని వారు పేర్కొంటున్నారు. నానా ఇబ్బందులు పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదంటూ ఆయా గ్రామాలకు చెందిన కొండరెడ్లు చిప్పల కొమ్మిరెడ్డి, వెంకటరెడ్డి, ఉమ్మల వెంకటరెడ్డి, శ్రీనివాస రెడ్డి, ఏసు రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

రమణక్కపేటకు ఏడాదిగా..

మండలంలోని రమణక్కపేట గిరిజనులది దీనమైన పరిస్థితి. గ్రామంలోకి వెళ్లేందుకు వంతెన మంజూరు కావడంతో నిర్మాణం సమయంలో నారాయణపురం నుంచి వేసిన తాగునీటి పైపులైను ఏడాది క్రితం ధ్వంసమైంది. అప్పటినుంచి ప్రజా ప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎవరు పట్టించుకోవడం లేదని గిరిజనులు వాపోతున్నారు. గ్రామంలో రూ. లక్షలతో నిర్మించిన నీటి పథకం వృధాగా మారిందని, వాగుల్లోనుంచి నీటిని తెచ్చుకొంటున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఖమ్మంపాడులో..

ఖమ్మంపాడు గ్రామానికి విద్యుత్ ఎప్పుడు ఉంటుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి. విద్యుత్ సరఫరా నిలిచిపోతే వారం వరకు పునరుద్ధరించరు. దీంతో మోటార్లు పనిచేయక నీటి సరఫరా జరగడం లేదు. చేతిపంపులు కూడా పనిచేయడం లేదని కూలీ పనులకి వెళ్లొచ్చి చీకట్లో వాగులో నుంచి నీటిని తెచ్చుకుంటున్నామని గ్రామస్థులు వాపోతు న్నారు.

మండలంలోని మారుమూల గ్రామం మొద్దులమాడలోనూ విద్యుత్ సరఫరా నిలచిపోవడంతో రెండు వారాలుగా తాగునీరు సరఫరా లేదు. ఆర్‌డబ్ల్యూఎస్, విద్యుత్ అధికారులు వెంటనే స్పందించి తాగునీరు సరఫరా చేయాలని, విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



రెడ్డిగూడేనికి తాగునీరు రావటంలేదని ఆందోళన చేస్తున్న కొండరెడ్లు



మేకలబండలో వృథాగా నీటి పథకం

మూగ జీవాల మృత్యువాత

ములకలపల్లి: మండలపరిధిలో ఇటీవల మిషన్ భగీరథ పైపులైన్ కోసం అస్తవ్యస్తంగా తీసిన గుంతలు పూడ్చకపోవడంతో.. ఆ గుంతల్లో మూగజీవాలు పడి మృత్యువాతకు గురవుతున్నాయి. కొన్నిరోజుల క్రితం ములకలపల్లి జీవనజ్యోతి పాఠశాల ఎదుట రోడ్డు పక్క తీసిన గుంతలో పశువు పడి, మృత్యువుతో పోరాడుతుండగా, స్థానికులు గమనించి తాళ్లతో కట్టి పైకిలాగారు. మండలంలోని ఇలా ఏదో ఒకచోట మూగజీవాలు భగీరథ గుంతల్లో పడుతున్న సంఘటనలు ఉన్నా.. అధికారులు స్పందించడం లేదని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గుంతలను పూడ్చాలని ప్రజలు కోరుతున్నారు.



మృతి చెందిన గేదె (ఫైల్)

తపాలా ఉద్యోగుల వినూత్న నిరసన

అశ్వారావుపేట టౌన్: జాతీయ సంఘం పిలుపు మేరకు తపాల ఉద్యోగుల సమ్మె సోమవారానికి ఆరో రోజుకి చేరింది. ఉద్యోగులు నోరు మూసుకొని వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తపావారు మాట్లాడుతూ జీడీఎస్ కమిటీ సిఫార్సులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సుబ్రహ్మణేశ్వరరావు, పాశం రామారావు, దుర్వాసరావు, యాకుబ్, ఫైజుద్దీన్ పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న తపాలా ఉద్యోగులు

నాణ్యమైన బియ్యం ఇవ్వండి

తహసీల్దార్‌కు ఎంఈవో, హెచ్‌ఎంల వినతి

దమ్మపేట: పాఠశాలలకు మధ్యాహ్న భోజనానికి సరఫరా చేసే బియ్యం నాణ్యమైనవి ఇవ్వాలని దమ్మపేట తహసీల్దార్ భద్రకాళికి ఎంఈవో లక్ష్మి, పాఠశాలల హెచ్‌ఎంలు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఇప్పటికే ఇచ్చిన బియ్యం వండిన తరువాత అన్నం ముద్దగా ఉంటుందని, దీంతో విద్యార్థులు భోజనానికి ఇంటికి వెళ్తున్నారని వివరించారు. హెచ్‌ఎం జోగయ్య, తదితరులు పాల్గొన్నారు.

శ్మశాన వాటికకు స్థలాన్ని కేటాయించాలి

● కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు రవి

చండ్రుగొండ: జిల్లాలో దళిత వాడల్లో శ్మశాన వాటిక ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వ స్థలాలను కేటాయించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాటం సంఘం (కేవీపీఎస్) జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల రవి డిమాండ్ చేశారు. సోమవారం చండ్రుగొండలో జరిగిన కేవీపీఎస్ మండల మహాసభలో మాట్లాడారు. టీఆర్ఎస్ ప్రభుత్వం దళిత వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నదని ఆరోపించారు. అనంతరం కేవీపీఎస్ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా మిర్యాల మోహన్‌రావు, మండల కార్యదర్శిగా రాయి రాజా, ఉపాధ్యక్షులుగా పీ. నగేష్, ఆర్. నాని, సహాయ కార్యదర్శిగా డి. సీతారాములు, జోగయ్యతోపాటు 11మంది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కే. రాఘవులు, తలారి మధు, నాగరాజు, కీర్తిదాసు, పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై కళాజాతా

చండ్రుగొండ: ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి పనులపై సోమవారం చండ్రుగొండలో తెలంగాణ సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో కళాజాతా నిర్వహించారు. పథకాలపై పలు జానపద గేయాలు, నృత్యాల ద్వారా వివరించారు. మిషన్ కాకతీయ, భగీరథ, తట్టు, రూబెల్లా టీకాలపై విస్తృత ప్రచారం నిర్వహించారు. కళాజాతా బృందాన్ని జడ్పీటీసీ కృష్ణారెడ్డి, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు భోజ్యా నాయక్, గ్రామ శాఖ అధ్యక్షుడు పవన్ కుమార్, ప్రసాద్, సారేపల్లి శేఖర్, కృపాకర్ అభినందించారు. బృందం సభ్యులు కోటేశ్వరరావు, బాలకృష్ణ, వెంకటేశ్వర్లు, వెంకటరావు, కృష్ణ, రమా, డప్పు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

'నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు'

అశ్వారావుపేట టౌన్: గణేష్ మండపాల ఏర్పాట్లల్లో నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవని సీఐ రవికుమార్ హెచ్చరించారు. సోమవారం పోలీస్‌స్టేషన్‌లో మండలంలోని గణేష్ మండపాల నిర్వాహకులతో ఎస్‌ఐ సురేష్‌తో కలిసి సమావేశాన్ని నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ మండపాలు, మైకులు ఏర్పాటుకు అనుమతులు, కమిటీ సభ్యుల వివరాలను స్టేషన్‌లో నమోదు చేయించుకోవాలని సూచించారు. అనంతరం జాగ్రత్తల గురించి కరపత్రాలను నిర్వాహకులకు అందజేశారు.



మాట్లాడుతున్న సీఐ రవికుమార్

శివాలయాల్లో ప్రత్యేక పూజలు

అశ్వారావుపేట రూరల్: అమావస్య, గ్రహణం సోమవారం కావడంతో సోమవారం మండలంలోని శివాలయాలు భక్తులతో పోటెత్తాయి. పట్టణంలోని కోనేరు బజారు శివాలయం, శ్రీ వాసవికన్యకాపరమేశ్వరి, మామిళ్లవారిగూడెం మల్లేశ్వరస్వామి, వినాయకపురంలోని కాశేశ్వరస్వామి వారి ఆలయాల్లో భక్తులు శివునికి ప్రత్యేక పూజలు చేసి, అభిషేకాలు నిర్వహించారు. ఇలాంటి రోజు 35 సంవత్సరాలకొక్కసారి వస్తుందని పండితులు పేర్కొన్నారు.



అశ్వారావుపేట శివాలయంలో..

యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు

● జేడీఏ అబ్జల్ బేగం

చండ్రుగొండ: వరి, పత్తి సేద్యంలో యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని అశ్వారావుపేట ఏడీ అబ్జల్ బేగం సూచించారు. సోమవారం చండ్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మండలాల్లోని వరి, పత్తి పంటలను పరిశీలించారు. వరిలో కాండం తొలిచే పురుగు, అగ్గితెగులు నివారణకు రైతులకు పలు సూచనలు చేశారు. ఆమె వెంట ఏవోలు చటర్జీ, అనూష, ఏఈఓలు నరేష్, శ్రీను ఉన్నారు.



సూచనలు చేస్తున్న దృశ్యం

తహసీల్దార్‌పై గిరిజనుడి ఫిర్యాదు

అశ్వారావుపేట: అశ్వారావుపేట తహసీల్దార్ వెంకటేశ్వర్లు తనను దూషించాడంటూ తోగ్గూడెనికి చెందిన గిరిజనుడు కుర్సం రాజు సోమవారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో పాటు ఐటీడీఏ పీవో, జిల్లా కలెక్టర్, ఆర్డీవోలకు ప్రతులను పంపినట్లు రాజు పేర్కొన్నారు. పొలాల్లోకి బాట కావాలని గ్రామస్తులతో కలసి దరఖాస్తు చేసుకోవడానికి తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లిన క్రమంలో తహసీల్దార్ వెంకటేశ్వర్లు తీవ్రంగా దూషిస్తూ బయటకు పొమ్మన్నారని, ఆంగ్లంలో ఇష్టమొచ్చినట్టు తిట్టారని చర్యలు తీసుకోవాలని రాజు ఫిర్యాదులో పేర్కొన్నారు.

దీనిపై తహసీల్దార్ వెంకటేశ్వర్లును వివరణ కోరగా ఇప్పటికే అతనిపై అనేక ఆరోపణలు ఉన్నాయని, ఈ నేపథ్యంలో అనుమతి లేకుండా నేరుగా వచ్చి కుర్చీతీసుకొని కూర్చోవడంతో లేవమన్నానని, అతనిని ఏ విధంగాను దూషించలేదని పేర్కొన్నారు.

కోళ్లఫారం తొలగించాలని తహసీల్దార్‌కి వినతి

దమ్మపేట: జనావాసానికి సమీపంలో ఉన్న కోళ్ల పారం తొలగించాలని మండలంలోని మొండివర్రె కాలనీకి చెందిన మహిళలు సోమవారం దమ్మపేట తహసీల్దార్ భద్రకాళికి వినతి పత్రం అందజేశారు. కాంగ్రెస్, సీపీఎం ఆధ్వర్యంలో మహిళలు తహసీల్దార్‌ను కలిసి కోళ్లపారం వలన ఈగలు, దోమలు పెరిగాయని, ఫలితంగా వ్యాధులు ప్రబలుతున్నాయని వివరించారు. దీనిపై స్పందించిన భద్రకాళి విచారణ జరిపిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మద్దిశెట్టి సత్యప్రసాద్, సీపీఎం నాయకులు దొడ్డా లక్ష్మీనారాయణ, పిల్లి నాయుడు పాల్గొన్నారు.

'సామూహిక సెలవు' పోస్టర్ ఆవిష్కరణ

అశ్వారావుపేట: కాంట్రిబ్యూషన్ పెన్షన్ స్కీం విధానాన్ని రద్దు కోసం ఉద్యోగులంతా సెప్టెంబర్ ఒకటో తేదీన సామూహిక సెలవుగా నిర్ణయించినట్టు ఉపాధ్యాయ సంఘాల నేతలు తెలిపారు. ఇందులో భాగంగా సోమవారం మండల ఒకరుల కేంద్రం వద్ద ఎంఈవో కృష్ణయ్య, నాయకులు సామూహిక సెలవు గోడ పత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పలు సంఘాల నాయకులు టీ కృష్ణ, రాంప్రసాద్, బిచ్చా, కళ్యాణ్‌బాబు, హరీరాం, టీ శ్రీనివాసరావు, ఎస్ శ్రీను పాల్గొన్నారు.

India's largest trade partner?

FOR ALL COMPETITIVE EXAMS

Current Affairs & GK



A. Ravi Prakash Reddy
Senior Faculty

1. Justice Deepak Mishra, 45th Chief Justice of India, will assume office on…..
1) 27 August 2017 2) 28 August 2017
3) 29 August 2017 4) 30 August 2017
5) 31 August 2017

2. Who is the President of Kenya re-elected for second term in the August 2017 general elections?
1) Uhuru Kenyatta
2) Muhammadu Buhari 3) Jacob Zuma
4) Robert Mugabe 5) None of these

3. Ruth Pfau, popularly known as Pakistan's Mother Teresa has passed away. She hailed from which country?
1) Switzerland 2) South Sudan
3) South Africa 4) Saudi Arabia
5) Germany

4. Name the countries for first time are going to conduct Indra tri-services exercise, involving their armies, navies and the air forces in October 2017 to further ramp up military ties?
1) India and USA 2) India and UK
3) India and Russia 4) India and China
5) India and Japan

5. Usain Bolt announced retirement to athletics recently. He is widely considered to be the greatest sprinter of all time. He belongs to ……
1) Jamaica 2) Kenya 3) Zimbabwe
4) Brazil 5) None of these

6. Who was served as the Returning Officer for the 15th Presidential election held on 17 July 2017?
1) Anoop Mishra 2) Shumsher K. Sheriff
3) Hamid Ansari 4) Sumitra Mahajan
5) None of the above

7. Which of the following lines forms border between North Korea and South Korea?
1) 18th Parallel north
2) 28th Parallel north
3) 38th Parallel north
4) 48th Parallel north
5) None of the above

8. Which of the following statements correct regarding Asian Infrastructure Investment Bank (AIIB)?
1) AIIB started operation after the agreement entered into force on 25 December 2015 and opened for business on 16 January 2016.
2) The Headquarters of AIIB is in Beijing, China.
3) Jin Liqun (China) is currently President of AIIB.
4) AIIB is an multilateral development bank that aims to support the building of infrastructure in the Asia-Pacific region.
5) All of the above

9. Which of the following bank has introduced biometric attendance in the place of the existing system of signing attendance in the attendance register?
1) State Bank of India
2) Punjab National Bank
3) Corporation Bank
4) Bank of India 5) None of these

10. The Senior IAS officer from Gujarat S. Aparna is appointed as Executive Director of the …….
1) World Bank
2) International Monetary Fund
3) World Trade Organisation
4) SAARC 5) None of these

11. Who defeated China's Zulpikar Maimaitiali in the unified WBO Asia Pacific and Oriental Super Middle weight title?
1) Vijender Singh 2) Manoj Kumar
3) Jitender Kumar 4) Gurcharan Singh
5) None of these

12. Match the following?

Author	Book
A. Y.V.Reddy	(i) A Life in Science
B. C.N.R.Rao	(ii) Advice and Descent : My Life in Public Service
C. Arundhati Roy	(iii) Matoshree
D. Sumitra Mahajan	(iv) The Ministry of Utmost Happiness

	A	B	C	D
1)	(i)	(ii)	(iii)	(iv)
2)	(iv)	(iii)	(ii)	(i)
3)	(i)	(iii)	(ii)	(iv)
4)	(ii)	(i)	(iv)	(iii)
5)	(iv)	(i)	(iii)	(ii)

13. The 75th anniversary of the Quit India Movement was observed across the country on ……
1) 7th August 2017 2) 8th August 2017
3) 9th August 2017 4) 10th August 2017
5) None of these

14. The Eighth Mekong-Ganga Cooperation Ministerial Meeting (8th MGCMM) was held on 7 August 2017 in..
1) Manila, Philippines
2) Bangkok, Thailand 3) Hanoi, Vietnam
4) Phnom Penh, Cambodia
5) None of these

15. Find the Arundhati Roy's first novel?
1) The God of Small Things
2) The End of Imagination
3) The Cost of Living
4) The Greater Common Good
5) The Algebra of Infinite Justice

16. Usain Bolt, greatest sprinter, belongs to …..
1) South Africa 2) South Sudan
3) South Korea 4) Sierra Leone
5) None of these

17. World's largest Crude Oil importer?
1) China 2) USA 3) India 4) Japan
5) None of these

18. World's largest Crude Oil exporter?
1) Saudi Arabia 2) Russia 3) Iraq
4) Canada 5) None of these

19. India's largest trade partner?
1) China 2) USA 3) UAE
4) Saudi Arabia 5) None of these

20. NABARD has conferred the 'best performance award' for 2016-17 to which regional rural bank?
1) Andhra Pragathi Grameena Bank
2) Karnataka Vikas Grameena Bank
3) Telangana Grameena Bank
4) Kaveri Grameena Bank
5) None of these

21. Who is the author of book "The Adivasi Will Not Dance"?
1) Arundhati Roy
2) Hansda Sowvendra Shekhar
3) Chetan Bhagat 4) Amitav Ghosh
5) None of these

22. Which state has the highest number of elephants, as per the Elephant census report 2017, released by the Union Ministry of Environment, Forests and Climate Change (MoEFCC)?
1) Karnataka 2) Assam 3) Kerala
4) Tamil Nadu 5) None of these

23. Who is the Union Minister for Environment, Forests and Climate Change?
1) Suresh Prabhu 2) Prakash Javadekar
3) Harsh Vardhan
4) Thawar Chand Gehlot
5) Radha Mohan Singh

24. India's Elephant population as per Elephant Census 2017 released by Union Ministry of Environment, Forests and Climate Change (MoEFCC)?
1) 27,312 2) 37,312 3) 47,312
4) 57,312 5) None of these

25. What is the nation wide campaign to protect elephants, launched by Union Ministry of Environment and Forests on the occasion of World Elephant Day observed on 12th August 2017?
1) Project Elephant
2) Project Heritage Animal
3) Project Gaja Raja 4) Gaj Yatra
5) None of these

26. Which of the following is the India's largest Regional Rural Bank (RRB)?
1) Andhra Pragathi Grameena Bank
2) Prathama Bank
3) Allahabad UP Gramin Bank
4) Maharashtra Gramin Bank
5) Kerala Gramin Bank

27. Mercosur is a sub-regional bloc between countries of which of the following continents?
1) North America
2) South America
3) Africa 4) Asia 5) None of these

28. McMohan Line represents boundary between which following two countries?
1) India and Afghanistan
2) India and Pakistan 3) India and China
4) India and Bangladesh 5) None of these

29. Which company occupies No.1 position in Fortune Global 500 list 2017, which ranks companies by their revenues in 2016?
1) Walmart 2) State Grid
3) Sinopec Group
4) China National Petroleum
5) Toyota Motors

30. How many Indian companies listed in Fortune Global 500 companies list?
1) 6 2) 7 3) 8 4) 9 5) None of these

31. SBI's rank in the Fortune Global 500 companies list?
1) 117 2) 217 3) 317 4) 417
5) None of these

32. Match the following?

Company	Country
A. Toyota Motors	(i) USA
B. Berkshire Hathaway	(ii) Germany
C. Volkswagen	(iii) South Korea
D. Samsung Electronics	(iv) France
E. AXA	(v) Japan

	A	B	C	D	E
1)	(ii)	(iii)	(iv)	(v)	(i)
2)	(iii)	(iv)	(ii)	(i)	(v)
3)	(iv)	(iii)	(i)	(ii)	(v)
4)	(i)	(ii)	(iii)	(iv)	(v)
5)	(v)	(i)	(ii)	(iii)	(iv)

33. First bank to introduce ATM in India was HSBC in…
1) 1957 2) 1967 3) 1977 4) 1987
5) None of these

Answers

1) 2	6) 1	11) 1	16) 5	22) 1	28) 3
2) 1	7) 3	12) 4	17) 1	23) 3	29) 1
3) 5	8) 5	13) 3	18) 1	24) 1	30) 2
4) 3	9) 2	14) 1	19) 1	25) 4	31) 2
5) 1	10) 1	15) 1	20) 2	26) 5	32) 5
			21) 2	27) 2	33) 4

Jobs ఉద్యోగాలు

బిఇసిఐఎల్

బ్రాడ్‌కాస్ట్ ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్ ఇండియా లిమిటెడ్ (బిఇసిఐఎల్) - కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: **42**

- **కంటెంట్ ఆడిటర్**

ఖాళీలు: 1
అర్హత: పీజీ డిప్లొమా(జర్నలిజం/ మాస్ కమ్యూనికేషన్) + విజువల్ మీడియా లేదా న్యూస్ ఏజెన్సీ(ఎఎన్ఐ/ పిటిఐ/ యుఎన్ఐ)ల్లో మూడేళ్ల అనుభవం ఉండాలి. లేదా న్యూస్ ఎడిటర్/ డిప్యూటీ డైరెక్టర్ (న్యూస్) గా పనిచేసి రిటైర్ అయి ఉండాలి.

- **సీనియర్ మానిటర్**

ఖాళీలు: 3
అర్హత: పీజీ డిప్లొమా ఇన్ జర్నలిజం ఉత్తీర్ణత + మీడియా / న్యూస్ ఏజెన్సీల్లో రెండేళ్ల అనుభవం ఉండాలి. లేదా న్యూస్ ఎడిటర్/ అసిస్టెంట్ డైరెక్టర్(న్యూస్) గా పనిచేసి రిటైర్ అయి ఉండాలి.

- **మానిటర్**

ఖాళీలు: 38
అర్హత: గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణత + కంప్యూటర్ పరిజ్ఞానం + ప్రాంతీయ భాషల్లో ప్రావీణ్యం ఉండాలి. పీజీ డిప్లొమా(జర్నలిజం)/డిగ్రీ(జర్నలిజం / మాస్ కమ్యూనికేషన్) పూర్తిచేసినవారికి ప్రాధాన్యం ఉంటుంది.
దరఖాస్తు ఫీజు: రూ.300
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
వెబ్‌సైట్: www.becil.com

సిఎస్ఐఆర్ నెట్

కౌన్సెల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్(సిఎస్ఐఆర్)- నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్(నెట్)కు ప్రకటన విడుదల చేసింది.
విభాగాలు: కెమికల్ సైన్సెస్/ ఎర్త్, అట్మాస్ఫియరిక్/ ఓషన్/ ప్లానెటరీ సైన్సెస్/ లైఫ్ సైన్సెస్/ మేథమెటికల్ సైన్సెస్/ ఫిజికల్ సైన్సెస్
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో ఎమ్మెస్సీ / తత్సమాన పరీక్ష/ ఇంటిగ్రేటెడ్ బిఎస్- ఎంఎస్/ నాలుగేళ్ల బిఇ/ బిటెక్/ బిఫార్మసీ/ ఎంబిబిఎస్ ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: జెఆర్ఎఫ్‌లకు జూలై 1 నాటికి 28 ఏళ్లు మించరాదు. లెక్చరర్‌షిప్‌నకు వయోపరిమితి నిబంధన లేదు.
సిఎస్ఐఆర్ - యుజిసి టెస్ట్ జరిగే తేదీ: డిసెంబరు 17
పరీక్ష కేంద్రాలు: గుంటూరు, హైదరాబాద్
పరీక్ష ఫీజు: రూ.1000(ఒబిసిలకు రూ.500, ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు ఫీజు మినహాయింపు వర్తిస్తుంది.)
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 23 నుంచి
ఫీజు డిపాజిట్‌కు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
ఆన్‌లైన్ దరఖాస్తునకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 16
ఆన్‌లైన్ దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 23
వెబ్‌సైట్: www.csirhrdg.res.in

పీజెటిఎస్ఎయు

హైదరాబాద్, రాజేంద్ర నగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ (పీజెటిఎస్ఎయు)- **అసిస్టెంట్ ప్రొఫెసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: **224**
విభాగాలు: అగ్రికల్చర్ 186(6 పోస్టులను లైబ్రరీ సైన్స్‌కు కేటాయించారు), అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ 22, హోం సైన్స్ 16
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 20
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 29
వెబ్‌సైట్: www.pjtsau.ac.in

బల్బులోని ఫిలమెంటును దేనితో తయారు చేస్తారు?

విద్యుత్

1. విద్యుత్ ప్రవాహం ------
ఎ) సదిశ రాశి బి) అదిశ రాశి
సి) ఎ, బి డి) ఎ, బి లు కావు

2. ఓం, వెబ్ ఓంల మధ్య సంబంధం?
ఎ) 1 W = 10^{10} ab W బి) 1 W = 10^{8} ab W
సి) 1 W = 10^{9} ab W డి) 1 W = 10^{7} ab W

3. మూడు నిరోధాలను శ్రేణిలో కలిపితే ఫలిత నిరోధం R_1, సమాంతరంగా కలిపితే ఫలిత నిరోధం R_2 అయితే R_1 / R_2 విలువ?
ఎ) 3 బి) 9 సి) 1/9 డి) 1/3

4. ఒక ఆదర్శ అమ్మీటర్ నిరోధం?
ఎ) సున్నా బి) అనంతం సి) 1000 W డి) 10 W

5. ఓం నియమం అనువర్తించకూడనిది?
ఎ) ఎసి వలయం
బి) అధిక ఉష్ణోగ్రత ఉన్న వాహకాలు
సి) వాహకాలు డి) అర్థ వాహకాలు

6. ఒక నిరోధం పొడవును రెట్టింపు చేస్తే నిరోధం?
ఎ) సగమవుతుంది బి) రెట్టింపవుతుంది
సి) నాలుగోవంతవుతుంది డి) మారదు

7. ప్రామాణిక నిరోధాలు తయారుచేయడానికి వాడే పదార్థం?
ఎ) రాగి బి) కాన్‌స్టంటన్ సి) వెండి డి) టంగ్‌స్టన్

8. 1 KWH విలువ =
ఎ) 36 x 10^{5} J బి) 36 x 10^{5} ev
సి) 36 x 10^{6} J డి) 36 x 10^{3} J

9. వివిధ సంయోగాలతో రెండు ఫలిత నిరోధాలు 18 W, 4 W . అయితే ఆ నిరోధాలు W లలో
ఎ) 9, 9 బి) 11, 7 సి) 6, 12 డి) 10, 8

10. ఒక వాహకం ద్వారా 0.5 ఆంపియర్ విద్యుత్ ప్రవహిస్తుంది. అయితే ఒక నిముషంలో దాని ద్వారా ప్రవహించిన ఆవేశం?
ఎ) 3C బి) 0.3C సి) 33C డి) 30C

11. విద్యుత్ ప్రవాహం వల్ల అయస్కాంత ఫలితం కలుగుతుందని కనుగొన్నది?
ఎ) మాక్స్‌వెల్ బి) ఆయిర్‌స్టెడ్ సి) ఫెర్మి డి) ఫ్లెమింగ్

12. ప్రేరిత విద్యుచ్ఛాలక బలం దిశను తెలుసుకోవడానికి ఉపయోగించే నియమం?
ఎ) ఆంపియర్ ఎడమచేతి నిబంధన
బి) మాక్స్‌వెల్ నిబంధన
సి) ఫ్లెమింగ్ ఎడమచేతి నిబంధన
డి) ఫ్లెమింగ్ కుడి చేతి నిబంధన

13. స్వయం ప్రేరణ గుణకానికి, అన్యోన్య ప్రేరణ గుణకానికి ఎస్ఐ ప్రమాణాలు వరసగా?
ఎ) హెన్రీ, ఫారడ్ బి) ఫారడ్, ఫారడ్
సి) హెన్రీ, హెన్రీ డి) ఫారడ్ హెన్రీ

14. ఒక తీగచుట్ట నుంచి నిలువుగా వదలిన దండయస్కాంతం తీగచుట్టలో నుంచి కిందికి పడుతోంది. దాని త్వరణం?
ఎ) g కంటే ఎక్కువ బి) g కంటే తక్కువ
సి) g కి సమానం డి) పైవేవీ కావు

15. పాస్ఫర్ - బ్రాంజ్ ధర్మం?
ఎ) యంగ్ గుణకం ఎక్కువ, ధృఢతా గుణకం తక్కువ
బి) యంగ్ గుణకం తక్కువ, ధృఢతా గుణకం ఎక్కువ
సి) యంగ్ గుణకం ఎక్కువ, ధృఢతా గుణకం ఎక్కువ
డి) యంగ్ గుణకం తక్కువ, ధృఢతా గుణకం తక్కువ

16. ఫ్యూజ్ వైర్ ముఖ్య ధర్మాలు
ఎ) తక్కువ నిరోధం, తక్కువ ద్రవీభవన స్థానం
బి) ఎక్కువ నిరోధం, తక్కువ ద్రవీభవన స్థానం
సి) తక్కువ నిరోధం, తక్కువ ద్రవీభవన స్థానం
డి) ఎక్కువ నిరోధం, ఎక్కువ ద్రవీభవన స్థానం

17. 'గాస్' కు సమానమైన విలువ?
ఎ) 10^{4} T బి) 10^{3} T సి) 10^{2} T డి) 10T

18. రెండు ఎలక్ట్రానిక్ పుంజాలు సమాంతరంగా ఒకే దిశలో ఉన్నాయి. అవి
ఎ) వికర్షించుకొంటాయి బి) ఆకర్షించుకొంటాయి
సి) వాటి వేగాలు తగ్గుతాయి
డి) ఎటువంటి అన్యోన్య ప్రభావం ఉండదు

19. అయస్కాంత అభివాహంలో మార్పు ఆగిపోయినపుడు ప్రేరిత విద్యుచ్ఛాలక బలం?
ఎ) తగ్గుతుంది బి) స్థిరం
సి) శూన్యం డి) పెరుగుతుంది

20. సమాంతరంగా షంట్ నిరోధాన్ని కలిపిన గాల్వనోమీటర్‌ను వలయంలో శ్రేణిలో కలిపితే ఆ అమరిక పేరు?
ఎ) వోల్టుమీటరు బి) అమ్మీటరు
సి) మల్టిమీటరు డి) ఓం మీటరు

21. B, H, I ల సంబంధం?
ఎ) $B = u_0H$
బి) $B = u_0 (H + I)$
సి) $B = u_0 I + H$ డి) $B = uH$

22. కండెన్సర్ పలకల మధ్య నిరోధకాన్ని ఉంచితే స్థితి శక్తి?
ఎ) పెరుగుతుంది బి) తగ్గుతుంది
సి) మారదు డి) మారుతుంది.

23. ఒక కండెన్సర్‌లో నిలువ ఉండే శక్తి?
ఎ) QV బి) QC / 2 సి) QV/2 డి) 1/2 CV/2

24. సబ్బు బుడగను ఆవేశ పరిస్తే?
ఎ) వ్యాకోచిస్తుంది బి) సంకోచిస్తుంది
సి) పేలిపోతుంది
డి) ఎటువంటి మార్పునకు లోను కాదు



శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

పోటీ పరీక్షల ప్రత్యేకం - ఫిజిక్స్



25. ఎలక్ట్రాన్ల శక్తిని పెంచాలి అంటే వాటిని -------
ఎ) బాగా ఎత్తునుంచి కిందికి పడవేయాలి
బి) సీసం దిమ్మె ద్వారా పంపాలి
సి) విద్యుత్ పొటెన్షియల్ ద్వారా ప్రయాణం చేయించాలి
డి) అధికంగా వేడిచేయాలి.

26. ఒక వస్తువు ఆవేశానికి, పొటెన్షియల్‌కు గల నిష్పత్తి?
ఎ) వాహకత్వం బి) కెపాసిటెన్స్
సి) ప్రేరకత్వం డి) నిరోధం

27. ఒక సర్పిలాకారపు స్ప్రింగ్ ద్వారా ఏకముఖ విద్యుత్ ప్రవాహాన్ని పంపారు. ఆ స్ప్రింగ్ -----
ఎ) సాగుతుంది బి) గుండ్రంగా తిరుగుతుంది
సి) సంకోచిస్తుంది డి) ఏదీకాదు

28. 100 w, 200V బల్బు నిరోధం ------
ఎ) 200 W బి) 100W సి) 150W డి) 400W

29. మానవుని నిరోధం సుమారు -------
ఎ) 10^{2} W బి) 10^{4} W సి) 10^{5} W డి) 10^{6} W

30. ఒక అర్థ వాహకం ఉష్ణోగ్రతను పెంచినపుడు దాని నిరోధం
ఎ) పెరుగుతుంది బి) తగ్గుతుంది
సి) మారదు డి) పైవేవీ కాదు

31. 3W నిరోధం గల తీగను మూడు సమాన భాగాలుగా కత్తిరించారు. ఆ తరవాత ఈ మూడు భాగాలను వాటి చివరలు కలిసేటట్లు ముడిపెట్టారు. ఈ అనుసంధాన నిరోధం?
ఎ) 3 W బి) 1/3 W సి) 2/3 W డి) 1W

32. శక్మాంతరాన్ని ------తో కొలుస్తారు?
ఎ) అమ్మీటర్ బి) గాల్వనా మీటర్
సి) ఓల్టు మీటర్ డి) కెపాసిటర్

33. మేఘాలలోకి గాలి పటాలను ఎగురవేసి అవి విద్యుదావేశంతో ఉంటాయని నిరూపించిన శాస్త్రవేత్త--------
ఎ) ఆంపియర్ బి) ఆయిర్‌స్టెడ్
సి) ఫ్లెమింగ్ డి) ఫ్రాంక్లిన్

34. రేడియో, టార్చిలైట్, టేపు రికార్డర్లలో ఉపయోగించే ప్రాథమిక ఘటం?
ఎ) వోల్టా ఘటం బి) అనార్ద్ర ఘటం
సి) లెక్లాంచి ఘటం డి) బైక్రోమేట్ ఘటం

35. టెలిగ్రాఫ్‌ల్లో ఉపయోగించే కోడ్?
ఎ) పిన్ బి) BCD సి) మోర్స్ డి) టెలి

36. ఎలక్ట్రిక్ బల్బుల్లో నింపే వాయువు?
ఎ) హైడ్రోజన్ బి) ఆర్గాన్
సి) ఆక్సిజన్ డి) నైట్రోజన్

37. కరెంట్ ప్రయాణించడానికి అది ఏ మార్గాన్ని ఎంచుకొంటుంది?
ఎ) గరిష్ఠ నిరోధం బి) మధ్యస్థ
సి) కనిష్ఠ నిరోధం డి) పైవేవీ కాదు

38. షార్ట్ సర్క్యూట్ అయినపుడు వలయంలో కరెంట్?
ఎ) పెరుగుతుంది బి) స్థిరంగా ఉంటుంది
సి) తగ్గుతుంది డి) చెప్పలేం

39. విశిష్ట నిరోధానికి ప్రమాణం?
ఎ) ఓం/ మీటర్ బి) మో/ మీటర్
సి) ఓం మీటర్ డి) మీటర్ / మో

40. బల్బులోని ఫిలమెంటును దేనితో తయారు చేస్తారు?
ఎ) నిక్రోం బి) టంగ్‌స్టన్
సి) మాంగనీస్ డి) క్రోమియం

41. విద్యుత్ప్రవాహం వల్ల ఉష్ణ ఫలిత అనువర్తనం?
ఎ) విద్యుత్ - ఇస్త్రీ పెట్టె బి) ఇమ్మర్షన్ హీటర్
సి) ఎలక్ట్రిక్ స్టౌ డి) పైవన్నీ

42. విద్యుత్ పని w, కరెంట్ i, నిరోధం R, కాలం t ల మధ్య సంబంధం?
ఎ) $w = iRt$ బి) $w = i^2 R/t$
సి) $w = i^2Rt$ డి) $w = i^2t/R$

43. ఒక విద్యుత్ సాధనం వాటేజ్(P)ను తెలిపే సమీకరణం?
ఎ) $p = vi$ బి) $p = v^2/R$
సి) $p = i^2R$ డి) పైవన్నీ

44. ఇళ్లలోకి సరఫరా చేసే విద్యుత్ పొటెన్షియల్ భేదం?
ఎ) 220v బి) 130v సి) 240v డి) 180v

45. నిత్య జీవితంలో విద్యుత్ శక్తిని కొలిచేందుకు ఉపయోగించే పెద్ద ప్రమాణం
ఎ) వాట్ - గంట బి) కిలోవాట్ - గంట
సి) వాట్ - సెకను డి) జౌల్ / సెకను

46. విద్యుత్ ప్రవాహం వల్ల ఉత్పత్తి అయ్యే ఉష్ణరాశిని కొలిచే సూత్రం?
ఎ) $Q = mst$ బి) $Q = ms/t$
సి) $Q = m/st$ డి) $Q = ms$

47. విద్యుత్ రసాయన తుల్యాంకానికి ప్రమాణాలు?
ఎ) గ్రామ్/ కూలూమ్ బి) గ్రామ్ కూలూమ్
సి) కూలూమ్/ గ్రాం డి) గ్రామ్ / ఆంపియర్

48. విద్యుద్విశ్లేషణం వల్ల కాపర్ సల్ఫేట్ ద్రావణం గాఢత-----
ఎ) పెరుగుతుంది బి) మారదు సి) తగ్గుతుంది
డి) పెరిగి తగ్గుతుంది

49. విద్యుత్ప్రవాహం వల్ల ఏదైనా బిందువు వద్ద ఏర్పడిన అయస్కాంత క్షేత్ర (B) దిశ ఆ బిందువు వద్ద గీసిన ------- దిశలో ఉంటుంది.
ఎ) అభిలంబ రేఖ బి) సరళరేఖ
సి) స్పర్శ రేఖ డి) ఏదీకాదు

50. ప్రాంతీయ ట్రాన్స్‌ఫార్మర్లు------
ఎ) స్టెప్ అప్ ట్రాన్స్‌ఫార్మర్
బి) స్టెప్ డౌన్ ట్రాన్స్‌ఫార్మర్
సి) స్టెప్ అప్, స్టెప్ డౌన్ ట్రాన్స్‌ఫార్మర్
డి) ఏదీ కాదు

సమాధానాలు

1) బి	9) సి	17) ఎ	25) సి	34) బి	43) డి
2) సి	10) డి	18) బి	26) బి	35) సి	44) సి
3) బి	11) బి	19) సి	27) సి	36) బి	45) బి
4) ఎ	12) డి	20) బి	28) డి	37) సి	46) ఎ
5) డి	13) సి	21) బి	29) సి	38) ఎ	47) ఎ
6) బి	14) బి	22) బి	30) బి	39) సి	48) బి
7) బి	15) ఎ	23) ఎ	31) బి	40) బి	49) సి
8) ఎ	16) బి	24) ఎ	32) సి	41) డి	50) బి
			33) డి	42) సి	

ఉద్యోగాలు

డిఎంఇ

ఆంధ్రప్రదేశ్‌లోని డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డిఎంఇ) - **అసిస్టెంట్ ప్రొఫెసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 198
విభాగాలు: అనాటమీ/ ఫిజియాలజీ/ ఫార్మకాలజీ/ మైక్రోబయాలజీ/ ఎమర్జెన్సీ మెడిసిన్/ ట్రాన్స్‌ఫ్యూజన్ మెడిసిన్
అర్హత: (ఎమ్మెస్/ ఎండి)(అనాటమి)/ఎంబిబిఎస్ + ఎమ్మెస్సీ (మెడికల్ అనాటమీ) + పిహెచ్‌డి(మెడికల్ అనాటమీ)/ (ఎమ్మెస్సీ + డిఎస్సీ)(మెడికల్ అనాటమీ)/ ఎండి(ఫిజియాలజీ)/ ఎంబిబిఎస్ + ఎమ్మెస్సీ (ఫిజియాలజీ)/ (ఎమ్మెస్సీ+ పిహెచ్‌డి)(మెడికల్ ఫిజియాలజీ)/ ఎండి(బయోటెక్నాలజీ/ మైక్రో బయాలజీ/ ఎంబిబిఎస్ + ఎమ్మెస్సీ(బ్యాక్టీరియాలజీ/ మెడికల్ బ్యాక్టీరియాలజీ) + పిహెచ్‌డి(మెడికల్ బ్యాక్టీరియాలజీ) ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: జూలై 1 నాటికి 40 ఏళ్లు మించరాదు
ఎంపిక: అకడమిక్ మెరిట్ లిస్ట్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.1000
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా కానీ పర్సనల్‌గా గానీ కింది చిరునామాకు పంపుకోవాలి.
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 4
చిరునామా: Director of Medical Education, AP, Vijayawada
వెబ్‌సైట్: www.dme.ap.nic.in

అడ్మిషన్స్

టాటా మెమోరియల్ హాస్పిటల్

టాటా మెమోరియల్ హాస్పిటల్ - కేన్సర్ పేషెంట్లకు క్లినికల్ కేర్ & సైకో సోషల్ కేర్ అందించేందుకు ఉద్దేశించిన **'పేషెంట్ నేవిగేటర్ సర్టిఫికెట్ కోర్స్'**కు దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు కాల వ్యవధి: ఆరునెలలు
కోర్సు ఫీజు: రూ.18,000
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25
వెబ్‌సైట్: https://tmc.gov.in

యూనివర్సిటీ ఆఫ్ లక్నో

యూనివర్సిటీ ఆఫ్ లక్నో - **ఎంబిఎ** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది
కోర్సు విభాగాలు: ఫైనాన్స్ & కంట్రోల్/ హెచ్‌ఆర్& ఐఆర్/ ఇంటర్నేషనల్ బిజినెస్/ మార్కెటింగ్
అర్హత: 50 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణ.
ఎంపిక: క్యాట్ 2017 స్కోరు ద్వారా
ఆసక్తిగల అభ్యర్థులు ముందుగా క్యాట్ 2017కు దరఖాస్తు చేసుకొని ఆ తరవాత లక్నో యూనివర్సిటీకి దరఖాస్తు చేసుకోవాలి.
క్యాట్ రిజిస్ట్రేషన్: సెప్టెంబరు 20 వరకు
క్యాట్ 2017 ఎగ్జామ్: నవంబరు 26
యూనివర్సిటీకి దరఖాస్తు చేసుకోవడానికి ఆఖరు తేదీ: 2018 జనవరి 31
వెబ్‌సైట్: www.lkouniv.ac.in

ఐఐటిబి - మోనాష్

ముంబైలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటిబి), ఆస్ట్రేలియా మెల్‌బోర్న్‌లోని మోనాష్ యూనివర్సిటీ ఉమ్మడిగా నిర్వహిస్తున్న 'ఐఐటిబి - మోనాష్ రీసెర్చ్ అకాడమీ - **పిహెచ్‌డి ప్రోగ్రామ్**నకు దరఖాస్తులు కోరుతోంది.
విభాగాలు: సైన్స్/ టెక్నాలజీ/ కంప్యూటర్ సైన్స్/ ఐటి/ ఇంజనీరింగ్/ హ్యూమానిటీస్/ సోషల్ సైన్సెస్/ డిజైన్ / మేథమెటిక్స్
అర్హత: ఫస్టు క్లాస్ మార్కులతో పీజీ/ బిఎస్సీ/ బిఇ/ బిటెక్ పూర్తిచేసి ఉండాలి. గేట్/ జిఆర్ఇ/ సిఎస్ఐఆర్- నెట్ / జామ్ ఎగ్జామ్స్‌లో అర్హత పొందినవారికి ప్రాధాన్యం ఉంటుంది.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
వెబ్‌సైట్: www.iitbmonash.org

భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో..

ఐసీయూ సేవలు షురూ..!

● పది బెడ్లు, రెండు వెంటిలేటర్ల ఏర్పాటు ● చెస్ట్ ఫిజీషియన్, ఇద్దరు ఈఎన్టీ, పాథాలజిస్టుల రాక

భద్రాచలం: రోగులకు అత్యవసర సేవలు అందించే విధానంలో కీలకమైన ఇంటెన్సివ్ కేర్ యూనిట్(ఐసీయూ) భద్రాచలం ఏరియా వైద్యశాలలో పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చింది. ఇందు కోసం పది బెడ్లు, రెండు వెంటిలేటర్లతో ప్రత్యేక ఐసీయూ విభాగాన్ని ఏర్పాటు చేశారు. ప్రతీ నిత్యం ఐసీయూలో ఉన్న రోగుల పరిస్థితిని పరిశీలించేందుకు నిపుణులైన వైద్యులు, సిబ్బందిని నియమించారు. వీరి ద్వారా ఐసీయూలో చేరిన రోగులకు మెరుగైన వైద్య చికిత్స అందించనున్నారు. ఐసీయూలో రోగులకు వైద్యసేవలందించేందుకు నిరంతర ఆక్సిజన్ కాన్‌సన్‌ట్రేటర్స్, మానిటర్లతోపాటు అత్యవసర పరిస్థితుల్లో రోగులకు ఇచ్చేందుకు ఇంఫ్యూజన్ పంప్స్, మందులు అందుబాటులో ఉన్నాయి. ఇందుకోసం రెండు వెంటిలేటర్లు ఇప్పటికే ఏరియా వైద్యశాలకు చేరుకున్నాయి. వాటిని మూడు రోజుల్లో ఐసీయూ యూనిట్‌లో ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడుతున్నారు. ఐసీయూ విభాగంలో రహదారి ప్రమాదంలో తలకుగాయాలైన వారు, విషం తీసుకున్న వారు, పాముకాటు, తరచూ ఫిట్స్ వచ్చే వారు, కోమాలో ఉన్న వారికి కూడా చికిత్స అందించనున్నారు. ప్రైవేట్ వైద్యశాలల్లో రూ.15 వేల నుంచి రూ.50 వేల వరకు వసూలు చేసే ఐసీయూ చికిత్స.. భద్రాచలం ఏరియా వైద్యశాలలో ఉచితంగా రోగులకు అందించనున్నారు. ఇందుకోసం అధునాతన వైద్య పరికరాలు ఐసీయూలో ఏర్పాటు చేయడంతో ఇది రోగులకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఏరియా వైద్యశాల వైద్యులు పేర్కొంటున్నారు. ఐసీయూలో చికిత్స పొందుతున్న రోగుల పరిస్థితిని ఎప్పటికప్పుడు బంధువులకు తెలిపేందుకు కౌన్సెలింగ్ గదిని సైతం ఏర్పాటు చేశారు.



ఐసీయూలో చికిత్స పొందుతున్న రోగులు

ఛెస్ట్ ఫిజీషియన్, ఈఎన్టీ, పాథాలజిస్టు..

భద్రాచలం ఏరియా వైద్యశాలలో ఛెస్ట్ ఫిజీషియన్‌గా డాక్టర్ కొప్పుల తులసి సోమవారం నుంచి రోగులకు అందుబాటులో ఉండనున్నారు. ఆస్తమా, అలర్జీ, టీబీ, శ్వాసకోశ సంబంధిత వ్యాధులకు చికిత్స అందించనున్నారు. ఎన్‌ఆర్‌హెచ్‌ఎం నుంచి ఈఎన్టీ వైద్యుడిగా డాక్టర్ త్రినాథ్, రూరల్ పబ్లిక్ సర్వీస్ కింద ఈఎన్టీ వైద్యుడు డాక్టర్ కల్యాణ వరప్రసాద్, పాథాలజిస్టుగా డాక్టర్ పావని రోగులకు అందుబాటులో ఉండనున్నారు. వీరు ఇప్పటికే ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్‌కు రిపోర్టు చేశారు.

మత్స్యకారుల అభివృద్ధికి..

రూ.29కోట్లు మంజూరు: కలెక్టర్



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్, తదితరులు

ఆంధ్రజ్యోతి, కొత్తగూడెం: జిల్లాలోని మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం రూ.29 కోట్లు మంజూరు చేసిందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు వెల్లడించారు. సోమవారం సుజాతనగర్ మండల కేంద్రంలో మత్స్యకారులకు చేప పిల్లల ఉచిత సరఫరాపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హజరైన కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో 53 మత్స్యకార సహకార సంఘాల్లో 2,896 మంది సభ్యులుగా నమోదైనట్లు చెప్పారు. వారం రోజుల్లో చేపపిల్లల పంపిణీ కార్యక్రమాన్ని చేపడతా మన్నారు. ఇందుకు సంబంధించి మత్స్యశాఖ, పశు సంవర్ధకశాఖ, సొసైటీ డైరెక్టర్ ఇతర రాష్ట్రాల్లో పర్యటించి చేపపిల్లలు పెంచుతున్న కేంద్రాలను పరిశీలిస్తారన్నారు. చేప పిల్లలకు కావాల్సిన ఆహారాన్ని 75శాతం రాయితీతో ప్రభుత్వమే అందచేస్తుందని తెలిపారు. జిల్లాలో 152 చిన్న, 87 శాఖ పరమైన చెరువులు ఉన్నాయన్నారు. చెరువుల విస్తీర్ణం ఆధారంగా చేప పిల్లలను పంపిణీచేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అనంతరం వివరాలతో కూడిన మత్స్యశాఖ కరపత్రాన్ని విడుదలచేశారు. ఈ స మావేశంలో జిల్లామత్స్యశాఖ అధికారి బుచ్చి బాబు, సుజాతనగర్, సింగభూపాలెం గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు, మత్స్య సహకారం సంఘం అధ్యక్షుడు చంద్రయ్య, డైరెక్టర్ నాగే శ్వరరావు, డీసీసీబీ డైరెక్టర్ వీరహను మంత రావు, ఆత్మ చైర్మన్ పిచ్చిరెడ్డి పాల్గొన్నారు.

రైస్ మిల్లుపై కలెక్టర్‌కు ఫిర్యాదు

సుజాతనగర్ మెయిన్‌రోడ్డు పక్కన ఉన్న రైస్‌మిల్లుపై స్థానికులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. మిల్లు నుంచి వచ్చే కాలుష్యం, దుమ్ముతో అనారోగ్య సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని, రక్షణ ఏర్పాట్లు చేయకపోవడంతో పరిస్థితి తీవ్రంగా ఉందని చెప్పారు. పరిశీలిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు.

దేవస్థానం కాటేజీలకు 12 శాతం జీఎస్టీ!

భద్రాచలం: భద్రాద్రి దేవస్థానానికి చెందిన కాటేజీలకు సైతం జీఎస్టీ విధించడం సోమవారం నుంచి ప్రారంభమైంది. దేవస్థానంలో 26 కాటేజీలు ఉండగా.. వాటిలో రూ.1500 అద్దె ఉన్న కాటేజీలకు 12 శాతం చొప్పున జీఎస్టీ వసూలు చేయనున్నారు. దీంతో గతంలో రూ.1500 వసూలు చేసిన కాటేజీకి అదనంగా మరో రూ.180 జీఎస్టీ రూపంలో వసూలు చేయనున్నారు. అలాగే రూ.1100 వసూలు చేసే కాటేజీలు, డబుల్‌రూములపై అదనంగా రూ.132 జీఎస్టీ కింద వసూలు చేయనున్నారు. మిగిలిన వెయ్యి రూపాయల లోపు అద్దె ఉన్న కాటేజీలకు జీఎస్టీ పన్ను వర్తించదు.

దేవస్థానంలోకి కొత్తగా ముగ్గురు పండితులు..

దేవస్థానానికి కొత్తగా ముగ్గురు వేద పండితులను అధికారులు నియమించారు. శుక్ల యజుర్వేద పండితుడిగా దామెర నరసింహాచార్యులు, అధర్వ వేద పండితులుగా మల్లూరి రవికుమార్ శర్మ, కృష్ణ యజుర్వేదం పండితుడిగా వేనూర్తుల ఆంజనేయ వరప్రసాద శర్మలను నియమించారు. వారు వేద పండితులుగా బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు దేవస్థానంలో ఐదుగురు పండితులు ఉండగా.. ప్రస్తుతం ఆ సంఖ్య ఎనిమిదికి చేరింది.

‘తాలిపేరు’ గేట్ల దించివేత

చర్ల: తాలిపేరు ప్రాజెక్టు గేట్లను అధికారులు సోమవారం దించేశారు. ప్రాజెక్టు ఎగువ ప్రాంతంలో కురిసిన వర్షాలతో ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు పోటెత్తడంతో అధికారులు ప్రాజెక్టు గేట్లను ఎత్తేసిన విషయం తెలిసిందే. కాగా.. ఆదివారం రాత్రి నుంచి ప్రాజెక్టులోకి ఇన్‌ఫ్లో పూర్తిగా తగ్గిపోయింది. పరిస్థితిని అంచనా వేసిన అధికారులు సోమవారం గేట్లను పూర్తిగా దించేశారు. ప్రాజెక్టు వద్ద ప్రస్తుత నీటి మట్టం 72.10 మీటర్లు ఉంది.



ఉపరాష్ట్రపతిని కలిసిన మంత్రి తుమ్మల





ఖమ్మం కలెక్టరేట్: ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా హైదరాబాద్ వచ్చిన వెంకయ్యనాయుడును మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం కలిశారు. ఈ సందర్భంగా ఇరువురూ తమ అనుబంధాలను మననం చేసుకున్నారు. ఇదే సందర్భంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం, తమిళనాడు మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్యను కూడా రాజ్‌భవన్‌లో మంత్రి తుమ్మల కలిశారు.

నాడు భద్రాద్రిలో..! నేడు బాసరలో..!!

● గర్భగుడిలోనే చోరీలు జరిగిన వైనం ● రాష్ట్రంలో ఏడాది కాలంలో రెండు ఘటనలు

భద్రాచలం: భక్తులకు ఏదైనా సమస్య, కష్టం వచ్చినా ఆలయాల్లోని దేవుని వద్దకు వచ్చి తమ మొర వినిపించి ఆదుకొమ్మంటారు. కానీ.. ప్రస్తుత పరిస్థితుల్లో ఆలయాల్లో కొలువు దీరిన దేవుళ్లకే రక్షణ లేకుండాపోతోంది..! రాష్ట్రంలో ఏడాది కాలంలో చోటు చేసుకున్న రెండు సంఘటనలు ఇందుకు అద్దం పడుతున్నాయి. గత ఏడాది ఆగస్టు 19న భద్రాచలంలోని రామయ్య ఆలయంలో స్వామివారి నిత్య కల్యాణంలో వినియోగించే సీతమ్మ మంగళసూత్రం, లక్ష్మణస్వామి పతకం మాయమయ్యాయి. దేవాదాయ శాఖ, పోలీసు అధికారులు విచారణల నేపథ్యంలో అనూహ్యంగా ఆ రెండు ఆభరణాలు బీరువాలోనే లభించడం గమనార్హం. ఈ సంఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. కాగా.. ఏడాది తరువాత మరోసారి బాసర దేవస్థానంలో ఉత్సవ విగ్రహం మాయమై, తిరిగి బీరువాలోనే లభించడం గమనార్హం. భద్రాద్రి దేవస్థానంలో చోటు చేసుకున్న సంఘటనలో ఆభరణాలు మాయమవడానికి బాధ్యులెవరనే విషయంపై వేసిన విచారణ కమిటీ నివేదిక అటకెక్కగా.. పోలీసు శాఖ సైతం ఈ సంఘటనపై నోరు మెదపకపోవడం పట్ల భక్తుల నుంచి ఆక్షేపణలు వ్యక్తమయ్యాయి. ఈ సంఘటనను మసిపూసి మారేడుకాయ చేసి ఇక్కడ ఏమి జరగలేదని అప్పటి దేవస్థానం ఈవో రమేష్‌బాబు ప్రకటించారు. ఆభరణాల మాయం ప్రత్యక్ష ఘటనలో బాధ్యులను రాష్ట్రస్థాయిలో కీలకంగా వ్యవహరిస్తున్న ఇద్దరు ప్రముఖులు రక్షించారనే ప్రచారం ఉంది. ఈ సంఘటనతో భక్తుల మనోభావాలు దెబ్బతిన్నా.. దేవాదాయ శాఖ అధికారులు ప్రభుత్వం ఏమీ జరగలేదంటూ చేతులు దులుపుకోవడం పట్ల సర్వత్రా ఆక్షేపణలు వ్యక్తమయ్యాయి. కాగా.. బాసరలో అమ్మవారి విగ్రహం మాయమై 24 రోజుల తరువాత లభ్యమైంది. రాష్ట్రంలోని రెండు ప్రధాన దేవస్థానాల్లో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోవడం పట్ల భక్తులు విస్మయానికి గురవుతున్నారు. ఇకనైనా ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం, దేవాదాయ శాఖ చర్యలు చేపట్టాలని భక్తులు కోరుతున్నారు.



భద్రాద్రిలో మాయమై లభ్యమైన ఆభరణాలు (ఫైల్)

అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్యాధికారిగా అర్షియా

కొత్తగూడెం టౌన్: పాత కొత్తగూడెం వైద్యాధికారిగా ముహమ్మద్ అర్షియా మహబీన్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. పార్ట్ టైమ్ వైద్యాధికారిగా కొనసాగుతున్న స్వచ్ఛిత కొనసాగనున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ అర్షియా మాట్లాడారు. మురికివాడల ప్రజలకు వైద్య సేవలందించే అవకాశం రావడ సంతోషంగా ఉందన్నారు. ఉద్యోగుల సహకారంతో ప్రజలకు మరింత చేరువై పూర్తి బాధ్యతతో విధులు నిర్వర్తిస్తానన్నారు. అర్బన్ హెల్త్ సెంటర్స్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పొన్నెకంటి సంజీవరాజు, తోటి ఉద్యోగులు పుష్పగుచ్ఛమిచ్చి ఆమెను అభినందించారు.



కొత్తగూడెంలో ప్రదర్శన నిర్వహిస్తున్న విద్యార్థులు

ఉపకారవేతనాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని

కలెక్టరేట్ ముట్టడి

- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన
- జాయింట్ కలెక్టర్‌కు వినతి

కొత్తగూడెం అర్బన్: విద్యార్థుల ఉపకార వేతనాలు, ఫీజు రియంబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం విద్యార్థులు కలెక్టరేట్‌ను ముట్టడించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లిక్కిబాలరాజు మాట్లాడారు. విద్యార్థుల భవిష్యత్‌తో చెలగాటం ఆడితే ప్రభుత్వానికి పతనం తప్పదన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం అమలు చేయాలన్నారు. మూడేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఫీజు బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఫీజుల బకాయిలు సకాలంలో విడుదల చేయకపోతే ఆందోళనలు నిర్వహిస్తామన్నారు. అనంతరం జాయింట్ కలెక్టర్ రాంకిషన్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు మడకం సతీష్, నాయకులు అజిత్, మంగీలాల్, కృష్ణార్జున, సత్య ప్రసాద్, శివ, శ్రీను, శశి తదితరులు పాల్గొన్నారు.


జేసీకి వినతిపత్రం ఇస్తున్న సంఘం ప్రతినిధులు

సినిమాలు

కొత్తగూడెం

- దుర్గా: ఫిదా
- పూర్ణ: జయ జానకీ నాయక
- పరమేశ్వరి: లై
- విశ్వరూప: ఆనందోబ్రహ్మ
- మహేశ్వరి: నేనే రాజు.. నేనే మంత్రి

పాల్వంచ

- వెంకటేశ్వర జయ జానకీ నాయక
- వేణుగోపాల్ నేనే రాజు.. నేనే మంత్రి
- శాంతి లై

ప్రధాన ఆసుపత్రి

సూపరింటెండెంట్
డాక్టర్ జనార్దన్ 8008553195
మంగళవారం డ్యూటీ డాక్టర్
రూబీజాక్సన్

గ్యాస్ సమాచారం

కొత్తగూడెం ఇండియన్ గ్యాస్ గోడౌన్ నుంచి 21న గ్యాస్ బుక్ చేసుకున్న వారికి 28న సిలిండర్ అందజేస్తారు.
గ్యాస్ ఆన్‌లైన్ బుకింగ్
9848824365

రైతు బజార్ ధరలు

కిలోకి (రూ.ల్లో)			
టమోట	50	క్యాబేజీ	35
పచ్చిమిర్చి	30	ఉల్లిగడ్డలు	35
వంకాయ	40	(రైతుబజారు)	
బెండకాయ	30	గోరుచిక్కుళ్లు	30
కాకరకాయ	30	చామగడ్డ	50
బోడకాకర	120	అలుగడ్డ	20
బీరకాయ	25	క్యారెట్	70
దొండకాయ	20	తెల్లవంకాయ	40
చిక్కుళ్లు	40	తోటకూర	3
దోసకాయ	15	కొత్తిమీర	20
సొరకాయ	15	చుక్కకూర	3
		బచ్చలకూర	3

పోలీస్ సమాచారం

- డీఎస్పీ 9440795310
- వన్‌టౌన్ సీఐ 9440795314
- టు టౌన్ సీఐ 9440904304
- త్రీ టౌన్ సీఐ 9440904305
- ఓఎస్‌డీ 9440795302

స్థానికులకు ఉపాధి కల్పించండి

- సీతారాంపట్నం వాసుల వినతి

పాల్వంచ టౌన్: దశాబ్దాలుగా విద్యుత్ ఉత్పత్తి చేస్తున్న కేటీపీఎస్ కర్మాగారం ద్వార వచ్చే కాలుష్యాన్ని భరిస్తున్న స్థానికులకు కేటీపీఎస్ కర్మాగారంలో ఉపాధి అవకాశాలు కల్పించాలని సీతారాంపట్న వాసులు కోరారు. పాల్వంచ ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారి ప్రతినిధిగా మానస అకాడమి డైరెక్టర్ ప్రభుకుమార్ మాట్లాడారు. 1962లో కేటీపీఎస్ నిర్మాణానికి సీతారాంపట్న వాసుల భూములు తీసుకొని ఉద్యోగాలిస్తామన్న నాటి అధికారుల మాటలు నీటి మూటలుగానే మిగిలాయన్నారు. ఈ ప్రాంత వాసులకే 70శాతం ఉద్యోగాలివ్వాల్సి ఉండగా ఐదు శాతం కూడ దక్కడం లేదన్నారు. ఇంత కాలుష్యాన్ని భరిస్తూ రోగాల బారిన పడుతున్నారని ఆవేదన చెందారు. సీఎస్ఆర్‌పాలసీ ద్వారా నేటి వరకు రూ. 500 కోట్ల అభివృద్ధి పనులు నిర్వహించాల్సి ఉన్నా కేవలం రూ. 3. 7కోట్లు మాత్రమే ఖర్చు చేశారన్నారు. ఇప్పటికైనా కాలుష్య ప్రభావిత ప్రాంతాలైన సీతారామపట్నం, కరకవాగు, గట్టాయిగూడెం, బొల్లోయిగూడెం, ప్రశాంత్‌నగర్‌కాలనీ, వెంగళరావుకాలనీ, పునుకుల, పుల్లాయిగూడెం, సూరారం గ్రామాల వారికి నిర్మాణ కార్మికులుగానైన అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. దీనిపై సంస్థ సీఎండీ ప్రభాకర్, ఎమ్మెల్యే జలగం వెంకటరావు, కలెక్టర్, ఎస్పీ, జాయింట్ కలెక్టర్‌తోపాటు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో (నామ ప్రసాదరావు, జి. కుమారి, బి.జానమ్మ, కే.రాణి, కే.సుజాత, కే.లలిత, పి.రాము, నామ నరేష్‌తోపాటు గ్రామస్థులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుకుమార్

ఆలిండియా ఎలక్ట్రిసిటీ ఫెడరేషన్ జాతీయ కార్యదర్శిగా కిరణ్

- పలువురి అభినందనలు


కిరణ్‌ను అభినందిస్తున్న వజీర్

కేటీపీఎస్(పాల్వంచ): సీఐటీయూ అనుబంధ ఆలిండియా ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జాతీయ కార్యదర్శిగా పాల్వంచకు చెందిన ఎన్.వెంకటేశ్వర్లు(కిరణ్) ఎంపికయ్యారు. కేటీపీఎస్‌లో ఫోర్‌మెన్‌గా పనిచేస్తున్న కిరణ్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్(యూఈఈయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నారు. హైదరాబాద్‌లో మూడురోజుల పాటు జరిగిన జాతీయ మహాసభల్లో చివరి రోజు నిర్వహించిన ఎన్నికల్లో కిరణ్‌కు స్థానం లభించింది. పశ్చిమబెంగాల్, కేరళ, త్రిపుర విద్యుత్ సంస్థలతో పాటు కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం లభించినట్టైంది. కిరణ్ ఎన్నికతో కేటీపీఎస్‌లో సీఐటీయూ అనుబంధ యూఈఈయూ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయీస్ యూనియన్(1535) రాష్ట్ర అధ్యక్షుడు ఎంఏ వజీర్‌తో పాటు ఉపాధ్యక్షుడు కొర్రా వెంకట్ నాయక్ కిరణ్‌ను అభినందించారు. విద్యుత్ రంగంలో ఆయనకున్న విశేష అనుభవం వల్లే జాతీయ కార్యదర్శి పదవి లభించిందని సీఐటీయూ, సీపీఎం పట్టణ కార్యదర్శులు గూడెపూరి రాజు, దొడ్డా రవికుమార్ తెలిపారు.

ఇది రైతు వ్యతిరేక ప్రభుత్వం: అయిలయ్య

జూలూరుపాడు: తెలంగాణ ప్రభుత్వం రైతు వ్యతిరేకమైనదని, టీఆర్ఎస్ ప్రభుత్వ విధానాలతో రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సీపీఎం జిల్లా కార్యదర్శి కాసాని అయిలయ్య ఆరోపించారు. సోమవారం జూలూరుపాడులో జరిగిన ఆ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. గిట్టుబాటు ధర కల్పించాలని అడిగిన రైతులకు సంకెళ్ళు వేసి జైలుకు పంపించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. గత ప్రభుత్వాల హయాంలో లేనంతగా అవినీతి విలయతాండవం చేస్తోందన్నారు. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ వంటి పథకాలు రైతులకు, ప్రజలకు ఉపయోగపడవని, అవి కేవలం అధికారులు, కాంట్రాక్టర్ల కమిషన్‌లకే ఉపయోగపడుతున్నాయని విమర్శించారు.ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి యాసా కొండలరావు, సీపీఎం మండల అధ్యక్షుడు చీమలపాటి బిక్షం, నాయకులు బి.ధర్మా, గార్లపాటి వెంకటి తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి అయిలయ్య

సాదాబైనామాలకు పట్టాలు అందజేయాలి

- తెలంగాణ రైతుసంఘం ప్రదర్శన
- కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత

సుజాతనగర్: సాదా బైనామాలకు భూ పట్టాలు అందచేయాలని తెలంగాణ రైతుసంఘం ప్రతినిధులు కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతుకు సోమవారం వినతిపత్రాన్ని అందచేశారు. సంఘం జిల్లా కార్యదర్శి కున్సోత్ ధర్మా నాయకత్వంలో సుజాతనగర్‌లో జరిగిన జిల్లా మత్స్యకారుల సమావేశానికి హజరైన కలెక్టర్ వద్దకు ర్యాలీగా చేరుకుని ఈ మేరకు వినతిని అందించారు. 2014 జూన్ రెండో తేదీ వరకు తెల్లకాగితపు లావాదేవీలన్నింటికీ పట్టా హక్కుపత్రాలు ప్రకటనతో రైతులంతా మీసేవలో సాదాబైనామాల కోసం ఆన్‌లైన్ చేశారని సుజాతనగర్ మండలంలో ఆరు వేలమందికి పట్టాలు ఇవ్వాల్సి ఉండగా.. అందరికీ రాలేదన్నారు. రైతులకు భూ పట్టాలు రాక, పాస్ పుస్తకాలు లేక బ్యాంకులు రుణం ఇవ్వడం లేదని ప్రైవేట్ అప్పులు చేసి అధిక వడ్డీలకు రైతులు బలవుతున్నారని ఆయనకు వివరించారు. ఉపాధిహామీ పనులకు వెళ్లిన కూలీలకు కూలీ డబ్బులు ఇవ్వడం లేదని తక్షణమే కూలీలకు డబ్బులు విడుదల చేయాలని కలెక్టర్‌కు విన్నవించారు. ఈ కార్యక్రమంలో సుజాతనగర్ రైతు సంఘం నాయకులు గూని అప్పారావు, బచ్చలకూర శ్రీను, సిరిగిరి మురళీ తదితరులు పాల్గొన్నారు.



ప్రదర్శన, కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

వ్యాధి నిరోధకశక్తి పెంచడానికే టీకాలు: డాక్టర్ శ్రీధర్

కొత్తగూడెం అర్బన్: విద్యార్థుల్లో వ్యాధి నిరోధకశక్తిని పెంచడానికే ఎంఆర్ టీకాలు వేస్తున్నామని రేగళ్ల పీహెచ్‌సీ వైద్యుడు శ్రీధర్ తెలిపారు. లక్ష్మీదేవిపల్లి మండలం ఇందిరానగర్‌లో సోమవారం విద్యార్థులకు ఎంఆర్‌టీకాలు చేశారు. తొలుత గ్రామంలో విద్యార్థులు ప్రదర్శన నిర్వహించారు. ఎంఆర్‌టీకాల కార్యక్రమాన్ని మండల విద్యాశాఖాధికారి పి. వెంకటరామయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడారు. విద్యార్థులంతా టీకాలు వేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ మేరీ, కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్ వెంకటేశ్వరరావు, హెచ్‌ఎం మేకల జ్యోతిరాణి, శౌరీ, ఇన్నయ్య, ఎస్‌ఎంసీ చైర్మన్ అనిల్, అంగన్‌వాడీ టీచర్లు విజయ, అంజలి తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవాల ఔన్నత్యాన్ని కాపాడాలి

- డీఎస్పీ శ్రీనివాసులు
- గణేష్ కమిటీలతో సమావేశం

పాల్వంచ టౌన్: గణేష్ నవరాత్రుల ఔన్నత్యాన్ని కాపాడుతూ కార్యక్రమాలు నిర్వహించాలని పాల్వంచ డీఎస్పీ శ్రీనివాసులు సూచించారు. సోమవారం వర్తక సంఘ భవనంలో పట్టణ, మండల గణేష్ ఉత్సవ నిర్వాహక కమిటీలకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. మండపాల వద్ద వినిపించే పాటల్లో భక్తిభావం ఉండాలని, పేరడీలతో రిమిక్స్‌లు వినిపించవద్దన్నారు. ఏర్పాట్లలో తప్పని సరిగా నిబంధనలు పాటించాలన్నారు. పోలీస్ అనుమతితోపాటు మైకు, విద్యుత్ అధికారుల పర్మిషన్ తీసుకోవాలన్నారు. అపశ్రుతులకు తావు లేకుండా చేసుకోవాలని సూచించారు. మండప నిర్వాహకులు రోజువారి బాధ్యతలు తీసుకునే వారి వివరాలు తమకు అందించాలన్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చూడాలన్నారు. నిమజ్జన సమయాలు ముందుగానే తెలపాలని సూచించారు. అనంతరం తహషిల్దార్ గనియా మాట్లాడుతూ కమిటీలో అనుభవం గల వ్యక్తులను కనీసం ఇద్దరు మహిళలు ఉండే విధంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ రూరల్ ఎస్‌ఐలు,కరుణాకర్, సత్యనారాయణ, ట్రాఫిక్ ఎస్‌ఐ రాజు, మునిసిపల్ టౌన్‌ప్లానింగ్ సూపర్‌వైజర్ శ్రీనివాస్, విద్యుత్ ఏఈ, వర్తక సంఘం కన్వీనర్ చలువాది ప్రకాష్, జేవీ. కృష్ణారెడ్డి, పి. కృష్ణ, పూసల నరహరి, రమణమూర్తినాయుడు పాల్గొన్నారు.

సుజాతనగర్: వినాయకచవితి ఉత్స వాలకు అనుమతులు తప్పకుండ తీసుకోవాలని సుజాతనగర్ ఎస్‌ఐ సేనాపతి శ్రీకాంత్ సూచించారు. సోమవారం ఆయన మాటా ్లడుతూ గణేష్ ఊరేగింపు, నిమజ్జనం సంద ర్భాల్లో డీజే వాడకం నిషేధమన్నారు. నిబం ధనలను అతిక్రమిస్తే 290, 188, శబ్ధ కాలు ష్య నియంత్రణ చట్టం ప్రకారం కేసులు నమో దు చేస్తామన్నారు. డీజే వినయోగదారులు, ఆపరేటర్లపై కఠిన చర్యలు తీసు కుంటామన్నారు. ఉత్సవ కమిటీలు విద్యుత్ శాఖ, పోలీస్‌శాఖ అనుమతి తీసుకోవాలన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీనివాసులు



హాజరైన ఉత్సవ కమిటీ సభ్యులు



కుప్పలుగా మొక్కలు

హరితహారం మొక్కలు నిష్ప్రయోజనమవుతున్నాయి. సీతంపేటబంజర నుంచి గోల్కొండ, రెడ్డిపాలెం వెళ్లే రోడ్డులో కుప్పలుగా కనిపిస్తున్నాయి. దిక్కూ,మొక్కూ లేకుండా పడిఉన్నాయి. అధికారుల అలసత్వంతో ఎండిపోయే దశకు చేరుకున్నాయి.

- సుజాతనగర్

పర్యావరణ రక్షణకు కమిటీలు సహకరించాలి

పాల్వంచ టౌన్: వినాయక నవరాత్రోత్సవాల్లో ఈ సారైనా మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసి పర్యావరణ పరిరక్షణకు ఉత్సవకమిటీలు సహకరించాలని పర్యావరణ రక్షణ ప్రేమికులు కోరుతున్నారు. రసాయనాల మిళిత విగ్రహాల ఏర్పాటు.. నిమజ్జన సమయంలో వాటి ద్వార జలాలు కాలుష్యం అవుతున్నాయని ప్రభుత్వం, పలు స్వచ్ఛంద సంస్థలు, పర్యావరణ వేత్తలు చెప్తున్నప్పటికీ ఆచరణ, అమలులో నిరాశే ఎదురువుతోంది. గణపతి నవరాత్రి ఉత్సవాలకు వాడ వాడలా వినాయక మండపాలు ఏర్పాటు చేసి భారీస్థాయి వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసేందుకు నిర్వాహకులు ఆలోచిస్తున్నారు. నీటి కాలుష్య నివారణకు వినాయక ఉత్సవ కమిటీలు మట్టి వినాయక విగ్రహాలతో ఉత్సవాలు నిర్వహించాలని పలువురు కోరుతున్నారు.



అమ్మకానికి సిద్ధంగా రసాయన మిళిత విగ్రహాలు

పర్సు పోగొట్టుకున్న మహిళలు

జూలూరుపాడు: డ్వాక్రా డబ్బులను చెల్లించేందుకు బ్యాంకుకు వచ్చిన ఒక మహిళ తన పర్సును పోగొట్టుకున్న సంఘటన సోమవారం ఏపీజీవీబీ బ్యాంకులో జరిగింది. బాధిత మహిళ లక్ష్మి కథనం మేరకు వీరభద్రాపురం ప్రియదర్శిని గ్రూపునకు సంబంధించి డబ్బులను చెల్లించేందుకు సాలెం సుజాతతో కలిసి బ్యాంకులోకి వచ్చింది. వోచర్ రాసే క్రమంలో తన చేతిలోని పరుసును బల్లపై ఉంచింది. వోచర్ రాసిన అనంతరం బ్యాంకు సమీపంలోని జిరాక్స్ దుకాణం వద్దకు వెళ్లారు. పర్సు మరిచిపోవడాన్ని గమనించారు. వెంటనే బ్యాంకులోకి వచ్చి చూడగా అప్పటికే పర్సును ఎవరో అపహరించారు. దీంతో బాధిత మహిళలు లబోదిబోమన్నారు. పర్సులో ఆరు వేల నగదు, ఆరు తులాల వెండి పట్టీలు, ఐదు తులాల మొలతాడు ఉన్నట్లు బాధితురాలు తెలిపారు. వ్యవసాయ పెట్టుబడుల కోసం వెండి సామగ్రిని పెట్టి డబ్బులు తీసుకెళ్దామని వచ్చినట్టు తెలిపారు. ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేస్తామన్నారు.

పోలీసుల దాడి గుట్కాల స్వాధీనం

కొత్తగూడెం క్రైం: పట్టణంలోని పెద్దబజారులో రహస్యంగా గుట్కాలు విక్రయిస్తున్నట్టు అందిన సమాచారం మేరకు త్రీటౌన్ పోలీసులు సోమవారం దాడి చేసి గుట్కాలను పట్టుకున్నారు. వీటి విలువ సుమారు రూ. 30వేలు చేస్తుందని, గుట్కాలు అమ్ముతున్న జి. రంగారావుపై కేసునమోదు చేసి ప్యాకెట్లును స్వాధీనం చేసుకున్నట్లు త్రీటౌన్ ఎస్‌ఐ శ్రీను తెలిపారు.

డ్రైవర్ కుటుంబాన్ని ఆదుకోవాలని సీఈకి వినతి

కేటీపీఎస్(పాల్వంచ): పాల్వంచ కేటీపీఎస్ ఐదోదశలో హైర్ వెహికిల్ డ్రైవర్‌గా పని చేస్తూ ఇటీవల మృతిచెందిన రఫీ కుటుంబాన్ని ఆదుకోవాలని ఏఐటీయూసీ, పలు కార్మిక సంఘాల నాయకులు కేటీపీఎస్ ఐదు,ఆరు దశల చీఫ్ ఇంజనీర్ మూర్తిని కోరారు. ఈమేరకు సోమవారం స్థానిక యూనియన్ కార్యాలయంలో సమావేశం అనంతరం సీఈకు వినతిపత్రం సమర్పించారు. ముగ్గురు కుమార్తెలు, ఐటీఐ పూర్తిచేసిన కుమారుడు ఉన్న రఫీపైనే కుటుంబం ఆధారపడిందని, పెద్దదిక్కును కోల్పోయి ఆ కుటుంబం వీధినపడే ప్రమాదం ఉందని రఫీ కుమారుడికి కేటీపీఎస్‌లో సీఎల్‌గా అవకాశం కల్పించాలని కోరారు. హైర్‌వెహికిల్ డ్రైవర్లకు కూడా విలీన జాబితాలో స్థానం కల్పించాలని కోరారు. ఈసందర్భంగా రఫీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో హెచ్-64 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీ దుర్గాఅశోక్, 327,సీఐటీయూ, 1535, టీఎన్‌వీకేఎస్, బీఎంఎస్ నాయకులు పాల్గొన్నారు.



సీఈకి వినతిపత్రం అందజేస్తున్నదృశ్యం

ఇంజనీర్ రంగయ్యకు నివాళి

కేటీపీఎస్(పాల్వంచ): పాల్వంచ కేటీపీఎస్‌లో అడిషనల్ డివిజనల్ ఇంజనీర్‌గా పనిచేస్తూ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన రంగయ్య చిత్రపటం వద్ద సోమవారం జెన్కో డైరెక్టర్ రాధాకృష్ణ నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. విధి నిర్వహణ పట్ల అంకితభావం కలిగిన ఇంజనీర్లు మృతిచెందటం సంస్థకు లోటన్నారు. కేటీపీఎస్ చీఫ్ ఇంజనీర్ జాటోత్ సమ్మయ్య నేతృత్వంలో జరిగిన ఈకార్యక్రమంలో ఎస్‌ఈలు, ఎల్లయ్య, హాతీరామ్, నరసింహ, జయరామ్, దేశ్యా, డీఈలు గిరిబాబు, లలిత, నాయకులు బీమ్యా, పీవీ రావు, రామకృష్ణజాదవ్, ప్రవీణ్ కుమార్, రవి, వినోద్,వెంకట నారాయణ, క్రాంతికుమార్, రఘువీర్ పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం

కొత్తగూడెం టౌన్: గాంధీపథం చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు చింతల చెర్వు గెర్షోమ్ పుట్టినరోజు సందర్భంగా రామవరం వనందాస్‌గడ్డ పేదలకు సోమవారం అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జన్మదినం సందర్భంగా పురస్కరించుకుని వృథా ఖర్చులు చేయకుండా పేదలకు అన్నదానం, ఆర్థిక సహాయం చేయాలని సూచించారు. అలాంటి వారికి శుభాలు కలుగుతాయన్నారు.అనంతరం భోజన పొట్లాలు అందిచారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు జ్ఞాన వినోదిని, పప్పుల లక్ష్మీ, ఎర్నస్ ఫీబా, ఎలిజబెత్ ఫీబా, ఎఫ్రాయిమ్ తదితరులు పాల్గొన్నారు.



ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి యోగాలో సూపర్ సీనియర్స్ విభాగంలో ద్వితీయ స్థానం కైవసం చేసుకుని, జాతీయస్థాయికి ఎంపికైన గుమలాపురం సత్యనారాయణను అభినందిస్తున్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు.

- కొత్తగూడెం సాంస్కృతికం

గ్రీవెన్స్‌లో అధికారులే పాల్గొనాలి

జూలూరుపాడు: ప్రజా సమస్యల పరిధిరం కోసం నిర్వహిస్తున్న గ్రీవెన్స్ కార్యక్రమంలో మండల అధికారులు కచ్చితంగా పాల్గొనాలని, ప్రజాసమస్యల పరిష్కారానికి కృషిచేయాలని, కొన్ని శాఖల అధికారులు హాజరు కాకుండా తమ సిబ్బందిని పంపడం మానుకోవాలని తహసీల్దార్ జక్కని స్వర్ణ సూచించారు. జూలూరుపాడులోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన గ్రీవెన్స్‌లో విద్యార్థులు, యువకులు తహసీల్దార్‌ను కలిసి తాము ఆదాయ, కులధ్రువీకరణ పత్రాల కోసం దరఖాస్తులు చేసి నెలలు గడిచినా మంజూరు చేయలేదని, గురువారం పీజీ కౌన్సిలింగ్ ఉందని, వాటిని మంజూరు చేయాలని కోరారు. గ్రీవెన్స్‌కు తరుచూ ఫారెస్ట్, సెర్ప్, ఈజీఎస్, ఆర్‌డబ్ల్యూఎస్, ఆర్‌అండ్‌బీ, సాక్షరభారత్, పంచాయతీ రాజ్‌కు చెందిన అధికారులు తరుచూ గైర్హాజరు అవుతున్నారని, ఆ వివరాలను ప్రతివారం కలెక్టర్‌కు పంపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి.భారతి, ఎంఈవో జి.వెంకట్, ఐసీడీఎస్ సూపర్ వైజర్ నాగమణి, ఆరోగ్య మిత్ర రాధాకృష్ణ, వసతి గృహ అధికారి అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.



గ్రీవెన్స్‌లో పాల్గొన్న వివిధ శాఖల అధికారులు

మునిసిపాలిటీ 'పారిశుధ్య విభాగం' సమాచారం

1. కమిషనర్ రవిబాబు(ఫిర్యాదుల కోసం)	9849905883
2. మేనేజర్ నూరల్‌నజీబ్ (ఫిర్యాదు కోసం)	7702007775
3. రవీందర్ శానిటరీ ఇన్‌స్పెక్టర్	9666104016
4. శ్రీనివాస్ (1 నుంచి 12 వార్డులు)	9849667031
5. అంజాద్ (13 నుంచి 24 వార్డులు)	9290769614

ఇల్లెందు సినిమాలు

కళాంజలి - లై
లలిత్ కళామందిర్ - జయ జానకి నాయక
శ్రీ సీతారామ - నేనే రాజు నేనే మంత్రి

అందుబాటులో ఉండటం లేదు

రాఘబోయినగూడెం సర్పంచ్ రాముపై వెలసిన పోస్టర్లు ● పోలీసులకు ఫిర్యాదు

ఇల్లెందురూరల్: ఇల్లెందు మండలం రాఘబోయినగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ కునుసోత్ రాము ప్రజలకు అందుబాటులో ఉండటంలేదని కొందరు గుర్తు తెలియని వ్యక్తులు పంచాయతీలోని అనేక గ్రామాల్లో వందలకొద్ది వాల్‌పోస్టర్లు వెలిశాయి. సర్పంచ్‌లు పదవీకాలం మొత్తం అందుబాటులో ఉండటంలేదని, ఇల్లెందు పట్టణంలో నివాసం ఏర్పరుచుకొని ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నారని, పంచాయతీకి ఎంపీ, ఎమ్మెల్యే మాదిరిగా వస్తున్నారని, గత సర్పంచ్ మాదిరిగానే పనిచేస్తున్నారని, ఫోన్ చేసిన ఎత్తడంలేదని గ్రామ పంచాయతీ ప్రజలు అనుకుంటున్నారని వాల్‌పోస్టర్లల్లో రాసి గ్రామాల్లోని గోడలకు, ప్రధాన కేంద్రాల్లో, కిరాణ షాపులకు, ఇళ్లకు అంటించారు. ప్రజల ఓట్లతో గెలిచి ప్రజలకు సహకరించడంలేదంటూ వాల్‌పోస్టర్లలో పంచాయతీ ప్రజల పేరిట అంటించారు. విషయం తెలుసుకున్న సర్పంచ్ కునుసోత్ రాము వాల్‌పోస్టర్లను అంటించిన వారిని శిక్షించాలని ఇల్లెందు పోలీసులకు ఫిర్యాదు చేశారు.


పోస్టర్

ఓర్వలేకే ఆరోపణలు: సర్పంచ్ రాము

పంచాయతీలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే తనపై ఆరోపణలు చేస్తున్నారని రాఘబోయినగూడెం సర్పంచ్ కునుసోత్ రాము ఆరోపించారు. సోమవారం బోటిగుంపు గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా రాఘబోయినగూడెం పంచాయతీ అభివృద్ధికి దూరంగా ఉండేదని తాను గెలిచిన తర్వాత నాలుగేళ్ల కాలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానన్నారు. తాగునీరు, రోడ్లు, ఇతర మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా పనిచేస్తున్నానని వివరించారు. సుమారు రూ. నాలుగు కోట్లతో అభివృద్ధి పనులు పంచాయతీలో జరుగుతున్నాయని గతంలో ఏ సర్పంచ్ చేయని అభివృద్ధిని తన హయాంలో చేశానని పేర్కొన్నారు. తను చేస్తున్న అభివృద్ధిని చూసి సహించలేని కొందరు దుండగులు దొంగల్లాగా అర్ధరాత్రి అసత్య ఆరోపణలతో కరపత్రాలు వేయడం మానుకోవాలని హితవు పలికారు. ఈ సమావేశంలో ఎన్డీ నాయకులు కిన్నెర నర్సయ్య, బుర్ర వెంకన్న, ఎంపీటీసీ ఎర్రమ్మ, వార్డు సభ్యులు భద్రయ్య, సొసైటీ డైరెక్టర్ వెంకన్న, కల్లోజు శ్రీనివాస్, బజారి, రమణయ్య, సుధాకర్, వెంకటనర్సు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సర్పంచ్ రాము

జిల్లా టీఆర్ఎస్వీ నేత నవీన్‌కు మంత్రి ఈటల అభినందన

ఇల్లెందురూరల్: టీఆర్ఎస్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు పడిదల నవీన్‌ను రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి ఈటల రాజేందర్ అభినందించారు. తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న నవీన్ టీఆర్ఎస్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడిగా ఎంపిక కావడంపట్ల మంత్రి ఈటల అభినందనలు తెలిపారు. జిల్లాలో విద్యార్థి విభాగాన్ని బలోపేతం చేయాలని నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం నాయకులు మెరుగు కార్తీక్, ఎండీ. రబ్బాని, బషీర్, కళ్యాణ్‌లోథ్, సురేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.


నవీన్‌ను అభినందిస్తున్న మంత్రి ఈటల

'తప్పుల తడకలతో ఉద్యోగాల ప్రకటన'

ఇల్లెందుటౌన్: ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన ఉద్యోగాల ప్రకటన తప్పుల తడకలతో కూడుకొని ఉందని ఎస్‌ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కాళంగి హరికృష్ణ ఆరోపించారు. సోమవారం ఇల్లెందులోని సంఘ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి గోల్కొండకోట నుంచి చేసిన ఉద్యోగాల ప్రకటన నిరుద్యోగుల్లో గందరగోళం సృష్టించిందన్నారు. నిరుద్యోగులను మభ్యపెట్టకుండా ఏ ఏ శాఖలో ఎన్ని ఖాళీలున్నాయో తక్షణమే ప్రకటించాలన్నారు. నిరుద్యోగులకు భరోసా ఇచ్చి ఆదుకునే విధంగా ప్రకటనలు చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు పలువురు నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న హరికృష్ణ

క్రమబద్ధీకరణకు స్పందన కరవు

- పంపు కనెక్షన్లకు అతి తక్కువ దరఖాస్తులు
- 2,000 పైచిలుకు అక్రమ కనెక్షన్లు..!
- విస్తృత ప్రచారం నిర్వహించినా.. ఫలితం శూన్యం

ఇల్లెందుటౌన్: ఇల్లెందు పట్టణంలోని వివిధ వార్డుల్లో ఉన్న అక్రమ నీటి కనెక్షన్లను క్రమబద్ధీకరించుకునేందుకు మునిసిపల్ అధికారులు, పాలకవర్గం ఇచ్చిన గడువు తేదీ ముగిసినప్పటికీ స్పందన కరువైంది. సోమవారం సాయంత్రం వరకు అక్రమ కనెక్షన్ల క్రమబద్ధీకరణ కోసం దరఖాస్తులు చేయాలని లేని ఎడల తొలగిస్తామని మునిసిపల్ అధికారులు నోటీసులు జారీ చేసి మైక్ ప్రచారం చేసినప్పటికీ అంతగా స్పందన లేకపోవడంతో మునిసిపల్ అధికారులు లబోదిబోమంటున్నారు.

భారీగా అక్రమ కనెక్షన్లు

ఇల్లెందు పట్టణంలో వివిధ వార్డుల్లో భారీగా అక్రమ పంపు కనెక్షన్లు పెద్దఎత్తున ఉన్నట్లు మునిసిపల్ అధికారులు గుర్తించి నోటీసులు జారీ చేశారు. సుమారు 2వేల పైచిలుకు అక్రమ పంపు కనెక్షన్‌లు ఉన్నట్లు గుర్తించి అధికారులు నివ్వెరపోయారు. అయితే ఇటీవల మునిసిపల్ కౌన్సిల్ సమావేశంలో క్రమబద్ధీకరణ కోసం ప్రత్యేకంగా తీర్మానం చేసి ఫీజులను రూపొందించారు. కమర్షియల్, నాన్ కమర్షియల్, బీపీఎల్ వారిగా క్రమబద్ధీకరణ చేసుకునేందుకు తీర్మానం చేసి రుసుములు నిర్ణయించారు. కమర్షియల్ కనెక్షన్‌కు రూ. 10,200, 3/4 సైజుగల పంపుకు 19,200 పంపు పేరు మార్పిడి కోసం 225, కమర్షియల్ కనెక్షన్ 1/2 సైజుగల పంపుకు 22,600, అదే విధంగా బీపీఎల్ పంపు కనెక్షన్‌కు రూ. 4700 చొప్పున రేట్లు నిర్ణయించారు.

విస్తృతంగా ప్రచారం

దీనిపై వారం రోజులుగా పట్టణంలో ఆటోద్వారా మైక్‌తో విస్తృత ప్రచారం చేపట్టారు. వాడవాడలా తిరుగుతూ అక్రమ కనెక్షన్లు క్రమబద్ధీకరించుకోవాలని విస్తృత ప్రచారం నిర్వహించారు. అయినప్పటికీ అక్రమ కనెక్షన్‌లు ఉన్న వారు మునిసిపల్ కార్యాలయానికి వచ్చి వివరాలు తెలుసుకొని వెలుతున్నారే తప్ప క్రమబద్ధీకరణ కోసం ఎలాంటి దరఖాస్తులు చేసుకోవడం లేదంటూ అధికారులు పేర్కొంటున్నారు. దరఖాస్తు గడువు సోమవారంతో ముగిసినప్పటికీ కేవలం అతికొద్ది దరఖాస్తులు మాత్రమే అందాయని మునిసిపల్ అధికారులు పేర్కొన్నారు. ఇంకా దరఖాస్తులు వచ్చేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు సమాచారం.


ఇల్లెందు మునిసిపల్ కార్యాలయం

పన్ను చెల్లించకపోవడంతో ముసాఫిర్ ఖాన మూసివేత


మూసివేసిన దుకాణాలు

ఇల్లెందుటౌన్: ఇల్లెందు పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్‌లోగల ముసాఫిర్ ఖానాకు సోమవారం మునిసిపల్ అధికారులు తాళాలువేశారు. సంవత్సరాలుగా పేరుకుపోయిన ఇంటిపన్ను బకాయిలు చెల్లించకపోవడంతో మూడు నెలల క్రితమే మునిసిపల్ అధికారులు తాళాలు వేయగా.. కేవలం రూ. 30వేలు డీడీ రూపంలో చెల్లించారు. పేరుకుపోయిన రూ. ఐదు లక్షల బకాయిలు మాత్రం ఇప్పటి వరకు చెల్లించకపోవడంతో మరోదఫా నోటీసులు జారీ చేసిన మునిసిపల్ అధికారులు సోమవారం ముసాఫిర్ ఖానలోని దుకాణాలకు తాళాలు వేసి మూసివేయించారు. ఇచ్చిన నిర్ణీత గడువులోపు ఇంటి పన్నులు చెల్లించకపోవడంతో తాళాలు వేస్తున్నట్లు మునిసిపల్ అధికారులు పేర్కొన్నారు.

'నాణ్యమైన బియ్యం ఇవ్వండి'

దమ్మపేట: పాఠశాలలకు మధ్యాహ్న భోజనానికి సరఫరా చేసే బియ్యం నాణ్యమైనవి ఇవ్వాలని దమ్మపేట తహసీల్దార్ భద్రకాళికి ఎంఈవో లక్ష్మి, పాఠశాలల హెచ్‌ఎంలు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఇప్పటికే ఇచ్చిన బియ్యం వండిన తరువాత అన్నం ముద్దగా ఉంటుందని, దీంతో విద్యార్థులు భోజనానికి ఇంటికి వెళ్తున్నారని వివరించారు. హెచ్‌ఎం జోగయ్య, తదితరులు పాల్గొన్నారు.

'బాలికలు అన్నిరంగాల్లో ముందుండాలి'

ఇల్లెందుటౌన్: బాలికలు అన్ని రంగాల్లో ముందుండాలని సింగరేణి సేవా సమితి ఇల్లెందు ఏరియా అధ్యక్షురాలు కందుకూరి సరళాదేవి సూచించారు. సోమవారం పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్‌లో గర్ల్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా గతంలో నిర్వహించిన టాలెంట్ టెస్ట్ విజేతలకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూనే చదువుల్లో ముందుండాలన్నారు. ఆడపిల్లలు అనే భావనను తీసేసి సమాజంలో ముందుకు సాగాలన్నారు. సింగరేణి యాజమాన్యం మహిళలకు వివిధ రంగాల్లో ఉచిత శిక్షణలు ఇచ్చి ఆర్థిక చేయూతను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయురాలు నిర్మల, భాగ్యలక్ష్మీ, గర్ల్స్ ఆర్గనైజేషన్ నాయకులు ఫూజా, అనిస్, అబ్దుల్‌సమద్, ఇమ్రాన్, నియాం, ఫాతిమా, సబా, సిరాజ్, హుస్సేన్, నాజిముద్దీన్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సరళాదేవి

'పాత పెన్షన్ విధానాన్నే అమలు చేయాలి'

- 'సామూహిక సెలవు' పోస్టర్ ఆవిష్కరణ

ఇల్లెందుటౌన్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన సీపీఎస్ విధానాన్ని వ్యతిరేకిస్తూ, పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ఆందోళలు చేపడుతున్నట్లు తెలంగాణ సీపీఎస్ ఉద్యోగుల అసోసియేషన్ జిల్లా కార్యదర్శి లక్ష్మణ్, విక్రమ్‌కుమార్ డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 1న చేపట్టనున్న కిలాఫత్‌దివస్‌ను విజయవంతం చేయాలని కోరుతూ రూపొందించిన ప్రచార పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు సాయికుమార్, రాజేశ్వర్‌రావు, నర్సింహరావు, సత్యనారాయణ పాల్గొన్నారు.


పోస్టర్ విడుదల చేస్తున్న ఉద్యోగులు

తహసీల్దార్‌పై గిరిజనుడి ఫిర్యాదు

అశ్వారావుపేట: అశ్వారావుపేట తహసీల్దార్ వెంకటేశ్వర్లు తనను దూషించాడంటూ తోగ్గూడెనికి చెందిన గిరిజనుడు కుర్సం రాజు సోమవారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో పాటు ఐటీడీఏ పీవో, జిల్లా కలెక్టర్, ఆర్డీవోలకు ప్రతులను పంపినట్లు రాజు పేర్కొన్నారు. పొలాల్లోకి బాట కావాలని గ్రామస్థులతో కలసి దరఖాస్తు చేసుకోవడానికి తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లిన క్రమంలో తహసీల్దార్ వెంకటేశ్వర్లు తీవ్రంగా దూషిస్తూ బయటకు పొమ్మన్నారని, ఇష్టమొచ్చినట్టు తిట్టారని రాజు ఫిర్యాదులో పేర్కొన్నారు.